RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

LGTV

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,214 | పేజీలు -12 | శనివారం - 29 - ఆగష్టు - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

## దేశ సంపదను పెంపొందించడానికి

# కలిసికట్టుగా కృషి చేద్దాం

### కర్ణాటక విద్యుత్ సంస్థతో సింగరేణి జాయింట్ వెంచర్

- ఆ రాష్ట్ర ప్రభుత్వానికి భట్టి ప్రతిపాదన
- బంగారం, రాగి సర్వే పనుల ప్రారంభం



హైదరాబాద్: సింగరేణి, కర్ణాటక విద్యుత్ సంస్థ (కేపీసీఎల్) సంయుక్త భాగస్వామ్యంతో (జాయింట్ వెంచర్) కలిసి పనిచేద్దామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. బెంగళూరులో కర్ణాటక ఇంధనశాఖ మంత్రి కె.జె.జార్జ్‌తో ఆయన సమావేశమయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య ఇంధన రంగ పురోగతి, బొగ్గు సరఫరా, సాంకేతికత మార్పిడిపై ఈ సందర్భంగా చర్చించారు. సమావేశంలో కర్ణాటక అదనపు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గౌరవ్ గుప్తా, కేపీసీఎల్ ఎండీ రాజేంద్ర చోళన్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లో బొగ్గు తవ్వకంలో సింగరేణి సంస్థతో కేపీసీఎల్ కలిసి పనిచేస్తే బాగుంటుందని భట్టి ప్రతిపాదించగా.. జార్జ్ సానుకూలంగా స్పందించారు. కర్ణాటకలో పారిశ్రామిక ప్రగతి కారణంగా విద్యుత్‌కు డిమాండ్ పెరుగుతోందని, థర్మల్ ప్లాంట్లకు తెలంగాణ బొగ్గును నిరంతరం సరఫరా చేయాలని జార్జ్ కోరగా భట్టి సానుకూలంగా స్పందించారు. మిగతా 2 లో



## బీసీ, ఈబీసీ విద్యార్థులకు గుడ్‌న్యూస్..
## విదేశీ చదువులకు తెలంగాణ సర్కార్ సాయం!

- బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్
- ఓవర్సీస్ విద్యానిధి కింద 350 మందికి అవకాశం
- బీసీ విద్యార్థులు 250 మంది, ఈబీసీలు 100 మంది
- సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులు

2లో

## రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆశీస్సులు

# రేవంత్ కు ఉంటాయి

- రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కొండా సురేఖ.. రాజకీయాలు మాట్లాడనని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన కొండా సురేఖ
- రేవంత్ తో పాటు ఆయన అల్లుడు, మనవడికి రాఖీ కట్టిన సురేఖ



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా తీవ్ర దుమారం రేపిన పరిణామాల మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖల మిగతా 2 లో



## శ్రీవారి దర్శనానికి భారీ నిరీక్షణ..
## నిండిపోయిన క్యూ కాంప్లెక్స్‌లు

- తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ
- సర్వదర్శనానికి సుమారు 20 గంటల సమయం
- నిండిపోయిన వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లు, బయట బారులు
- గురువారం రూ.4.45 కోట్లుగా నమోదైన హుండీ ఆదాయం

2లో

## తమిళనాడు అసెంబ్లీలో అరుదైన దృశ్యం.. మంత్రుల సీట్లలోకి సీఎం విజయ్!



2లో

- అసెంబ్లీలో దీర్ఘకాల సంప్రదాయాన్ని పక్కనపెట్టిన సీఎం విజయ్
- తన కుర్చీ నుంచి లేచి మంత్రుల మధ్య కూర్చుని ఆశ్చర్యపరిచిన వైనం
- ఒక ముఖ్యమంత్రి ఇలా చేయడం ఇదే తొలిసారి అని చెబుతున్న సభా వర్గాలు
- సభలో అధికారులు ఉండాలని డిమాండ్ చేసిన ప్రతిపక్ష నేత ఉదయనిధి

## వైద్య పరీక్షల పేరుతో

# ప్రభుత్వం పెద్ద డ్రామా నడిపింది

### సింగరేణి కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందన్న కవిత

- అనారోగ్యంతో బాధపడుతున్న కార్మిక కుటుంబాలకు న్యాయం చేయడం లేదని మండిపాటు
- ప్రతి సింగరేణి కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరిక



హైదరాబాద్: కష్టపడి పనిచేసే సింగరేణి కార్మికుల సంక్షేమంపై కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తోందని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెడికల్ బోర్డు ప్రక్రియను ఒక పెద్ద మొక్కుబడి డ్రామాగా మార్చేసి, అనారోగ్యంతో మిగతా 2 లో

## రాష్ట్రంలో పచ్చదనాన్ని

# 50 శాతానికి పెంచడమే లక్ష్యం



అమరావతి: ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా జనసేన ఎమ్మెల్సీ నాగబాబు కేబినెట్ హోదాతో బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా నాగబాబుకు ఆయన సోదరుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పచ్చదనంతో కళకళలాడే ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాలనే ఆశయంతో కూటమి ప్రభుత్వం ఈ ప్రత్యేక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసిందని, ప్రకృతిపై ఎంతో ప్రేమ ఉన్న నాగబాబు ఈ బృహత్తర బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో పచ్చదనాన్ని ఏకంగా 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ భారీ ప్రాజెక్టును నాగబాబు ముందుకు తీసుకెళతారని పవన్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణను కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ఒక ప్రజా ఉద్యమంగా మలిచే బాధ్యతలో ఆయన పూర్తి విజయం సాధించాలని ఆకాంక్షించారు. మరోవైపు, నాగబాబుకు కేబినెట్ హోదా కల్పిస్తూ ఏపీ గ్రీన్ కమిటీ ఛైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, అందుకు మద్దతు తెలిపిన కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులకు పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



2లో

## 2036 ఒలింపిక్స్‌పై కేంద్రం ఫోకస్..
## ఆతిథ్య బిడ్‌పై అమిత్ షా సమీక్ష

- 2036 ఒలింపిక్స్ బిడ్డింగ్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమీక్ష
- అహ్మదాబాద్ వేదికగా పలు అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు ప్లాన్
- 2030 కామన్వెల్త్, 2029 పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్‌పై కూడా చర్చ
- భారత్‌ను గ్లోబల్ స్పోర్టింగ్ డెస్టినేషన్‌గా మార్చడమే లక్ష్యమన్న అమిత్ షా
- సన్నాహకాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్న హోంమంత్రి

## గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా
# బాధ్యతలు స్వీకరించిన నాగబాబు

### జిల్లా సంస్కృతికి ప్రతీకగా ఒంగోలు గిత్త విగ్రహం ఆవిష్కరణ

- మంగళగిరిలోని అరణ్యభవన్ లో బాధ్యతలు స్వీకరించిన నాగబాబు
- కేబినెట్ హోదాతో గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ పదవి
- బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న నాగబాబు అర్ధాంగి పద్మజ




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా ప్రముఖ నటుడు, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు బాధ్యతలను స్వీకరించారు. మంగళగిరిలోని అరణ్యభవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తన భార్య పద్మజతో కలిసి పాల్గొన్న ఆయన... వేదపండితుల మంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజల నడుమ పదవీ బాధ్యతలు చేపట్టారు. మిగతా 2 లో



2లో

## నేపాల్‌ను ముంచెత్తిన వరదలు..
## 5 నెలల ముందే హెచ్చరించిన నివేదిక

- నేపాల్ వరదల్లో 272 మంది మృతి
- ఐదు నెలల ముందే హెచ్చరించిన ఐసీఐఎంఓడీ నివేదిక
- హిమాలయాల్లో రెట్టింపైన వేగంతో కరుగుతున్న మంచు

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

### అర్హులైన పేదలకు నిష్పక్షపాతంగా ఇందిరమ్మ ఇళ్లు

- జీహెచ్ఎంసీ పరిధిలో లాటరీ పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక
- మొదటి విడతలో 7,350 ఇళ్ల కేటాయింపు ప్రక్రియ
- 10 రోజుల్లో రెండో విడత లబ్ధిదారుల జాబితా వెల్లడి
- విలువైన భూముల్లోనూ పేదల కోసం ఇళ్ల నిర్మాణం



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఎటువంటి వివక్ష లేకుండా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో తొలి విడతలో భాగంగా 7,350 ఇళ్లను లాటరీ పద్ధతి ద్వారా అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులకు మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## నేపాల్‌ను ముంచెత్తిన వరదలు..
# 5 నెలల ముందే హెచ్చరించిన నివేదిక

నేపాల్: నేపాల్‌ను ఇటీవల అతలాకుతలం చేస్తూ 272 మంది మృతికి కారణమైన ఆకస్మిక వరదలపై ఐదు నెలల ముందే ప్రమాద ఘంటికలు మోగాయి. ఖాట్మండు కేంద్రంగా పనిచేసే 'ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఇంటిగ్రేటెడ్ మౌంటెన్ డెవలప్‌మెంట్' (×జ×మీూణ) ఈ ఏడాది మార్చిలోనే హిందూకుష్ హిమాలయాల్లో హిమానీనదాలు ప్రమాదకర స్థాయిలో కరుగుతున్నాయని రెండు నివేదికల ద్వారా హెచ్చరించింది. ఐసీఐఎంఓడీ నివేదిక ప్రకారం, 2000వ సంవత్సరం నుంచి హిందూకుష్ హిమాలయాల్లో మంచు కరిగే వేగం రెట్టింపు అయింది. 1975 నుంచి ఇప్పటివరకు దాదాపు 27 మీటర్ల మందంపాటి మంచు పొర కరిగిపోయింది. 1990-2020 మధ్య కాలంలో ఈ ప్రాంతంలోని హిమానీనదాలు తమ మొత్తం విస్తీర్ణంలో 12 శాతం, మంచు నిల్వల్లో 9 శాతాన్ని కోల్పోయాయి. కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి విషమించే ప్రమాదం ఉందని, ఈ ప్రక్రియను తిరిగి పూర్వస్థితికి మళ్లించడం సాధ్యం కాకపోవచ్చని కూడా ఆ నివేదిక స్పష్టం చేసింది. నేపాల్ వరదలకు గల కచ్చితమైన కారణాలపై దర్యాప్తు జరుగుతున్నప్పటికీ, శాస్త్రవేత్తలు కొన్ని అంశాలను ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. గతంలో కేవలం మంచు కురిసే 4,000 మీటర్ల ఎత్తైన ప్రాంతాల్లో ఇప్పుడు వర్షాలు కురవడం, వేగంగా మంచు కరగడం, ఎత్తైన శిఖరాల నుంచి మంచు-రాళ్ల చరియలు విరిగిపడి నదుల్లో కలవడం వల్లే ఈ ఆకస్మిక వరదలు సంభవించి ఉండవచ్చని భావిస్తున్నారు. వాతావరణ మార్పుల వల్ల మంచు కరిగి, నేల వేడెక్కడం మూలంగా కొండచరియలు విరిగిపడే ప్రమాదం పెరుగుతోందని ఐసీఐఎంఓడీ నిపుణుడు మహ్మద్ ఫరూక్ అజమ్ పేర్కొన్నారు. ధ్రువ ప్రాంతాల తర్వాత ప్రపంచంలోనే అత్యధిక మంచు నిల్వలు హిమాలయాల్లోనే ఉన్నాయి. వీటిని "ఆసియా వాటర్ టవర్స్" అని పిలుస్తారు. ఇక్కడి నుంచి ప్రవహించే 10 ప్రధాన నదీ వ్యవస్థలపై సుమారు రెండు బిలియన్ల మంది ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారు.

# చరిత్రలోనే అతిపెద్ద డ్యామ్ విపత్తు: ఒక్క రాత్రిలో

## 62 డ్యాములు బద్దలు.. 2.30 లక్షల మంది బలి!

ఢిల్లీ: నేపాల్‌లో సంభవించిన తాజ వరదల నేపథ్యంలో, ప్రకృతి ప్రకోపానికి మానవ నిర్మిత కట్టడాలు చిక్కితే జరిగే విధ్వంసానికి చైనాలోని బాంకియావో డ్యామ్ ఉదంతమే ఒక ప్రబల నిదర్శనం. ప్రపంచ చరిత్రలోనే అత్యంత దారుణమైన డ్యామ్ వైఫల్యంగా ఇది మిగిలిపోయింది. ఈ ఘోర విపత్తులో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 2,30,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 1975 ఆగస్టులో వచ్చిన 'నీనా' టైఫూన్ ప్రభావంతో చైనాలోని హెనాన్ ప్రావిన్స్‌లో రికార్డు స్థాయి వర్షాలు కురిశాయి. కేవలం 24 గంటల వ్యవధిలోనే 1,000 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో బాంకియావో డ్యామ్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరింది. ఆగస్టు 7వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత డ్యామ్ పైనుంచి నీరు పొంగిపొర్లి, కేవలం ఆరు గంటల వ్యవధిలోనే అది కుప్పకూలిపోయింది. దీని ఫలితంగా సుమారు 701 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు గంటకు 30 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో జనావాసాలపై విరుచుకుపడింది. ఈ ఉధృతికి సమీపంలోని సిమన్‌తాన్ డ్యామ్‌తో పాటు మొత్తం 62 ఆనకట్టలు ఒకదాని తర్వాత ఒకటి పేకమేడల్లా కూలిపోయాయి. ఈ జల ప్రళయానికి తక్షణమే సుమారు 26,000 మంది బలవ్వగా, అనంతరం ఏర్పడిన కరవు, అంటువ్యాధుల కారణంగా మొత్తం మృతుల సంఖ్య 2.30 లక్షలకు చేరిందని అంతర్జాతీయ నివేదికలు అంచనా వేశాయి. అయితే, చైనా ప్రభుత్వం ఈ మహా విషాదం తాలూకు వివరాలను దాదాపు రెండు దశాబ్దాల పాటు ప్రపంచానికి తెలియకుండా అత్యంత గోప్యంగా ఉంచింది. 1951-52 మధ్య కాలంలో నిర్మించిన ఈ డ్యామ్‌ను ఒకప్పుడు 'ఐరన్ డ్యామ్' అని పిలిచేవారు. కానీ నిర్మాణ లోపాలు, అధికారుల వైఫల్యాలు, సరైన సమయంలో హెచ్చరికలు జారీ చేయకపోవడం వంటివి ఈ ఘోర విషాదానికి ప్రధాన కారణాలని విశ్లేషణలు వెల్లడించాయి. ఈ ఘటన జరిగిన సుదీర్ఘ కాలం తర్వాత, పాత డ్యామ్ స్థానంలో 1993లో నూతన ఆనకట్టను నిర్మించారు.

## గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్ గా
# బాధ్యతలు స్వీకరించిన నాగబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్‌గా ప్రముఖ నటుడు, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు బాధ్యతలను స్వీకరించారు. మంగళగిరిలోని అరణ్యభవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తన భార్య పద్మజతో కలిసి పాల్గొన్న ఆయన... వేదపండితుల మంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజల నడుమ పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు. రాష్ట్ర పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న 'ఏపీ గ్రీన్' ప్రాజెక్టును ముందుకు నడిపేందుకు నాగబాబుకు ఈ కీలక బాధ్యతలను అప్పగించారు. 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ, పచ్చదనం శాతాన్ని ఏకంగా 50 శాతానికి పెంచాలనే భారీ లక్ష్యంతో ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌ను వేగవంతం చేసేందుకు గాను నాగబాబుకు కేబినెట్ హోదా హోదాతో కూడిన బాధ్యతలను అప్పగించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నాగబాబును పలువురు ఐఏఎస్ అధికారులు, అటవీ శాఖ సీనియర్ అధికారులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు మర్యాదపూర్వకంగా కలిశారు. పీసీసీఎఫ్ చలపతిరావు, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజలతో పాటు ఇతర ప్రభుత్వ సలహాదారులు, ప్రముఖులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## తమిళనాడు అసెంబ్లీలో అరుదైన దృశ్యం..
# మంత్రుల సీట్లలోకి సీఎం విజయ్!

తమిళనాడు: తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ రాష్ట్ర అసెంబ్లీలో ఓ కొత్త సంప్రదాయానికి తెరలేపారు. శాసనసభలో దశాబ్దాలుగా కొనసాగుతున్న పద్ధతికి భిన్నంగా, తన కోసం కేటాయించిన ప్రత్యేక కుర్చీని వీడి, మంత్రుల కోసం ఉన్న వరుసలో వారి పక్కనే కూర్చుని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ ఘటన సభలో ఆసక్తికర చర్చకు దారితీసింది. సాధారణంగా అసెంబ్లీలో ముఖ్యమంత్రికి స్పీకర్ కుర్చీకి దగ్గరగా, ప్రత్యేకమైన, విశాలమైన కుర్చీని కేటాయిస్తారు. మంత్రులు వారి సీనియారిటీ ప్రకారం సీఎం పక్కన మొదటి వరుసలో కూర్చుంటారు. వారికి ఎదురుగా ప్రతిపక్ష నేత, ఇతర శాసనసభాపక్ష నేతలు ఆసీనులవుతారు. ఇది ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. అయితే, నిన్న మధ్యాహ్నం జరిగిన సమావేశంలో సీఎం విజయ్ అనూహ్యంగా తన కుర్చీ నుంచి లేచి, సభా నాయకుడైన మంత్రి కేఏ సెంగొట్టయాన్, మరో మంత్రి ఆదవ్ అర్జున మధ్యలో కూర్చున్నారు. సాధారణంగా మంత్రులు, ఎమ్మెల్యేలు కొద్దిసేపు తమ సహచరులతో మాట్లాడేందుకు స్థానాలు మారడం సహజమే. కానీ, ఒక ముఖ్యమంత్రి తన అధికారిక కుర్చీని వీడి మంత్రుల సీట్లో కూర్చోవడం ఇదే మొదటిసారని, గతంలో ఏ ముఖ్యమంత్రీ ఇలా చేయలేదని సభా వర్గాలు చెబుతున్నాయి.

### అధికారుల హాజరుపై ప్రతిపక్ష నేత డిమాండ్

ఇదిలా ఉంటే.. అంతకుముందు సభలో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమైన అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల కార్యదర్శులు సభలో తప్పనిసరిగా ఉండేలా చూడాలని ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ స్పీకర్‌ను కోరారు. "గత డీఎంకే ప్రభుత్వ హయాంలో కరూర్ ఘటనపై చర్చ జరిగినప్పుడు అప్పటి సీఎం (ఎంకే స్టాలిన్), ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర అధికారులు సభలోనే ఉన్నారు. కానీ ఇప్పుడు సీఎం, కార్యదర్శులు ఎవరూ సభలో లేరు" అని ఆయన ప్రస్తావించారు. దీనిపై మంత్రి ఆదవ్ అర్జున స్పందిస్తూ, కార్యదర్శులు పక్కనే ఉన్న 'వార్ రూమ్' నుంచి సభ్యుల ప్రసంగాలను నోట్ చేసుకుంటున్నారని తెలిపారు. అయితే, ఉదయనిధి వాదనతో స్పీకర్ జేసీడీ ప్రభాకర్ ఏకీభవించారు. ఇకపై కీలక చర్చల సమయంలో సీనియర్ అధికారులు సభలో ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా, సీఎం విజయ్ ఉదయం కొన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని, ఆ తర్వాతే అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారని తెలిసింది.

## బీసీ, ఈబీసీ విద్యార్థులకు గుడ్‌న్యూస్..
# విదేశీ చదువులకు తెలంగాణ సర్కార్ సాయం!

హైదరాబాద్: విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 'మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి' పథకం కింద దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ విడతలో 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనుంది. మొత్తం 350 మందిలో 250 మంది బీసీ విద్యార్థులు ఉంటారు. మరో 100 మంది ఈబీసీ విద్యార్థులను ఎంపిక చేస్తారు. సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. అర్హులైన విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థులు గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి. విదేశీ విశ్వవిద్యాలయాల్లో నాణ్యమైన ఉన్నత విద్య అభ్యసించాలనుకునే పేద, మధ్యతరగతి బీసీ, ఈబీసీ విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందించనుంది. విదేశాల్లో చదువుకోవాలనే విద్యార్థుల కలలను సాకారం చేసేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. అర్హత ఉన్న విద్యార్థులు గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ఒంగోలు తాగునీటి కష్టాలకు చెక్..
# రంగరాయుడు చెరువు వద్ద కొత్త ప్రాజెక్టు

ప్రకాశం జిల్లా: ప్రకాశం జిల్లా ఒంగోలు నగర ప్రజల దశాబ్దాల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. నగరానికి 24 గంటల పాటు నిరంతరాయంగా తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన అమృత్ 2.0 ప్రాజెక్టుకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శ్రీకారం చుట్టారు. రంగరాయుడు చెరువు వద్ద రూ.424.42 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ పథకానికి ఆయన నేడు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఒంగోలు నగరంలోని 35 డిస్ట్రిబ్యూషన్ జోన్లను పునర్వ్యవస్థీకరిస్తారు. మొత్తం 605.30 కిలోమీటర్ల పొడవున కొత్త పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను నిర్మించి, 51,340 గృహాలకు నేరుగా సర్వీస్ కనెక్షన్లు ఇవ్వనున్నారు. దీని ద్వారా నగరంలోని ప్రతి ఇంటికీ నాణ్యమైన తాగునీరు అందనుంది. పెరుగుతున్న నగర జనాభా అవసరాలకు అనుగుణంగా ఈ ఆధునిక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కేవలం నిర్ణీత సమయాల్లో కాకుండా 24 గంటలూ నీటిని అందుబాటులో ఉంచడమే ఈ ప్రాజెక్ట్ ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ రావు, విజయ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, టీడీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఎటువంటి వివక్ష లేకుండా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో తొలి విడతలో భాగంగా 7,350 ఇళ్లను లాటరీ పద్ధతి ద్వారా అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులకు అందజేస్తున్నామని ఆయన తెలిపారు. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గంలో నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కులం, మతం, రాజకీయాలకు అతీతంగా కేవలం అర్హతనే ప్రామాణికంగా తీసుకుని ఇళ్ల పంపిణీ చేపడుతున్నామని వెల్లడించారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్, కంటోన్మెంట్, రాజేంద్రనగర్, నాంపల్లి నియోజకవర్గాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయిందని వివరించారు. పేదల ఆత్మగౌరవాన్ని పెంపొందించేలా వందల కోట్ల రూపాయల విలువైన భూముల్లో సైతం గృహాలను నిర్మించి అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. రాబోయే పది రోజుల్లో రెండో విడత లబ్ధిదారుల జాబితాను కూడా ప్రకటించే అవకాశం ఉందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే 16 నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాలను సేకరించి, టెండర్ల ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. మరో రెండు, మూడు రోజుల్లో ఆయా ప్రాంతాల్లో టవర్ల నిర్మాణం ప్రారంభమవుతుందని ఆయన వెల్లడించారు.

## రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కొండా సురేఖ..
# రాజకీయాలు మాట్లాడనని వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా తీవ్ర దుమారం రేపిన పరిణామాల మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖల భేటీ పొలిటికల్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పరకాల నియోజకవర్గ వివాదంలో కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ నేరుగా సీఎం రేవంత్‌పై చేసిన వ్యాఖ్యలు, ఆపై పీసీసీ క్రమశిక్షణా కమిటీ చర్యలకు సిద్ధమవ్వడం కాంగ్రెస్‌లో తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. కేబినెట్ నుంచి సురేఖపై వేటు పడుతుందనే ప్రచారం జరుగుతున్న తరుణంలో, రాఖీ పండుగను పురస్కరించుకుని ఆమె నేరుగా సీఎం నివాసానికి వెళ్లడం విశేషం. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డితో పాటు ఆయన మనవడికి, అల్లుడికి కొండా సురేఖ ఎంతో ఆత్మీయంగా రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఈ పవిత్రమైన పండుగ రోజున ఎలాంటి రాజకీయాల గురించి మాట్లాడనని స్పష్టం చేశారు. తాను అందరికీ సోదరినని, రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆశీస్సులు, అండదండలు సీఎం రేవంత్ రెడ్డికి ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే శక్తిని, ఆయురారోగ్యాలను ఆయనకు ప్రసాదించాలని దేవుడిని కోరుకున్నట్లు సురేఖ తెలిపారు.

# వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం పెద్ద డ్రామా నడిపింది

హైదరాబాద్: కష్టపడి పనిచేసే సింగరేణి కార్మికుల సంక్షేమంపై కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అలసత్వాన్ని ప్రదర్శిస్తోందని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెడికల్ బోర్డు ప్రక్రియను ఒక పెద్ద మొక్కుబడి డ్రామాగా మార్చేసి, అనారోగ్యంతో ఉన్న కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారని విమర్శించారు. వైద్య పరీక్షల పేరుతో ప్రభుత్వం పెద్ద ఎత్తున డ్రామా నడిపిందని కవిత ఆరోపించారు. దాదాపు 120 మంది కార్మికులను మెడికల్ బోర్డు ముందుకు రప్పించి, అందులో కేవలం 12 మందిని మాత్రమే 'అన్‌ఫిట్' అని తేల్చడం కాంగ్రెస్ ప్రభుత్వ దారుణమైన వైఖరికి, అన్యాయానికి స్పష్టమైన నిదర్శనమని మండిపడ్డారు. అనారోగ్యంతో సతమతమవుతున్న కార్మిక కుటుంబాలకు ఊరటనిచ్చే ఉద్దేశం గానీ, వారికి భరోసానిచ్చే చిత్తశుద్ధి గానీ ఈ ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని అన్నారు. మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ అర్హులైన కార్మికుడిని తక్షణమే అన్‌ఫిట్‌గా గుర్తించాలని, వారి వారసులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని స్పష్టం చేశారు. కంటితుడుపు చర్యలతో కార్మికుల చట్టబద్ధమైన హక్కులను కాలరాస్తే రాబోయే రోజుల్లో సింగరేణి బొగ్గు గని క్షేత్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. బాధితులైన ప్రతి సింగరేణి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు..

## ఒంగోలులో మహనీయుల స్ఫూర్తి..
# 20 విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి లోకేశ్

అమరావతి: సమాజానికి వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను భావితరాలకు అందించాలనే ఉన్నత లక్ష్యంతో ఒంగోలు నగరంలో భారీ కార్యక్రమం జరిగింది. నగరంలోని కిమ్స్ హాస్పిటల్ ఫ్లై ఓవర్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన 20 మంది ప్రముఖుల విగ్రహాలను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఇదే వేదికపై ప్రకాశం జిల్లా సంస్కృతి, పశుసంపదకు ప్రతీకగా నిలిచే ఒంగోలు గిత్త విగ్రహాన్ని కూడా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, మహనీయుల జీవితాలు, వారి సేవలు, స్ఫూర్తిదాయకమైన ఆలోచనలు నేటి యువతకు, భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, విద్యా, సాహిత్య రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖుల విగ్రహాలను ఒకేచోట ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు నిత్యం కనిపించేలా ప్రధాన కూడలిలో ఈ విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా ఆయా మహనీయుల సేవలు, త్యాగాలు, ఆశయాలు ప్రజలకు మరింత చేరువవుతాయని లోకేశ్ అభిప్రాయపడ్డారు. ఈ స్ఫూర్తిదాయక విగ్రహాలు ఒంగోలు నగరానికి మరో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని ఆయన తెలిపారు.

ఒంగోలు గిత్త.. జిల్లాకే గర్వకారణం

ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన ఒంగోలు జాతి పశువుల విశిష్టతను చాటిచెప్పేలా, జిల్లా సంస్కృతికి అద్దం పట్టేలా ఒంగోలు గిత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై మంత్రి లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రకాశం జిల్లా పశుసంపదకు, వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, దీని ప్రాముఖ్యతను భావితరాలకు పరిచయం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రాంనారాయణ రెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ రావు, ఉగ్ర నరసింహారెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించిన విగ్రహాల వివరాలు:

రాజకీయ, స్వాతంత్ర్య సమరయోధులు: రొండా నారపరెడ్డి (మాజీ మంత్రి, ఎంపీ), దర్శి చెంచయ్య (స్వాతంత్ర్య సమరయోధుడు), మాదాల నారాయణ స్వామి (మాజీ ఎంపీ, ఎమ్మెల్యే) సామాజిక సేవకులు, విద్యావేత్తలు, అధికారులు: కత్తి చంద్రయ్య (ప్రకాశం జిల్లా తొలి కలెక్టర్), వరదా శ్రీరాముల నాయుడు (ఒంగోలు తొలి పురపాలక సంఘ అధ్యక్షులు), బివియల్ నారాయణ ('పావలా డాక్టర్'), క్లౌ జాన్ ఎవరెట్ (సామాజిక సేవకులు), గోరంట్ల వెంకన్న (మహాదాత), శ్రీ భద్రిరాజు కృష్ణమూర్తి (ద్రావిడ భాషాశాస్త్ర పితామహులు), బండారు రామారావు (నాటక సమాజ నిర్వాహకులు). కళా, సాహిత్య రంగ ప్రముఖులు: భానుమతి రామకృష్ణ (బహుముఖ ప్రజ్ఞాశాలి, నటి), గరికపాటి వరలక్ష్మి (నటి, గాయని), టి. కృష్ణ (విప్లవ దర్శకులు), షేక్ చినమౌలానా (నాదస్వర విద్వాంసులు), నీలంరాజు వెంకట శేషయ్య (పాత్రికేయులు, సాహితీవేత్త), ధారా రామనాథ శాస్త్రి (నాట్యావధాని), నాగభైరవ కోటేశ్వరరావు (కవి, రచయిత), కలేకూరి ప్రసాద్ (దళిత కవి, రచయిత), పైడి తెరేష్ బాబు (దళిత సాహితీవేత్త, కళాకారులు), మల్లవరపు జాన్ (కవి, రచయిత).

# ఒంగోలు సమీపంలో రాడిసన్ 5 స్టార్ హోటల్
## శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేశ్



అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్ ప్రకాశం జిల్లా పర్యటన సందర్భంగా ప్రాంతీయ అభివృద్ధికి సంబంధించి ఒక కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఒంగోలు పరిసర ప్రాంతమైన చదలవాడ వద్ద రూ. 100 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ 'రాడిసన్' 5 స్టార్ హోటల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ప్రసిద్ధ రవిశంకర్ గ్రూప్, రవిప్రియ హాస్పిటాలిటీస్ ఎల్ఎల్‌పీ సంస్థల సంయుక్త భాగస్వామ్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ ప్రతిష్ఠాత్మక హోటల్ రూపుదిద్దుకోనుంది. ఒంగోలు ప్రాంతంలో ఏర్పాటు కాబోతున్న మొదటి అంతర్జాతీయ బ్రాండెడ్ 5 స్టార్ హోటల్ ఇదే కావడం విశేషం. 151 విలాసవంతమైన గదులు, మల్టీ-క్యూసిన్ రెస్టారెంట్లు, ప్రీమియం బార్, లాంజ్, స్విమ్మింగ్ పూల్, స్పా, ఫిట్‌నెస్ సెంటర్ వంటి అత్యాధునిక సదుపాయాలతో దీనిని తీర్చిదిద్దుతున్నారు. అంతేకాకుండా, బిజినెస్ టూరిజం విస్తరణకు అనుగుణంగా 2,100 చదరపు మీటర్లకు పైగా విశాలమైన స్థలంలో భారీ బ్యాంకెట్ హాళ్లు, కాన్ఫరెన్స్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. జాతీయ రహదారి-16కి అత్యంత సమీపంలో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్ట్ వల్ల పారిశ్రామికవేత్తలు, వ్యాపార ప్రతినిధులు, పర్యాటకులకు మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయి. ఈ విలాసవంతమైన 5 స్టార్ హోటల్ రాకతో ఒంగోలు, దాని పరిసర ప్రాంతాల్లో హాస్పిటాలిటీ, టూరిజం, రవాణా, సేవా రంగాల్లో స్థానిక యువతకు పెద్ద ఎత్తున ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. శంకుస్థాపన కార్యక్రమం అనంతరం లోకేశ్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. అభిమానులతో ఫొటోలు దిగుతూ, వారి నుంచి వినతులను స్వీకరించారు. రక్షా బంధన్ సందర్భంగా పలువురు మహిళా కార్యకర్తలు లోకేశ్‌కు రాఖీలు కట్టి తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## 'లేక్ ఒంటారియో' పేరు మార్పు..
# 'లేక్ అమెరికా'గా ప్రకటించిన ట్రంప్

ఢిల్లీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా, కెనడా సరిహద్దుల్లో ఉన్న గ్రేట్ లేక్స్‌లో ఒకటైన 'లేక్ ఒంటారియో' పేరును 'లేక్ అమెరికా'గా మారుస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఈ సరస్సు అత్యంత కీలకమని, దాని ప్రాధాన్యతను గుర్తించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. 30 రోజుల్లోగా ఈ పేరు మార్పు ప్రక్రియను పూర్తి చేయాలని అమెరికా అంతర్గత వ్యవహారాల కార్యదర్శిని, భౌగోళిక నామకరణాల బోర్డును ఆదేశించారు. ఈ నిర్ణయానికి గల కారణాలను ట్రంప్ తన ఉత్తర్వుల్లో స్పష్టంగా వివరించారు. "గ్రేట్ లేక్స్ పరిరక్షణలో అమెరికానే గొప్ప సంరక్షకుడిగా ఉంది. అమెరికా అందిస్తున్న భద్రత, పెడుతున్న పెట్టుబడులు లేకపోతే ఈ మంచినీటి వ్యవస్థ నౌకాయానానికి, వినోదానికి ఈ స్థాయిలో అందుబాటులో ఉండేది కాదు" అని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో గ్రేట్ లేక్స్ పర్యావరణ వ్యవస్థ పరిరక్షణ కోసం అమెరికా దాదాపు 4 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టిందని, కెనడా పెట్టుబడులు చాలా తక్కువని ఆయన అన్నారు. గ్రేట్ లేక్స్‌లో మంచును తొలగించే 11 నౌకల్లో 9 అమెరికా కోస్ట్ గార్డ్ నిర్వహిస్తున్నవేనని గుర్తుచేశారు. చారిత్రకంగా, వాణిజ్యపరంగా, రక్షణాపరంగా కూడా ఈ సరస్సు అమెరికాకు ఎంతో ముఖ్యమని ట్రంప్ తెలిపారు. న్యూయార్క్‌లోని ఓస్వెగో చారిత్రక కోటగా, సెయింట్ లారెన్స్ సీవే నుంచి అమెరికాలోకి వచ్చే మొదటి ఓడరేవుగా నిలిచిందని ప్రస్తావించారు. ఈ సరస్సు నీటిని తాగునీటి అవసరాలకు, విద్యుత్ ప్లాంట్లకు వినియోగిస్తున్నారని, లక్షలాది అమెరికన్ల ఉద్యోగాలకు ఈ ప్రాంతం ఆధారమని తెలిపారు. అయితే, ఈ పేరు మార్పు కేవలం అమెరికా ఫెడరల్ ప్రభుత్వ వినియోగానికి మాత్రమే వర్తిస్తుంది. ఫెడరల్ ప్రభుత్వ పటాలు, పత్రాలు, ఒప్పందాలు, అధికారిక సమాచారంలో మాత్రమే 'లేక్ అమెరికా' అనే పేరును వాడతారు. కెనడా, అంటారియో ప్రావిన్స్, అంతర్జాతీయ సంస్థలు లేదా ప్రైవేట్ మ్యాప్ ప్రొవైడర్లు ఈ కొత్త పేరును ఉపయోగించాల్సిన అవసరం లేదు. ట్రంప్ ఒక భౌగోళిక ప్రాంతం పేరు మార్చడం ఇదే మొదటిసారి కాదు. 2025 జనవరిలో 'గల్ఫ్ ఆఫ్ మెక్సికో' పేరును ఫెడరల్ అవసరాల కోసం 'గల్ఫ్ ఆఫ్ అమెరికా'గా మారుస్తూ ఆయన ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

## 'నిప్పుతో చెలగాటం ఆడొద్దు'..
# బ్రిటన్‌కు రష్యా స్ట్రాంగ్ వార్నింగ్

ఢిల్లీ: ఉక్రెయిన్‌కు బ్రిటన్ అందిస్తున్న సైనిక సాయం మరింత పెరగడంపై రష్యా తీవ్రంగా స్పందించింది. బ్రిటన్, ఫ్రాన్స్ తీరు ప్రమాదకరంగా మారుతోందని హెచ్చరించింది. తమ దేశానికి చెందిన స్టార్మ్ షాడో క్షిపణులను ఉక్రెయిన్‌లోనే తయారు చేసుకునేలా బ్రిటన్ సాంకేతిక పరిజ్ఞానం అందించనుంది. ఈ నిర్ణయం యుద్ధాన్ని మరింత తీవ్రం చేసే అవకాశం ఉందని రష్యా ఆందోళన వ్యక్తం చేసింది. రష్యా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మరియా జఖరోవా బ్రిటన్, ఫ్రాన్స్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాలు 'నిప్పుతో చెలగాటం ఆడుతున్నాయి' అని హెచ్చరించారు. బ్రిటన్ ఆయుధాలతో జరిగే దాడులకు ప్రతిస్పందన తప్పదని స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌లోనే స్టార్మ్ షాడో క్షిపణులను తయారు చేసుకునే సాంకేతికతను బ్రిటన్ ఇవ్వనుందని లండన్ ప్రకటించింది. దీంతో పాశ్చాత్య దేశాల నుంచి క్షిపణుల సరఫరాపై ఉక్రెయిన్ ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. సుదూర ప్రాంతాల్లో దాడులు చేసే సామర్థ్యం పెరుగుతుంది. బ్రిటన్ ఆయుధాలతో జరిగే దాడులకు ప్రతిగా ఉక్రెయిన్‌లోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో ఉన్న బ్రిటన్ సైనిక స్థావరాలపైనా దాడులు జరిగే అవకాశం ఉందని జఖరోవా హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు బ్రిటన్-రష్యా మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశం ఉంది. ఇదే సమయంలో రష్యా-నాటో మధ్య ఉద్రిక్తతలపైనా చర్చ జరుగుతోంది. రష్యా నాటో సభ్యదేశంపై పరిమిత దాడికి ప్రయత్నించే అవకాశం ఉందన్న అమెరికా నిఘా అంచనాలపై వార్తలు వచ్చాయి. అయితే ఈ ఆరోపణలను రష్యా ఖండించింది. నాటోతో తలపడేందుకు తమ దేశం సిద్ధమవుతోందన్న ప్రచారంలో వాస్తవం లేదని క్రెమ్లిన్ స్పష్టం చేసింది.

## శ్రీవారి దర్శనానికి భారీ నిరీక్షణ..
# నిండిపోయిన క్యూ కాంప్లెక్స్‌లు

తిరుపతి: తిరుమల శ్రీవారి దర్శనార్థం భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు పోటెత్తడంతో తిరుమల కొండపై రద్దీ విపరీతంగా పెరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో, భక్తులు వెలుపల ఉన్న క్యూలైన్లలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, టైమ్‌స్లాట్ టోకెన్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం కోసం సుమారు 20 గంటల సమయం పడుతోంది. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తుల సౌకర్యార్థం టీటీడీ సిబ్బంది నిరంతరాయంగా పాలు, తాగునీరు, అన్నప్రసాదాలను పంపిణీ చేస్తున్నారు. ఇక నిన్న (గురువారం) మొత్తం 66,437 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, వారిలో 26,771 మంది తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ద్వారా రూ.4.45 కోట్ల ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. భక్తుల రద్దీ దృష్ట్యా క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## 2036 ఒలింపిక్స్‌పై కేంద్రం ఫోకస్..
# ఆతిథ్య బిడ్‌పై అమిత్ షా సమీక్ష

ఢిల్లీ: భారత్‌లో అంతర్జాతీయ క్రీడా సంబరాలకు రంగం సిద్ధమవుతోంది. 2036 ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్న కేంద్ర ప్రభుత్వం, ఆ దిశగా సన్నాహకాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా నిన్న ఢిల్లీలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఒలింపిక్స్ బిడ్డింగ్ ప్రక్రియ పురోగతిని, క్రీడల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ఆయన ఈ సందర్భంగా సమీక్షించారు. ఒలింపిక్స్‌తో పాటు గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరాన్ని అంతర్జాతీయ క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే ప్రణాళికలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. 2030 కామన్వెల్త్ గేమ్స్, 2029లో జరగనున్న పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్‌ను కూడా అహ్మదాబాద్‌లోనే నిర్వహించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సమావేశం అనంతరం అమిత్ షా 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "అంతర్జాతీయ క్రీడా ఈవెంట్లను నిర్వహించడం ద్వారా భారత్‌ను గ్లోబల్ స్పోర్టింగ్ డెస్టినేషన్‌గా నిలబెట్టడానికి మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కేంద్ర క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, క్రీడా మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, గుజరాత్ ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్నారు. అహ్మదాబాద్‌లో క్రీడల నిర్వహణకు సంబంధించి జరుగుతున్న ముందస్తు ఏర్పాట్లపై అధికారులు అమిత్ షాకు వివరించారు. ఇటీవల గ్లాస్గోలో 2026 కామన్వెల్త్ గేమ్స్ ముగిసిన తర్వాత, తదుపరి ఆతిథ్య నగరంగా అహ్మదాబాద్ తరఫున గుజరాత్ ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘ్వీ కామన్వెల్త్ గేమ్స్ పతాకాన్ని అందుకున్న విషయం విదితమే.

## సీఆర్‌డీఏ భేటీలో పలు ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులు

అమరావతి: అమరావతి అభివృద్ధికి సంబంధించి పలు కీలక ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన సీఆర్‌డీఏ 65వ అథారిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశం అనంతరం పురపాలక శాఖ మంత్రి నారాయణ మీడియాకు వివరాలను వెల్లడించారు.

### ఈ సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు ఇవి:

అమరావతిలో అత్యాధునిక లైబ్రరీ, కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి రూ. 596 కోట్లు కేటాయింపు. కీలకమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల కోసం రూ. 1,430 కోట్లు. రాజధాని పరిధిలోని 29 గ్రామాల లేఅవుట్‌లలో బీటీ (తారు) రోడ్ల అభివృద్ధి. అమరావతి నుంచి మంగళగిరికి తాగునీటి సరఫరా ప్రాజెక్టు. డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌కు ఆమోదం. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, ఐఓసీఎల్ గ్రీన్ ఎనర్జీ అభివృద్ధికి సంబంధించిన అనుమతులు. వీటితో పాటు భూ సమీకరణలో భాగంగా రెండో దశలో భూములిచ్చిన రైతులకు కూడా రుణమాఫీ ప్రయోజనాన్ని వర్తింపజేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. 2026 జనవరి 6వ తేదీ లేదా అంతకంటే ముందు రుణాలు తీసుకున్న రైతులకు ఈ నిర్ణయం వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## దేశ సంపదను పెంపొందించడానికి
# కలిసికట్టుగా కృషి చేద్దాం

మొదటి పేజి తరువాయి

బంగారం, రాగి వెలికితీసి దేశ సంపదను పెంచుదాం..

కర్ణాటకలోని దేవదుర్గ్ గని నుంచి బంగారం, రాగి ఖనిజాలను వెలికితీసి దేశ సంపదను పెంపొందించడానికి కలిసికట్టుగా కృషి చేద్దామని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రాయచూరు జిల్లా దేవదుర్గ్ తాలూకా లింగదహళ్లి గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో రాగి, బంగారం అన్వేషణ (సర్వే) కార్యక్రమాన్ని గురువారం భట్టి ప్రారంభించారు. సింగరేణి సీఎండీ బుద్ధప్రకాష్ పాల్గొన్నారు. అనంతరం భట్టి విక్రమార్క ఖనిజ అన్వేషణ ప్రదేశాలకు వెళ్లి పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన టెండర్లలో దేవదుర్గ్ బ్లాక్ ఎక్స్‌ప్లోరేషన్ (అన్వేషణ) హక్కులను దక్కించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇక్కడ బంగారం, రాగి విరివిగా లభిస్తే యువతకు ఉపాధి లభించడమే కాకుండా శీఘ్రగతిన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో త్వరలోనే ఆఫీస్‌ను, హెలిప్యాడ్‌ను కూడా ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించారు. కృష్ణానదికి ఇరువైపులా ఉన్న తెలుగు, కర్ణాటక ప్రజల మధ్య విడదీయరాని బంధం ఉందని భట్టి పేర్కొన్నారు. అనంతరం ఆ ప్రాంతంలో సింగరేణి అధికారులు సేకరించిన వివిధ రకాల ఖనిజ నమూనాలతో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను తిలకించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. లింగదహళ్లి గ్రామంలోని పరమానంద శివాలయంలో ఆయన పూజలు నిర్వహించారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి


## కొందుర్గ్ న్యూ మాక్స్ కుంఫూ విద్యార్థులు రక్ష బంధన్ సందడి

అన్న చెల్లెళ్ళ అనుబంధానికి అపురూప సోదర భావానికి గుర్తుగా రక్షాబంధన్..

న్యూ మాక్స్ కుంఫూ కరాటే నిర్వాహకులు జిలెల్ల రమేష్ మాస్టర్ కొందుర్గ్..



లోకల్ గైడ్ న్యూస్ 28 కొందుర్గ్..రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండల కేంద్రంలో నీ కరాటే న్యూ మాక్స్ కుంఫూ విద్యార్థులు నేడు ఉదయమే జిల్లా పరిషద్ ప్రభుత్వ హై స్కూల్లో శిక్షణ తరగతులు నిర్వహణ.అనంతరం న్యూ మాక్స్ లో శిక్షణ పొందుతున్న అమ్మాయిలు అక్కడ తమ తోటి విద్యార్థులకు స్నేహానికి మంచి మంచితనానికి అపురూపమైన అన్న చెల్లెన్న అనుబంధానికి గుర్తుగా ఆ తీయటి మధుర అనుభూతులను చిరకాలం పదిలంగా ఉండాలని గుర్తుగా వారు అక్కడి విద్యార్థులకు రాఖీ కట్టి సీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు రాఖీ కట్టించుకున్న విద్యార్థులు ఆ సోదరి మణుల ఆశీర్వాదం పొందుతూ చిరకాలం రక్షించబడాలని కోరుకున్నారు..రక్షాబంధన్ అనేది కేవలం రాఖీ కట్టే పండుగ కాదు.ఆది అన్న చెల్లెల చిరకాలం ఉండే ప్రేమ, నమ్మకం, అంకిత భావానికి ప్రతీక. ఈ పండుగ మనకు అన్న చెల్లెల మధ్య ఉన్న అనుబంధం ఎంత గొప్పదో,తెలుపుతుంది ఆ బంధాన్ని మనం ఎల్లప్పుడూ గౌరవిస్తూ రక్షించాలి రక్షాబంధన్ పండుగను జరుపుకోవడం ద్వారా,మనం అన్న చెల్లెల మధ్య ఉన్న ప్రేమని, అనుబంధాన్ని మరింత బల పరుస్తోంది రక్షాబంధన్ పండుగ యొక్క పవిత్రతను, మరియు అన్నచెల్లెల అనుబంధం యొక్క గొప్పతనాన్ని చాలా చక్కగా గుర్తు చేస్తుంది....

## సమాజం లో శాంతి ఆధ్యాత్మిక విలువలు మానవత భావాన్ని పెంపొందించేందుకుద బ్రహ్మకుమారిస్ చేస్తున్న సేవలు అభినందనీయం.

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖందర్ రెడ్డి.



నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ సోదరీమణులు గుత్తా సుఖేందర్ రెడ్డి కి రాఖీ కట్టి, రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో సోదరభావం, ప్రేమ, శాంతి, పరస్పర గౌరవం మరింత పెంపొందాలని ఆకాంక్షించారు.చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో శాంతి, ఆధ్యాత్మిక విలువలు, మానవతా భావాన్ని పెంపొందించేందుకు బ్రహ్మకుమారీస్ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.

## ఎస్సీ నిరుద్యోగులు కాంట్రాక్టర్లుగా ఎదగాలి

కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 28: ఎస్సీ నిరుద్యోగులు ప్రభుత్వ అవకాశా లను సద్వినియోగం చేసుకుని కాంట్రాక్టర్లుగా ఎదిగి ఆర్థికంగా స్థిరపడాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపుని చ్చారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చిన కాంట్రాక్టింగ్ రంగంపై అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కాంట్రాక్టింగ్ రంగంలోకి ప్రవేశిం చేందుకు ఆసక్తి ఉన్న ఎస్సీ అభ్యర్థులకు జిల్లా అధికారులు అవసరమైన సలహాలు, సూచనలు, సహకారం అందిస్తా రని తెలిపారు.వివిధ ప్రభుత్వ శాఖల్లో కాంట్రాక్టర్లుగా ఎది గేందుకు ఉన్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, విద్యుత్, మున్సిపాలిటీ, నీటిపారుదల, ఆర్అండ్ బీ ...**

## జిల్లా ప్రజలకు రాఖీ పండగ శుభాకాంక్షలు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 28;రాఖీ పండగ (రక్షాబంధన్) సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్‌ను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మహిళలకు రక్షణ, గౌరవం కల్పించాలనే బాధ్యతను ఈ పండుగ గుర్తుచేస్తుందని తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి పండుగను సంతోషంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ మరోసారి జిల్లా ప్రజలందరికీ రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ మంత్రి జోగు రామన్న నివాసంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 28:ఆదిలాబాద్: మాజీ మంత్రి జోగు రామన్న గారి నివాసంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రక్షాబంధన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.మాజీ మంత్రి జోగు రామన్న గారి సోదరి చౌదరి పెంటమ్మ రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఓం శాంతి బ్రహ్మకుమారి అక్కయ్యలు జోగు రామన్న గారికి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు అందజేశారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరికి రాఖీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జోగు రామన్న గారు మాట్లాడుతూ.. ప్రతి కుటుంబంలో అన్నా-చెల్లి, అక్కా-తమ్ముడు మధ్య ఉన్న అనుబంధానికి రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. రాఖీ కట్టడం ద్వారా అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయత మరింత బలపడతాయని పేర్కొన్నారు.ఓం శాంతి బ్రహ్మకుమారి అక్కయ్యలు సమాజంలో శాంతి స్థాపన కోసం చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని జోగు రామన్న అన్నారు. వారి ఆశయాలు, స్ఫూర్తితో శాంతి, సోదరభావం కోసం ఎల్లవేళలా ముందుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బండారి దేవన్న, రేవతి అక్కయ్య, సరళ అక్కయ్య, ఆశక్క, కస్తాల ప్రేమల, పర్వీన్ ఫెరోజ్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ అభివృద్ధి పనులు అడవుల్లోనే..

## గత ఐదేళ్లుగా అడవుల్లో భవనాలు,రోడ్లు,పలు అభివృద్ధి పనులు

ఆ పనులకు ఇసుక, మొరం, బెందడి, బేస్మెంట్ రాళ్లు అక్కడిదే వాడారని ఆరోపణలు




ఆదిలాబాద్ జిల్లా లోకల్ గైడ్ జన్నారం ఆగస్టు 28: కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో గత కొన్నేళ్లుగా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన ఇసుక, బెందడి, బేస్‌మెంట్ రాయి, మొరం మట్టిని సమీపంలోని వాగులు, గోదావరి పరివాహక ప్రాంతం, రిజర్వ్ ఫారెస్ట్ నుంచి వినియోగించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అటవీ శాఖ క్షేత్రస్థాయి అధికారులు, కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో జరిగిన పనుల్లో ఈ ముడి పదార్థాలను నిబంధనలకు విరుద్ధంగా సేకరించారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.గత ఐదేళ్లుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు సమాచారం. కొన్ని పనులను అటవీ శాఖ క్షేత్రస్థాయి అధికారులు నిర్వహించగా.. మరికొన్ని పనులను నిబంధనల ప్రకారం టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగించినట్లు తెలుస్తోంది.

## సర్ నోటీసులపై అభ్యంతరాలు షురూ.. కొత్త ఓటర్ల నమోదుకు మరోసారి అవకాశం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఊరు, వాడల్లో సభలు

ముసాయిదా జాబితాపై ఓటర్లకు అవగాహన

అదిలాబాద్ వార్డు సభలో కొత్త ఓటర్ల నమోదు



ఉమ్మడి ఆదిలాబాద్ ఆగస్టు 28(లోకల్ గైడ్ ) :ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఆర్ఆర్)జాబితాను మరింత పారదర్శకంగా చేపట్టేం దుకు గురువారం నుండి గ్రామసభకు శ్రీకా రం చుట్టారు. అన్నిగ్రామాలు, పట్టణాల్లోని వార్డులు, కార్పోరేషన్ పరిధిలోని డివిజన్ లలో బూత్ల వారిగా గ్రామసభలు నిర్వ హించి ఓటర్లకు సర్ మలివిడుత ప్రక్రియపై అవగాహన కల్పిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని 72 మండలాల్లో పది మున్సి పాలిటిల్లో, 1550 గ్రామ పంచాయతీల్లో సభలు నిర్వహించి ఓటర్ల నమోదు జాబితా లో ఓట్ల తొలగింపు అంశాలపై బిఎల్కలు, సిబ్బంది వివరించారు. ఎన్నికల సంఘం నుండి వచ్చిన ఆదేశాల మేరకు సర్ ప్రక్రియ లో మ్యాపింగ్. ఎన్యుమరేషన్ ఫాంల దు, అభ్యంతరాల స్వీకరణ, ముసాయిదా జారీ తర్వాత జాబితాపై ఫిర్యాదులు ఇతర అభ్యంతరాలపై దరఖాస్తులు స్వీకరించారు. అయితే తొలివిడత ఎస్ఐఆర్ ప్రక్రియలో మ్యాపింగ్ చేయని, తప్పొప్పులు (అనామలిస్) గా ఉన్న ఓటర్లకు బిఎల్దలు నోటీసులు జారీచేస్తున్నారు. పరిశీలన ప్రక్రియ తర్వాత ఓటరు జాబితా రూపొం దించి, అక్టోబర్ 19న తుది జాబితా వెలువరించనున్నారు. ఈలోపు ముసాయిదా జాబితాపై ఉన్న అభ్యంతరాలు, తొలగింపు ఓట్లపైన స్పష్టత కోసమే ఈసభలునిర్వహిస్తున్నట్లు అధికారులుతెలిపారు. ఉమ్మడి జిల్లాలో 3.5 లక్షల ఓట్ల తొలగింపుపై అవగాహన..సర్ ప్రక్రియలో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 3.5 లక్షల ఓటర్లను తొలగించే అవకాశం ఉండటంతో మరోసారి

## మసీద్-ఏ-ఫలాహ్ వక్ఫ్ బోర్డులో నమోదు కావడంలో ప్రత్యేక కృషి..

ఘనంగా డీసీసీ అధ్యక్షుడు అయూబ్ ని సన్మానించిన మత పెద్దలు, మస్జీద్ కమిటీ సభ్యులు...



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఆగస్టు28(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధి లోని లేబర్ కాలనీ మస్జిద్-ఏ-ఫలాహ్ వక్ఫ్ బోర్డులో నమోదు కావడంలో ప్రత్యేక కృషి చేసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ని మత పెద్దలు, ముస్లిం సోదరులు, కమిటీ సభ్యులు



పుష్పగుచ్ఛం అందజేసి, ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.మస్జిద్-ఏ-ఫలాహ్ వక్ఫ్ బోర్డులో నమోదు కావడానికి అవసరమైన ప్రక్రియలో ప్రత్యేక చొరవ తీసుకుని, తనవంతు సహకారం అందించినందుకు మత పెద్దలు, ముస్లిం సోదరులు మహమ్మద్ అయూబ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మసీదు అభివృద్ధి, ముస్లిం సమాజ సంక్షేమానికి భవిష్యత్తులోనూ సహకారం అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫైర్ సేఫ్టీ గాలికేనా ప్రైవేట్ ఆస్పత్రుల్లో అగ్నిమాపక పరికరాలు కరవు..!

అధికారుల తనిఖీలు శూన్యం

పరికరాలు లేకుండానే ప్రైవేట్ ప్రాక్టీస్ మొదలు

చిన్న ఫైర్ బుద్ది ఉంటే తనిఖీ పూర్తయినట్టేనా..?

ఫంక్షన్ హాళ్లు.. పాఠశాలలదీ అదే దుస్థితి

కన్నెత్తి చూడని అధికారులు

ఫైర్ సేఫ్టీపై ఎప్పుడు మేల్కొంటారో

కాగితాలపైనే ఫైర్ పరికరాలు

**మామూళ్ల మత్తులో ఫైర్ అధికారులు**

ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 28ఇది ప్రజల ప్రాణాలతో చెలగాటమా..? లేక ఫైర్ సేఫ్టీ నిబంధనలకు తూట్లు పొడిచినా పట్టించుకోని నిర్వాకమా..? ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రుల పరిస్థితి చూస్తే ఇదే అనుమానం కలుగుతోంది. రోగులు, వారి బంధువులతో నిత్యం రద్దీగా ఉండే ఆస్పత్రుల్లోనే అగ్ని ప్రమాదాలను నివారించే కనీస ఫైర్ సేఫ్టీ పరికరాలు లేకపోవడం.. ఉన్నచోట్ల కాలం చెల్లిన పరికరాలు దర్శనమివ్వడం ఆందోళన కలిగిస్తోంది.ఇది ప్రజల ప్రాణాలతో చెలగాటమా..? లేక ఫైర్ సేఫ్టీ నిబంధనలకు తూట్లు పొడిచినా పట్టించుకోని నిర్వాకమా..? ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రుల పరిస్థితి చూస్తే ఇదే అను మానం కలుగుతోంది. రోగులు, వారి బంధువులతో నిత్యం రద్దీగా ఉండే ఆస్పత్రుల్లోనే అగ్ని ప్రమాదాలను నివారించే కనీస ఫైర్ సేఫ్టీ పరికరాలు లేకపోవడం.. ఉన్నచోట్ల కాలం చెల్లిన పరిక రాలు దర్శనమివ్వడం ఆందోళన కలిగిస్తోంది.

**పరికరాలు లేకుండానే ప్రైవేట్ ప్రాక్టీస్....**

అద్దె భవనాల్లో నర్సింగ్ హోంలు, ప్రైవేట్ ఆస్పత్రు లు ఏర్పాటు చేస్తున్న పలువురు నిర్వాహకులు కనీస భద్రతా ప్రమాణాలను గాలికొదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బస్టాండ్ పరిసరాలు, శివాజీ చౌక్, ద్వారకానగర్, రిమ్స్ సమీప ప్రాంతం, టీఎన్జీవోస్ రోడ్, ఏనాయక్ చౌక్, లైబ్రరీ వెనుక ప్రాంతం తదితర చోట్ల పలు ప్రైవేట్ ఆస్పత్రులు ఉన్నప్పటికీ ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు అంతంత మాత్రంగానే ఉన్నాయని తెలుస్తోంది. లైబ్రరీ వెనక భాగంలో మూడు, నాలుగు ఆస్పత్రులు ఉన్నప్పటికీ కొన్ని చోట్ల ఫైర్ పరికరాలు లేకుండానే కార్యకలాపాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భుక్తాపూర్, నటరాజ్ టాకీస్ ముందు, మహేశ్వరి టాకీస్ సమీప ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని స్థానికులు చెబుతున్నారు.

**చిన్న ఫైర్ బుడ్డి ఉంటే తనిఖీ పూర్తయినట్టేనా..?**

ఆస్పత్రులలో చిన్న ఫైర్ బుడ్డి ఉంటే తనిఖీ పూర్తియినట్టేనా అనే సందేహాలు వ్యక్తం అవుతు న్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం భద్రతాప్రమాణాలుపాటించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, కొన్ని ఆస్పత్రుల్లో ఒకటి రెండు చిన్న అగ్ని మాపక పరికరాలు ఏర్పాటు చేసి నిబంధనలు పాటించినట్లు చూపిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. అవి పనిచేసే స్థితిలో ఉన్నాయా లేదా..?ఫంక్షన్ హాళ్లు.. పాఠశాలలోఅదే దుస్థితి..? ఫైర్ సేఫ్టీ సమస్య ఒకవటం ప్రైవేట్ ఆస్పత్రులకి పరిమితం కాలేదనే ఆరోపణలు ఉన్నాయి. అదిలాబాద్ పట్టణంతో పాటు మావల బైపాస్, చందా బ్రిడ్జ్ పరిసర ప్రాంతాలు, చాందా రోడ్డు తదితర ప్రాంతాల్లోని కొన్ని ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లలోనూ అగ్నిమాపక పరికరాల పరిస్థితిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అదేవిధంగా ఎంప్లాయిస్ కాలనీ, కేఎసీ గార్డెన్ రోడ్, మావల బైపాస్ పరిసరాలు, శాంతినగర్, రవీంద్రనగర్ తదితర ప్రాంతాల్లోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లోనూ ఫైర్ సేఫ్టీ ఏర్పా ట్లపై సమగ్ర తనిఖీలు జరగాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ఇచ్చోడ, బజార్ హత్నూర్, నేరడిగొండ, బోథ్, ఉట్నూర్ తదితర మండల కేంద్రాల్లోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ఫంక్షన్ హాళ్లలో నూ ఫైర్ సేఫ్టీ ప్రమాణాలను పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.వాటి గడువు ముగిసిందా..? అత్యవసర సమ యంలో అవి ఉపయోగపడతాయా.? అనే అంశా లను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిం చాల్సిన అవసరం ఉంది. ప్రమాదం జరిగిన తర్వాత హడా వుడి చేయడం కంటే.. ప్రమాదం జరగకుండా ముందే అప్రమత్తమై తనిఖీలు చేయ డం అధికా రుల బాధ్యతగా భావిస్తే ప్రమాదాల నివారించ వచ్చని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు

**ఫైర్ సేఫ్టీ పై కన్నెత్తి చూడని అధికారుల..!**

ఫైర్ సేఫ్టీ పై అధికారుల కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజల ప్రాణాలకు నేరుగా సంబంధించిన అంశంలో ఫైర్ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాల్సి ఉండగా.. కొన్ని ప్రాంతాల్లో పర్యవేక్షణ కొరవడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. వైద్య, అగ్నిమాపక శాఖల అధికారులు సమన్వయంతో ఆస్పత్రులు, పాఠశాలలు, కళాశాలలు, ఫంక్షన్ హాళ్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి భద్రతా ప్రమాణాలను పరిశీలించాల్సిన అవసరం ఉంది. పరికరాలు లేవని తెలిసినా చర్యలు లేవీ.పరికరాలు లేవని తెలిసినా చర్యలు లేవు.. కాలం చెల్లిన పరికరాలు కనిపించినా పట్టింపులేదు.. ప్రమాదం జరిగితే మాత్రం బాధ్యత ఎవరిది.? అనే ప్రశ్న ప్రజల్లో వినిపిస్తోంది.

**ఫైర్ సేఫ్టీ పై ఎప్పుడు మేల్కొంటారో....!**

ప్రమాదం కోసం ఎదురుచూడొద్దు.. ఇప్పుడే మే ల్కొంటేనే మంచిదని ప్రజలు వాపోతున్నారు. ఆస్పత్రుల్లో చిన్నపాటి అగ్నిప్రమాదం సంభవిం చినా రోగులను సురక్షితంగా తరలించడం అత్యంత కష్టతరంగా మారుతుంది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, అత్యవసర చికిత్స పొందు తున్న రోగుల పరిస్థితి మరింత ప్రమాదకరంగా ఉంటుంది. ఇలాంటి సమయంలో ఫైర్ సేఫ్టీ పరిక రాలు పని చేయకపోతే ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉంటుంది. అందువల్ల ప్రమాదం జరిగిన తర్వాత పరికరాలు బిగించడం కాదు, ప్రమాదం జరగకముందే భద్రతా ప్రమాణాలను నిర్ధారించాలని ప్రజలు కోరుతున్నారు.

**అధికారులు చర్యలు తీసుకోవాలి....**

జిల్లా కలెక్టర్, అగ్నిమాపక శాఖ ఉన్నతాధి కారులు తక్షణమే స్పందించి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లోని ప్రైవేట్ ఆస్పత్రులు, పాఠశాలలు, కళాశాలలు, ఫంక్షన్ హాళ్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై కఠిన చర్యలు తీసుకుని, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పూర్తిగా అమలయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**కాగితాలపైనే ఫైర్ పరికరాలు ....**

ఫైర్ పరికరాలు కాగితాలపై కాదు, ప్రమాద సమయంలో పని చేసేలా ఉండాలి. ప్రజల ప్రాణాల కంటే ఏ ప్రైవేట్ వ్యాపారమూ పెద్దది కాదు. అధికారులు మేల్కొనకపోతే ప్రమాదమే మేల్కొలిపే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని ప్రజలు వాపోతున్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


## విద్యుత్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మరో ఉద్యమం.

### అమరవీరుల స్ఫూర్తితో ప్రజలు పోరాడాలి.

### సిపిఐ (ఎం ) రాష్ట్ర కమిటీ సభ్యులుముదిరెడ్డి సుధాకర్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు మరో పెద్ద ఉద్యమానికి సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. విద్యుత్ సంస్కరణలు, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 2000 ఆగస్టు 28న జరిగిన 'చలో అసెంబ్లీ' పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ అమరవీరులు రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డిలకు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు.నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవన్‌లోని సీపీఐ(ఎం) కార్యాలయంలో అమరవీరుల చిత్రపటాలకు పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆనాడు విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటం ఫలితంగానే నేటికీ ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల పెంపుపై ఆచితూచి వ్యవహరిస్తున్నాయని అన్నారు.వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ వంటి నిర్ణయాలు ప్రజా ఉద్యమాల ఫలితమేనని ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆనాటి పోరాటంలో ముగ్గురు అమరులైనప్పటికీ, వారి త్యాగాలు విద్యుత్ రంగంలో ప్రజల హక్కుల పరిరక్షణకు స్ఫూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు.విద్యుత్ చార్జీల పెంపునకు ప్రభుత్వాలు ప్రయత్నించిన ప్రతిసారీ ప్రజా ఉద్యమాల ప్రభావం ప్రభుత్వాలపై ఉంటోందన్నారు.కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో సంస్కరణల పేరుతో ప్రైవేటీకరణకు ప్రయత్నిస్తోందని సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రాల పరిధిలో ఉన్న విద్యుత్ రంగంపై కేంద్రం మరింత నియంత్రణ సాధించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, సబ్సిడీలను పరిమితం చేయాలని రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు.విద్యుత్ రంగాన్ని పూర్తిగా ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే భవిష్యత్తులో సామాన్యులు, రైతులపై తీవ్ర భారాలు పడే ప్రమాదం ఉందన్నారు.సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.డి. సలీం మాట్లాడుతూ ఆనాటి విద్యుత్ ఉద్యమంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామిలకు పార్టీ తరపున జోహార్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పోరాటాల కారణంగానే 26 ఏళ్లుగా విద్యుత్ భారాలు నియంత్రణలో ఉన్నాయని అన్నారు.నల్లగొండ జిల్లాలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని రెండు విభాగాలను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి వ్యతిరేకంగా ఉద్యోగులు ఇప్పటికే ఆందోళనలు నిర్వహిస్తున్నారని తెలిపారు.విద్యుత్ ఉత్పత్తి సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం వల్ల ఉద్యోగ భద్రతతోపాటు ప్రజల ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు.దేశవ్యాప్తంగా స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా రైతులు, ప్రజలు ఆందోళనలు చేస్తున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజా ఉద్యమాలను పరిగణనలోకి తీసుకుని విద్యుత్ ప్రైవేటీకరణ, విద్యుత్ సంస్కరణల నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు."విద్యుత్‌ను ప్రభుత్వ రంగంలోనే కాపాడుకోవడం కోసం పోరాడినప్పుడే విద్యుత్ అమరవీరులకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుంది .కేంద్ర ప్రభుత్వం తన విధానాలను మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో మరింత విస్తృతమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తాం" అని సీపీఐ(ఎం) నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సయ్యద్ హాషం, పుచ్చకాయ నర్సిరెడ్డి, రాచమల్ల వెంకట్రెడ్డి, గిరిబాబు, సాదక్కలి, పంచలింగం, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతిక గా నిలిచే రక్షబంధన్ .

### ఆత్మీయత , ఆప్యాయతల మధ్య ఘనంగా వేడుకలు.

### సోదరీమణుల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు.

### రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి గుర్రంపోడు మాజీ ఎంపీపీ మాధవి, నారాయణపురం మాజీ జడ్పీటీసీ బుజ్జి , భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మంజుల , పలువురు సోదరీమణులు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి రాఖీ కట్టి ఆత్మీయంగా శుభాకాంక్షలు తెలిపారు.అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలు ఆత్మీయత, ఆప్యాయతల మధ్య ఘనంగా జరిగాయి. సోదరీమణుల ప్రేమాభిమానాలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## సౌర విద్యుత్ సర్వే, మౌలిక వసతులను వేగవంతం చేయండి



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 28సౌర విద్యుత్ సర్వే, మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో పీఎం జన్మన్ పథకం కింద ఆవాసాల్లో చేపట్టిన సౌర విద్యుత్ సర్వే, ఆఫ్‌గ్రిడ్ సౌర విద్యుత్ వివరాలు, అలాగే ఎస్సీ కార్పొరేషన్ పనులపై ఆయన సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 7 ఆవాసాల్లోని 55 గృహాల్లో 300 ఔజూ సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేయగా, అందులో 39 సక్రమంగా పనిచేస్తుండగా 16 వ్యవస్థలు పనిచేయని ఉండగా త్వరలోనే వాటిని పునరుద్ధరించాలని ఆదేశించారు. కొత్తగా 12 ఆవాసాలకు సంబంధించిన ఆఫ్‌గ్రిడ్ సోలార్ సర్వే వివరాలను



వారం రోజుల్లోగా సమర్పించాలని ఆదేశించారు. అలాగే కొన్ని ప్రాంతాల్లో ఎక్స్‌టెన్షన్ విద్యుత్ పోల్స్, మీటర్ల ఏర్పాటుకు సంబంధించి లబ్ధిదారులు ముందుకు రావాల్సి ఉంటుందని, సర్పంచ్‌లతో మాట్లాడి ఆ పనులను త్వరగా పూర్తి చేయించాలని సూచించారు. ధర్మాయిపేట, పోతుగూడ, లక్కారం, నర్సాపూర్ తదితర ప్రాంతాల్లో ఇప్పటివరకు పూర్తయిన ఇళ్లు, పూర్తి కావాల్సిన ఇళ్లు, ఆర్సీ వివరాలపై సమీక్షించి, పెండింగ్ పనులను వేగవంతం చేసి అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి లబ్ధి చేకూరేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్.ఈ.సుభాష్, రెడ్కో డిఎం శ్రీనివాస్, డిఈ లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు మెరుగైన సేవలు: రిమ్స్‌లో ధ్వని నిరోధక గది ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 28దివ్యాంగులకు ఒకేచోట సమగ్ర సేవలను అందించేందుకు రిమ్స్‌లో సౌండ్ ప్రూఫ్ గది ప్రారంభించుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం స్థానిక రిమ్స్ ఆసుపత్రిలో రూ. 6 లక్షల వ్యయంతో నిర్మించిన ధ్వని నిరోధక (సౌండ్ ప్రూఫ్) గదిని ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఒకే చోట దివ్యాంగులకు వైద్య సేవలతో పాటు యుడిఐడి అసెస్‌మెంట్, సదరం సర్టిఫికెట్ల జారీకి ఈ గదిని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. పరీక్షించిన వెంటనే పోస్టల్ అడ్రస్ ద్వారా సర్టిఫికెట్లను నేరుగా పంపేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దివ్యాంగుల పింఛన్ల ప్రక్రియను వేగవంతం చేయడంలో భాగంగా స్లాట్ ఉన్నవి, లేనివి అనే తేడా లేకుండా ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 10 వేలకు పైగా పింఛన్లు ఆన్‌లైన్ చేయగా, అందులో 3 వేలకు పైగా దివ్యాంగుల పింఛన్లు ఉన్నాయని వెల్లడించారు. ప్రతి ఒక్కరు ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలని, ఇది ప్రభుత్వ పథకాలు సకాలంలో అందడానికి ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఆర్డీవో రవీందర్, ఏపీవో పెన్షన్ శేషారావు, రిమ్స్ వైద్యులు, దివ్యాంగులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బస్సులు తక్కువ.. ప్రయాణికులు ఎక్కువ రాఖీ పౌర్ణమికి కిక్కిరిసిన ఉట్నూర్ బస్టాండ్



ఆదిలాబాద్ ఉట్నూర్ (లోకల్ గైడ్) ఆగస్టు 28: రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఆర్టీసీ బస్టాండ్ శుక్రవారం ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టేందుకు వివిధ గ్రామాలకు వెళ్లడంతో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు బస్టాండ్‌కు చేరుకున్నారు. వీరిలో మహిళా ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా కనిపించింది.మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత మహిళా ప్రయాణికుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని ప్రయాణికులు తెలిపారు. అయితే అందుకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెరగకపోవడంతో రద్దీ సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక బస్సులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు ప్రకటించినప్పటికీ ఉట్నూర్ బస్టాండ్‌లో ప్రత్యేక బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చిందన్నారు. వచ్చిన ప్రతి బస్సులో అధిక సంఖ్యలో ప్రయాణికులు ఎక్కడంతో కిక్కిరిసి నిల్చునే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.మహిళలకు ఉచిత ప్రయాణం ఉన్నప్పటికీ పురుషులు టికెట్లు కొనుగోలు చేసి కిలోమీటర్ల కొద్దీ నిల్చుని ప్రయాణించాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ రోజుల్లోనూ బస్సులు అధిక రద్దీతో నడుస్తున్నాయని, దీంతో ప్రయాణికులతో పాటు బస్సులు కూడా ఇబ్బందులకు గురవుతున్నాయని పేర్కొన్నారు.అధిక రద్దీ ఉన్న ప్రాంతాలకు బస్సుల సంఖ్య పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు నడిపి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పిఆర్సి ప్రకటించి ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలి

### మంగనూరి చందర్ తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్...వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు(లోకల్ గైడ్ న్యూస్):రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి ప్రకటించి ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని.మంగనూరి చందర్ తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డిమాండ్ చేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని పెండింగ్ లో ఉన్న పిఆర్సి ప్రకటిస్తూ ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలి ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు చేరవేస్తూ నిరంతరం కృషి చేస్తున్న ఉద్యోగస్తులకు కరువు భత్యం ఇవ్వకపోవడం ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన పిఆర్సిని ప్రకటిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలైనా పిఆర్ సి ప్రకటించకపోవడం అన్యాయం. ముందుగానే ఈ హెచ్ టి సి 1.5 పర్సంటేజ్ అమౌంట్ కట్ చేసి నాక కూడా ఇంతవరకు హెల్త్ కార్డుల మీద స్పష్టత ఇవ్వకపోగా ఉద్యోగస్తులు జబ్బు పడినవారు హాస్పటల్ చుట్టూ తిరుగుతూ నానా ఇబ్బందుల పడుతున్నారని తెలియజేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని సిపిఎస్ ను ఓ పి ఎస్ గా మారుస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ దాని మీద కూడా ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తెలంగాణ ప్రభుత్వం తీసుకోలేదు కావున ప్రభుత్వం ఇప్పటికైనా పైన పేర్కొన్న సమస్యలపై వెంటనే ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేస్తుంది అన్నారు.

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి రాఖీ కట్టిన ఎంపీ కావ్య.



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు28(లోకల్ గైడ్ న్యూస్):రాఖీ పౌర్ణమి సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య రాఖీ కట్టారు.ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను పురస్కరించుకుని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి ఎంపీ కావ్య రాఖీ కట్టి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు పరస్పరం రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## రాజ్ గోపాల్ రెడ్డి నివాసంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ .అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధం, పరస్పర విశ్వాసానికి ప్రతీక అయిన రాఖీ పండుగను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నివాసం హైదరాబాద్ లో ఘనంగా జరుపుకున్నారు.తన నలుగురు సోదరీమణులు రాజ్ గోపాల్ రెడ్డి కి రాఖీలు కట్టి ఆశీర్వదించారు.తన అక్కల కుటుంబ సభ్యులతో సంప్రదాయబద్ధంగా జరుపుకున్న రాఖి పండుగలో తన మనుమరాలు "వాన్య " తో పాటు కలిసి రాఖీ కట్టించుకున్నారు.అనంతరం మునుగోడు నియోజకవర్గం తో పాటు వివిధ నియోజకవర్గాల నుండి వచ్చిన సోదరీమణులు రాజ్ గోపాల్ రెడ్డి కి రాఖీ కట్టి ఆశీర్వదించారు.కుటుంబ వ్యవస్థకు, భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు రాఖీ పౌర్ణమి ఎంతో ప్రాధాన్యత కలిగిన పండుగని, సోదరులు తమ సోదరీమణుల రక్షణ, గౌరవం, భద్రతకు ఎల్లప్పుడూ అండగా నిలవాలని,సోదరీమణులు తమ కుటుంబాల్లో ప్రేమానురాగాలను మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు.ఈ రాఖీ పౌర్ణమి ప్రతి కుటుంబంలో సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత నింపాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆకాంక్షిస్తూ, మునుగోడు నియోజకవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల్లో భాగంగా క్రీడా పోటీలు ప్రారంభం.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న జాతీయ క్రీడా వారోత్సవాలు--2026 సందర్భంగా జిల్లా యువజన , క్రీడల శాఖ ఆధ్వర్యంలో నేడు స్థానిక మేకల అభినవ్ స్టేడియంలో వివిధ క్రీడా పోటీలను ఘనంగా ప్రారంభించారు.జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడల ప్రాముఖ్యతను తెలియజేయడం,గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జాతీయ క్రీడా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్ మాట్లాడుతూ, క్రీడలు యువత వ్యక్తిత్వ వికాసానికి ఎంతో అవసరమని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, సహనశీలతతో పాటు జట్టు భావన కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. యువత చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.జిల్లా యువజన మరియు క్రీడల అధికారి అక్బర్ అలీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ, సదుపాయాలు అందించేందుకు యువజన, క్రీడల శాఖ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. జాతీయ క్రీడా వారోత్సవాల్లో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని కోరారు.ఈ సందర్భంగా హాకీ అసోసియేషన్ కార్యదర్శి ఎం.డి. ఇమామ్ కరీం మాట్లాడుతూ, క్రీడలు కేవలం వినోదానికి మాత్రమే పరిమితం కాకుండా యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అన్నారు.క్రీడల ద్వారా యువతకు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు లభిస్తాయని తెలిపారు.ముఖ్యంగా చిన్న వయస్సు నుంచే విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో అత్యుత్తమ క్రీడాకారులను తయారు చేయవచ్చని పేర్కొన్నారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి శంభు లింగం , సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు , కోచ్‌లు యావార్, పవన్ తదితరులు మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ పోటీతత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.గెలుపు--ఓటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.జాతీయ క్రీడా వారోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో వివిధ క్రీడలకు చెందిన క్రీడాకారులు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడా మైదానం యువ క్రీడాకారుల సందడితో కళకళలాడింది.క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్ , మరో కార్పొరేటర్ ఖలీల్ జిల్లా యువజన మరియు క్రీడల అధికారి అక్బర్ అలీ , హాకీ అసోసియేషన్ కార్యదర్శి ఇమామ్ కరీం , అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి శంభు లింగం , సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు , కోచ్‌లు యావార్, పవన్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు మరియు క్రీడా వారోత్సవాల ద్వారా జిల్లాలో క్రీడా సంస్కృతిని మరింత బలోపేతం చేసి, యువ క్రీడాకారులకు కొత్త అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కళ్యాణదుర్గం మున్సిపాలిటీ ముదిగల్లు గ్రామంలో చోరీ

### జూంజప్ప దేవాలయంలో చోరీ.. 4 కేజీల వెండి అపహరణ!

గోవిందు ఆగస్టు 28ఇదే ఆలయంలో గతంలోనూ మూడు, నాలుగు సార్లు చోరీలుకళ్యాణదుర్గం,మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో ఉన్న శ్రీ జూంజప్ప దేవాలయంలో గురువారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. దేవాలయంలోని సుమారు నాలుగు కేజీలకు పైగా వెండి ఆభరణాలను అపహరించినట్లు గ్రామస్తులు తెలిపారు.గత పది సంవత్సరాలుగా గ్రామస్తులు తమ మొక్కులు తీర్చుకున్న సందర్భంగా ఒక్కొక్కరు వెండి ఆభరణాలను జూంజప్ప స్వామికి కానుకలుగా సమర్పిస్తూ వచ్చారని తెలిపారు. ఈ క్రమంలో దేవాలయంలో పెద్ద మొత్తంలో వెండి ఆభరణాలు ఉండగా, వాటిని దొంగలు ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు.అయితే ఇదే జూంజప్ప దేవాలయంలో గతంలో కూడా మూడు, నాలుగు సార్లు చోరీలు జరిగినట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వరుస ఘటనలు జరుగుతున్నప్పటికీ దేవాలయాల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపించారు.ఇటీవల కాలంలో కళ్యాణదుర్గం పట్టణం, పరిసర ప్రాంతాల్లో దేవాలయాలనే దొంగలు ప్రధానంగా టార్గెట్ చేస్తున్నట్లు తెలుస్తోందని గ్రామస్తులు తెలిపారు. వరుసగా జరుగుతున్న చోరీలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి, నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు దేవాలయాలకు తగిన రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉపాధి హామీ కూలీలకు 8 వారాలు డబ్బులు రావాలని ఉపాధి హామీ కూలీలు ధర్నా

ద్వారకాతిరుమల, ఆగస్టు 26 ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు బకాయిపడ్డ 8 వారాల కూలి డబ్బులు తక్షణం చెల్లించాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు డ్వామా అధికారులకు విజ్ఞప్తి చేశారు.బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే యం యు) ద్వారకాతిరుమల మండల సమితి ఆధ్వర్యంలో తిమ్మాపురం లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బికేఎంయు నాయకులు, సిపిఐ నాయకులు పరిశీలించి, కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2005లో యూపీఏ వన్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. గ్రామీణ పేదలు పనులు లేని టైంలో వలసలు పోకుండా నివారించుటకు ఉపాధి హామీ చట్టం ఎంతో ఉపయోగపడ్డదని వారు పేర్కొన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా ఉపాధి హామీ చట్టాన్ని నిధులు కోతబెట్టుతూ నీరు కరుస్తుందని వారు తెలిపారు. 2025 చివరలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని తీసుకొచ్చి, గ్రామీణ పేదలకు అన్యాయం చేసిందని వారన్నారు. జిరాంజి పథకాన్ని రద్దుచేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ ఒకటవ తేదీన ఢిల్లీలో సిపిఐ, బి కే ఎం యు ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్నట్లు కృష్ణ చైతన్య, వెంకటేశ్వరరావు తెలిపారు. బీకేఎంయు జిల్లా సహాయ కార్యదర్శి గోలిమే బాల యేసు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు బకాయిపడ్డ కూలి డబ్బులను తక్షణమే చెల్లించాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ఉపాధి హామీ అధికారులకు తెలియజేశారు. ముఖమస్తరు వల్ల ఉపాధి కూలీలకు నష్టం జరుగుతుందని తక్షణమే ఆ నష్టాన్ని నివారించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బికేఎంయు ద్వారకతిరుమల మండల కార్యదర్శి యడ్లపల్లి రమేష్, దిద్దే రాణి, యడ్లపల్లి లక్ష్మి, పెండ్లి వేణు, ఉండి మణెమ్మ, యడ్లపల్లి మారమ్మ, జాలాది చింతాలు, చోట్లపల్లి మరియమ్మ, మైపా సావిత్రి, పెండ్లి బాలామణి తదితరులు పాల్గొన్నారు.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## రాఖీ పండుగ వేళ ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు మహిళా కార్యకర్తల ఆత్మీయ శుభాకాంక్షలు



ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 28రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే గారి నివాసంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారికి ఆయన సోదరీమణులు, కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలు రాఖీలు కట్టి ఆత్మీయంగా రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మహిళా కార్యకర్తల ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ బంధం సోదర ప్రేమకు, ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మహిళల సంక్షేమం, భద్రత మరియు అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.

## ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్ విక్టర్

అర్హులైన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలి



కామారెడ్డి జిల్లా, ఆగస్టు 28 లోకల్ గైడ్ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా పిట్లం మండలంలోని బొల్లక్‌పల్లి, మద్దెల చెరువు గ్రామాల్లో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, శుక్రవారం పరిశీలించారు. పిట్లం మండల తహసీల్దార్, పీడీసీ అధికారితో కలిసి ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన హియరింగ్ కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించి, హియరింగ్ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించారు. నోటీసులు అందుకున్న ఓటర్ల నుంచి సమర్పిస్తున్న ధ్రువపత్రాలు, ఆధారాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హియరింగ్‌కు హాజరయ్యే ఓటర్లకు అవసరమైన సమాచారం, మార్గదర్శకాలను అందించి, వారి అభ్యంతరాలు, వివరణలను నిబంధనల మేరకు నమోదు చేయాలని సూచించారు. హియరింగ్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ రవితేజ,పిట్లం మండల తహసీల్దార్, పీడీసీ అధికారి, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం కి రాఖీ కట్టిన మహిళలు.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం నివాసంలో సందడి నెలకొంది. ఎమ్మెల్యే , బంధువులతో పాటు నియోజకవర్గ మహిళా ప్రజాప్రతినిధులు ఆయనకు రాఖీ కట్టి సోదర భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం నియోజకవర్గ ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంటా ఆనందం, ఆరోగ్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, సోదర సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ, యూనిఫాం కుట్టు పనులను పరిశీలించిన

అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి



కామారెడ్డి జిల్లా, ఆగస్టు 28 లోకల్ గైడ్‌మాచారెడ్డి మండలం లచ్చాపేట గ్రామంలో ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్‌విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంలు అందేలా కుట్టు పనులు పూర్తి చేయాలిమాచారెడ్డి మండలం లచ్చాపేట గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి శుక్రవారం పరిశీలించారు. ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియలో భాగంగా అందుతున్న దరఖాస్తులు, ధృవపత్రాల పరిశీలన, సంబంధిత రికార్డులను పరిశీలించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు కొనసాగకుండా నిబంధనల ప్రకారం పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. హియరింగ్‌కు హాజరయ్యే ఓటర్లకు అవసరమైన సమాచారం, సహకారం అందించాలని తెలిపారు. అనంతరం లచ్చాపేట గ్రామంలో విద్యార్థుల యూనిఫాం కుట్టు పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా యూనిఫాంలను నాణ్యతతో కుట్టాలని, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. యూనిఫాం కుట్టు పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థులకు సకాలంలో యూనిఫాంలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరళ, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రక్షా బంధన్ స్ఫూర్తితో పరస్పర బంధాలు పెంపొందించాలి

బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నామాజీ





నారాయణపేట ఆగస్టు 28:అనాదిగా వస్తున్న రక్షాబంధన్ స్ఫూర్తితో ప్రజల్లో పరస్పర బంధాలు పెంపొందాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ ఆకాంక్షించారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని తన స్వగృహంలో నాగురావు నామాజీ, కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ అక్కా చెల్లెళ్లతో రాఖీలు కట్టించు కుని సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్బంగా నాగురావు నామాజీ మాట్లాడుతూ రక్షా బంధన్ పర్వదినం ఒక్క అక్కా చెల్లెళ్లకు అన్నదమ్ములకు మాత్రమే పరిమితం కాదని ప్రజల్లో పరస్పర సంబంధం పెంచుకోవాలని కోరారు. రాష్ట్ర,జిల్లా ప్రజలకు రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో ఘనంగా రక్షాబంధన్



నారాయణపేట ఆగస్టు 28:నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల లో రక్షాబంధన్ పర్వదిన వేడుకలు అత్యంత ఘనం గా, ఉత్సాహభరిత వాతావ రణంలో జరిగాయి. భారతీ య సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టు కొని, పరస్పర రక్షణ, సోద రభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నారాయణపేట జిల్లా కార్యదర్శి దూస సీతారా ములు గారు మాట్లాడుతూ రక్షాబంధన్ కేవలం అన్నా చెల్లెళ్ల బంధానికే పరిమితం కాకుండా, సమాజంలో పరస్పర ప్రేమ, సామర స్యం, రక్షణ భావాలను పెంపొందించే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే భారతీయ సంస్కృతి, నైతిక విలువల ను అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యక్షులు గుడిపల్లి రాఘవేంద్ర రెడ్డి, ప్రధానా చార్యులు దత్తు చౌదరి, పాఠశాల ఆచార్యులు, ఉపాధ్యాయ బృందం పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేట జిల్లా ఛత్రపతి శివాజీ సేన అధ్యక్షుడిగా బాదేపల్లి నరేష్ గౌడ్



నారాయణపేట ఆగస్టు 28:నారాయణపేట జిల్లా ఛత్ర పతి శివాజీ సేన అధ్యక్షు డిగా మక్తల్ పట్టణానికి చెందిన బాదేపల్లి నరేష్ గౌడ్ నియమించినట్లు ఛత్ర పతి శివాజీ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తోట మధుకర్ తెలిపారు. నారా యణపేట జిల్లాలో జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ఛత్రపతి శివాజీ సేనను మరింత బలోపేతం చేయడంతో పాటు, సంస్థ కార్యకలాపాలను విస్తృ తంగా ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతలను బాదేపల్లి నరేష్ గౌడ్‌కు అప్పగించి నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు బాదేపల్లి నరేష్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షు లు తోట మధుకర్‌కు, అలాగే ఛత్రపతి శివాజీ సేన సభ్యులకు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయా లు, ధైర్యసాహసాలు, ప్రజా సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని నరేష్ గౌడ్ తెలిపారు. నారాయణపేట జిల్లాలో సంస్థను గ్రామ స్థాయి వరకు విస్తరించి, యువతను సంఘటితం చేసి, ఛత్రపతి శివాజీ సేనను మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు.

## పేట బస్టాండ్‌లో రాఖీ వేడుకలు



నారాయణపేట, ఆగస్టు 28: రాఖీ పౌర్ణమి సంద ర్భంగా విధి నిర్వహణలో ఉండి తమ కుటుంబ సభ్యులతో రాఖీ పండుగ ను జరుపుకోలేని డ్రైవర్లు, కండక్టర్ల కోసం నారాయణ పేట డిపో పరిధిలోని స్థానిక బస్టాండ్‌లో రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. డిపో మేనేజర్ రేసు రాంమోహన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, కండక్టర్లకు రాఖీలు కట్టి, పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడు కల్లో ఆర్టీసీ సిబ్బందితో పాటు ప్రయాణికులు, వారి బంధువులు కూడా పాల్గొని రాఖీ పౌర్ణమి సంబరాలను ఆనందంగా జరుపుకు న్నారు. ప్రజలకు నిరంతరం రవాణా సేవలు అందిస్తూ పండుగ రోజుల్లో కూడా విధులు నిర్వహించే ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు పండు గ వాతావరణాన్ని కల్పించా లనే ఉద్దేశంతో ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు, టీజీఎస్ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, మహబూ బ్‌నగర్ రీజినల్ మేనేజర్ సంతోష్ కుమార్ ఆదేశా నుసారం ఈ రాఖీ పౌర్ణమి వేడుకలను నిర్వహించి నట్లు డిపో మేనేజర్ రేసు రాంమోహన్ తెలియజే శారు.

## ఓటర్ జాబితా లో సవరణ ఉంటే బిఎల్ ఓ లను సంప్రదించాలి

తహసీల్దార్ అబ్దుల్ రహమాన్.



నారాయణపేట ఆగస్టు 28:సర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) పై మండల కేంద్రం లోని రైతు వేదిక లో తహసీల్దార్ అబ్దుల్ రహమాన్ అవగా హన సదస్సు నిర్వహించా రు. ఈ సందర్భంగా బి యల్ ఓ లు, వార్డు ప్రజల కు సర్ ప్రక్రియ, ఓటరు జాబితా సవరణ విధానం, తదుపరి చేపట్టాల్సిన చర్యలపై తహసీల్దార్ సమగ్రంగా వివరించారు. ప్రజలు తమ ఓటరు వివరా లను పరిశీలించుకుని, అవసరమైన సవరణలు ఉంటే సంబంధిత బి ఎల్ ఓ లను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్ర మం లో ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ అరవింద్, జి పి ఓ రాము, బియల్ ఓ లు శోభారాణి, అశ్విని, సురేష్, తదితరు లు పాల్గొన్నారు,

## చేతికి రాఖీ..గుండెల్లో అనురాగం

## తమ్ముడు అనురాగం.. అక్కకి మమకారం..! అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్



నారాయణపేట ఆగస్టు28:తమ్ముడు వస్తున్నాడంటే సంబురం.. చెల్లి అడుగు పెడితే వేడుక.. చేతినిండా రాఖీలు, నోటినిండా మితా యిలు, గుండెనిండా అనురాగం.. దోసిళ్లనిండా కానుకలు. అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగను పురస్కరించుకుని దూర ప్రాంతాల్లో ఉన్న సోదరీ మణులు సైతం తమ సోదరుల వద్దకు చేరుకుని రాఖీల కట్టేందుకు తరలివ చ్చారు. రాఖీ పండుగ అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య ప్రేమాను బంధాలకు ప్రతీకగా నిలు స్తోంది. శ్రావణ పౌర్ణమి సందర్భంగా సోదరీమణు లు తమ సోదరుల నుదుట తిలకం దిద్ది, చేతికి రాఖీ కట్టి మిఠాయిలు తినిపించా రు. శుక్రవారం నారాయణ పేట పట్టణంలోని మూడవ వార్డ్ కౌన్సిలర్ కాకర్ల నారా యణమ్మ తమ్ముడికి రాఖీ కట్టి మిఠాయి తినిపించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. రక్షాబంధ న్ అంటేనే అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ఆప్యాయ తకు ప్రతిరూపమని తెలిపా రు.

## టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

సీఎండీ జితేష్ వి. పాటిల్‌కు రాఖీలు కట్టిన మహిళా ఉద్యోగులు




కుత్బుల్లాపూర్ ఆగస్టు 28 (లోకల్ గైడ్ ప్రతినిధి)రాఖీ పౌర్ణమి సందర్భంగా హైదరాబాద్ మింట్ కాంపౌండ్‌లోని టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్థలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్‌కు రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎలక్ట్రిసిటీ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు డా. ఎం. తులసి నాగవాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, జాయింట్ సెక్రటరీ అరవింద, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుజాతతో పాటు పలువురు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళా ఉద్యోగులకు సీఎండీ జితేష్ వి. పాటిల్ శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ అభివృద్ధిలో మహిళా ఉద్యోగులు అందిస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సంస్థకు అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని పేర్కొన్నారు. అనంతరం మహిళా ఉద్యోగులు సీఎండీ జితేష్ వి. పాటిల్ ఆశీర్వాదాలు తీసుకున్నారు. సోదరభావం, ఆత్మీయత, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి వేడుకలు టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగాయి.

## జిల్లాలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



కామారెడ్డి జిల్లా, ఆగస్టు 28 లోకల్ గైడ్:కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాలలో ,రామారెడ్డి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు, అన్నా చెల్లెలు, అక్క తమ్ముడు అనుబంధానికి ప్రత్యేకగా నిలిచే పండుగ రక్షాబంధన్ అని అభిప్రాయపడ్డారు, ఈ సందర్భంగా అక్క చెల్లెలు అన్నదమ్ములకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం మిఠాయిలు తినిపించారు, ఈ ఆత్మీయత బంధం నూరేళ్లపాటు చల్లగా ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డికి రాఖీ కట్టిన మంత్రి సీతక్క.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .రాఖీ పౌర్ణమి సందర్భంగా హైదరాబాద్‌లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,



స్త్రీ ఉ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆత్మీయంగా రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి సీతక్క కి ఆశీస్సులు,శుభాకాంక్షలు అందించారు. సీతక్క తో పాటు పలువురు మహిళా కాంగ్రెస్ నేతలు మంత్రికి రాఖీ కట్టారు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

# ప్రకృతికి రాఖీ: నర్సంపేటలో వినూత్న రక్షాబంధన్

## చెల్లికి కాదు, చెట్టుకు రాఖీ: ఐదేళ్లుగా వృక్షా బంధన్



లోకల్ గైడ్ నర్సంపేట ప్రతినిధి ఆగస్టు 28 :సాధారణంగా రాఖీ పండుగ అంటే అన్నా చెల్లెళ్ల అనుబంధం, రక్షణకు ప్రతీక. కానీ వరంగల్ జిల్లా నర్సంపేట మండల కేంద్రంలో ఒక వనప్రేమి ఈ పండుగకు కొత్త అర్థం చెప్పాడు. చెట్టును తన చెల్లిగా భావించి, దానికి రాఖీ కట్టి 'వృక్షా బంధన్' అనే నూత్న సంప్రదాయానికి శ్రీకారం చుట్టాడు.చెట్టు మనకు ఏమిస్తుంది?"చెట్టు మనకి కర్రనిస్తుంది, ప్రాణవాయువు (ఆక్సిజన్) ఇస్తుంది, ఎండలో నీడనిస్తుంది. తిరిగి మన నుండి ఏమీ ఆశించదు. అలాంటి చెట్టును మనం కాపాడుకోవద్దా? చెల్లి తన అన్న రక్షణ కోసం రాఖీ కట్టినట్లు, మనం కూడా వృక్ష రక్షణ కోసం రాఖీ కట్టాలి" అని ఆ వనప్రేమి పేర్కొన్నారు.ఐదేళ్లుగా ఆనవాయితీ:ఇది ఒక్కరోజు ఆలోచన కాదు. గత ఐదు సంవత్సరాలుగా ప్రతి రాఖీ పండుగ రోజున నర్సంపేటలోని చెట్లకు రాఖీలు కట్టడం, వాటిని ఆలింగనం చేసుకోవడం ఆయన ఆనవాయితీగా పెట్టుకున్నారు. చెట్టును కేవలం మొక్కగా కాకుండా, తన కుటుంబ సభ్యురాలిగా, చెల్లిగా భావించి ఆత్మీయ బంధాన్ని పంచుతున్నారు.మేధావుల ప్రశంస:"చెల్లిని ఏ విధంగా ఆదరిస్తామో, మొక్కలను కూడా అదే విధంగా ఆదరించాలి. నీ చెల్లికి ఏ విధంగా ఆత్మీయ బంధాన్ని అందిస్తావో, ఆ విధంగా వృక్షానికి కూడా అందించాలి. ఇది ప్రతి ఒక్కరూ సాంప్రదాయబద్ధంగా తమ అన్నా చెల్లెళ్ల సంస్కారాన్ని ఏర్పరుచుకోవడమే" అని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.చెట్టును నరకడం కాదు, చెట్టును కౌగిలించుకోవడం మన ధర్మం అని చేసి చూపిస్తున్న ఈ వనప్రేమి చర్యను నర్సంపేట ప్రజలు, మేధావులు, పర్యావరణ ప్రేమికులు అభినందిస్తున్నారు.ఒకవైపు విచ్చలవిడిగా చెట్లను నరుకుతున్న ఈ రోజుల్లో, చెట్టుకు రాఖీ కట్టి దాని రక్షణ బాధ్యతను తీసుకోవడం నిజంగా హర్షణీయం. ఈ 'వృక్షా బంధన్' సంప్రదాయాన్ని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, ప్రతి ఇంట్లో ఒక చెట్టుకు రాఖీ కట్టాలని ఆయన కోరారు.

# డీసీసీ కార్యదర్శిగా దారావత్ భద్రు నాయక్

## కాంగ్రెస్‌కు చేసిన సేవలకు దక్కిన గౌరవం..

## సీనియర్ నేతకు జిల్లా స్థాయిలో కీలక బాధ్యత



లోకల్ గైడ్, కారేపల్లి, ఆగష్టు 28: ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యదర్శిగా సింగరేణి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, పొలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రు నాయక్ నియమితులయ్యారు. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ, కాంగ్రెస్ బలోపేతానికి నిరంతరం కృషి చేసిన భద్రు నాయక్‌కు జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడంపై కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా కొనసాగుతూ గ్రామస్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భద్రు నాయక్ కీలకంగా వ్యవహరించారు. కార్యకర్తలకు అండగా నిలుస్తూ, పార్టీ కార్యక్రమాల నిర్వహణ, సమన్వయంలో చురుకైన పాత్ర పోషించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీని మండలంలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు. భద్రు నాయక్‌కు డీసీసీ కార్యదర్శి పదవి దక్కడం ఆయన సేవలకు పార్టీ అధిష్ఠానం ఇచ్చిన గుర్తింపుగా కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. నూతన బాధ్యతలతో జిల్లా స్థాయిలో పార్టీ కార్యక్రమాల విస్తరణతో పాటు సింగరేణి మండలంలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయనున్నారని తెలిపారు. భద్రు నాయక్‌ను భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్, జిల్లా నాయకులు భీముడు నాయక్, మండల నాయకులు భగవాన్ దాస్, రాందాస్ నాయక్, తారాచంద్, బాబు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హర్ష నాయక్, మండల పార్టీ కోఆర్డినేటర్ గాంధీ, ఉప సర్పంచ్ భిక్కులాల్ తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# మీకు తోబుట్టువుగా..! నియోజకవర్గానికి పెద్దన్నగా .!!

---- రాఖీ కట్టిన మహిళలకు అన్న కానుకగా చీరలు బహుకరించిన ఎమ్మెల్యే..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 28:రాఖీ పౌర్ణమి పర్వదినం అన్న అక్క చెల్లెల అనుబంధానికి ప్రతీక..రాఖీ పండగ వచ్చిందంటే ఆడ పడుచులకు ఆనంధం . ఎక్కడ ఉన్న, ఎంత దూరంలో ఉన్న రాఖీ పౌర్ణమి నాడు అన్ని పనులు వదులుకుని అక్క, చెల్లెలు పుట్టింటి వారి ఇంటికి చేరు కుంటారు. అన్నదమ్ముల కు ఆనంద బాష్పాలు నిండిన నేత్రాలతో రాఖీలు కట్టి ప్రేమానురాగాలను పంచుకుంటారు. పుట్టింటి వారు ఇచ్చే చిన్న కానుకలైన అభిమానం నిండిన ఆనందంతో స్వీకరిస్తారు. ఇది ప్రపంచం లోనే ఒక అరుదైన పండగ అని చెప్ప వచ్చు. శుక్రవారం ఈ సన్నివేశం వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కనువిందు చేసింది. వనపర్తి మున్సిపాల్ చైర్మేన్ తమ మహిళల కౌన్సిలర్లు,మరికొంత మంది మహిళమణులతో క్యాంప్ ఆఫీసులో ఉన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి కి రాఖీలు కట్టి అన్న చెల్లెల అనుబంధాన్ని చాటుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి రాఖీ కట్టిన మహిళలందరిని ఆత్మీయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలం దరికీ చీరలను బహూకరించి తన సోదర ప్రేమను, ఆప్యాయతను పంచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఖీ అనేది కేవలం ఒక దారం కాదని, అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, నమ్మకం, భరోసా, బాధ్యతలకు ప్రతీక అన్నారు . మీరు నన్ను అన్నగా భావించి రాఖీ కట్టారని, ఇకపై నేను కూడా మిమ్మల్ని నా తోబుట్టువులుగా భావిస్తూ ఎల్లవేళలా మీకు అండగా ఉంటానన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా, ఏ సమస్య ఎదురైనా సంకోచించకుండా నా దృష్టికి తీసుకరావాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రతి మహిళకు తాను తోబుట్టువుగా, పెద్దన్నగా అండగా నిలుస్తానని ఆయన స్పష్టం చేశారు. మహిళల భద్రత, సంక్షేమం, గౌరవం, ఆత్మగౌరవానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజాప్రతినిధిగా తన బాధ్యతను నిర్వర్తిస్తానన్నారు . రాజకీయాలకు అతీతంగా ప్రజలతో కుటుంబ సభ్యుడిగా మమేకమై, వారి సుఖదుఃఖాల్లో భాగస్వామిగా ఉండటమే తన లక్ష్యమన్నారు. నియోజకవర్గంలోని మహిళలు తనపై ఉంచిన నమ్మకాన్ని ఇంటి పెద్దన్నగా నిలబెట్టుకుంటన్నారు . అదే విధంగా మహిళలు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డి తమతో ఆప్యాయంగా మెలుగుతూ, తమ సమస్యలను సొంత కుటుంబ సభ్యుల సమస్యలుగా భావించి పరిష్కరించేందుకు ముందుండటం సంతోషంగా ఉందని తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే తమకు చీరలు బహూకరించడం మరింత ఆత్మీయతను కలిగించిందన్నారు .



# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## మాజీ ఎంపీ నామ, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల



మధిర,ఆగస్టు,28: లోకల్ గైడ్మధిర మండలం సిరిపురం గ్రామానికి చెందిన కొనకంచి ఫ్రాన్సిస్--మరియమ్మల కుమారుడు ప్రశాంత్ వివాహం తుళ్లూరు మండలానికి చెందిన ఈదులమూడి నాగరాజు ఏసుపాదం కుమార్తె ప్రసన్నతో సిరిపురం గ్రామంలోని ఆర్సీఎం చర్చిలో శుక్రవారం నాడు జరుగగా ఈ వివాహ వేడుకల్లో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఖమ్మం జడ్పీ మాజీ చైర్మన్, మధిర అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజుతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలను బహుకరించారు. అదే గ్రామం లో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చావా వేణు నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రీ-సర్వే డేటా ఎంట్రీలో ఏమాత్రం

## పొరపాట్లకు తావివ్వొద్దు.... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఫీల్డ్ స్థాయి సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలి

ప్రతి వివరాన్ని పలుమార్లు క్రాస్‌చెక్ చేసిన తర్వాతే కన్ఫర్మ్ చేయాలి

రీ-సర్వే డేటా ఎంట్రీపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఆగస్టు -28: లోకల్ గైడ్:కూసుమంచి మండలం భగత్‌వీడు గ్రామంలో చేపడుతున్న రీ-సర్వేలో భాగంగా డేటా ఎంట్రీ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.కలెక్టరేట్



కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం భగత్‌వీడు గ్రామ రీ-సర్వేకు సంబంధించిన డేటా ఎంట్రీ విధానంపై సర్వేయర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, గ్రామపంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, సంబంధిత సిబ్బందికి జిల్లా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఫీల్డ్ స్థాయిలో సేకరించిన సమాచారాన్ని ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా డేటా ఎంట్రీ చేయాలని సూచించారు. భగత్‌వీడు గ్రామంలోని మొత్తం భూమికి సంబంధించిన వివరాలను టీమ్‌ల వారీగా క్రమబద్ధంగా నమోదు చేయాలని తెలిపారు.ముందుగా ప్రీ-రీ-సర్వే డేటాను నమోదు చేసి, అనంతరం రీ-సర్వే డేటాను ఎంటర్ చేయాలని కలెక్టర్ సూచించారు. రెండు దశల డేటాను క్షుణ్ణంగా క్రాస్‌చెక్ చేసిన అనంతరం మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. డేటా ఎంట్రీ లాగిన్‌ను కేవలం డేటా నమోదు కోసం మాత్రమే వినియోగించాలని, ఫ్రీజింగ్, కన్ఫర్మేషన్ ఆప్షన్లు తహసీల్దార్ లాగిన్‌లో మాత్రమే అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు.రీ-సర్వేకు ముందుగానే గ్రామ సరిహద్దులు, గ్రామ విస్తీర్ణం, శాఖల వారీగా ప్రభుత్వ భూముల వివరాలను పక్కాగా నిర్ధారించు కోవాలని కలెక్టర్ తెలిపారు. ఆర్ అండ్ బీ రోడ్లు, పీఆర్ రోడ్లు, అటవీ భూములు, వక్ఫ్, ఎండోమెంట్ భూములు, కోర్టు కేసులకు సంబంధించిన భూముల వివరాలను ముందుగానే నమోదుచేయాలని సూచించారు. ఈ వివరాలన్నీ రీ-సర్వే డేటా ఎంట్రీకి ముందే పక్కాగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.రీ-సర్వే అనంతరం లభించిన వివరాలను కూడా జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. పట్టాదారు పాస్‌బుక్ ఉన్న ఆక్యుపెన్సీ, ఘ్రాదీ లేని ఆక్యుపెన్సీ వివరాలను విడివిడిగా నమోదు చేయాలని తెలిపారు. రీ-సర్వే అనంతరం ఏదైనా ప్రభుత్వ భూమి విస్తీర్ణంలో మార్పు గుర్తించినట్లయితే, నిబంధనల ప్రకారం అవసరమైన సవరణలు చేసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. డేటా ఎంట్రీలో అప్రమత్తంగా ఉండాలని, ఒక్క తప్పు నమోదైనా భవిష్యత్తులో పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉందని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి వివరాన్ని కనీసం పలుమార్లు క్రాస్‌చెక్ చేసిన తర్వాతే కన్ఫర్మ్ చేయాలని సూచించారు. ఎకరాలు, గుంటల వివరాలను నమోదు చేసే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, గుంటల కొలత 40 కు మించకుండా చూసుకోవాలని తెలిపారు. 40 గుంటలకు మించిన కొలతను తదుపరి ఎకరాగా పరిగణించే విధంగా వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు.రీ-సర్వే ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా పూర్తికావడానికి డేటా ఎంట్రీ అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. చిన్నపాటి పొరపాటు లేదా నిర్లక్ష్యం కూడా భవిష్యత్తు లో తీవ్ర సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉన్నందున ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నమోదు చేయాలని సూచించారు.ఫీల్డ్‌లో గుర్తించిన సమస్యలు, వ్యత్యాసాలు, సందేహాలను తప్పనిసరిగా రికార్డు చేయాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించిన అనంతరం మాత్రమే డేటాను నిర్ధారించాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కూసుమంచి తహసీల్దారు సైదులు, డిప్యూటీ తహసీల్దారు ఖాజా మొహిద్దీన్, ప్రధాన సర్వేయర్ మురళి, మండల సర్వేయర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, గ్రామపంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

---- ప్రతి తండా అభివృద్ధే లక్ష్యం.

--- గిరిజనుల ఆత్మగౌరవం, సంక్షేమానికి పెద్దపీట.

----- కర్నే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు సేవాలాల్ మహరాజు నామకరణం.

--- నియోజకవర్గస్థాయి గిరిజనుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.




వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 28:గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి పనిచేస్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి గిరిజనుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజనుల జీవితాల్లో శాశ్వతమైన మార్పు తీసుకురావడంతో పాటు ప్రతి తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. గిరిజనులు మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్నార న్నారు. గిరిజనుల హక్కులు, సంక్షేమం, ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుండి పోరాడింద న్నారు.ప్రజల కోసం పనిచేసే ప్రతి ఒక్కరినీ కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ నాయకత్వం గౌరవిస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి తండాలో ఇల్లు లేని గిరిజన కుటుంబాలను గుర్తించి ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీచ్చారు. అర్హత ఉన్న ఏ ఒక్క పేద కుటుంబం కూడా సొంత ఇంటికి దూరం కాకుండా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలోని 32 తండా గ్రామపంచాయతీల్లో సేవాలాల్ మహారాజ్ ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. గిరిజనుల ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవిస్తూ సేవాలాల్ మహారాజ్ గుడుల చేపడతామన్నారు.అదేవిధంగా ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి తండాకు రోడ్డు సౌకర్యం కల్పించడమే తన లక్ష్యమన్నారు.తండాల నుంచి మండల, నియోజకవర్గ కేంద్రాలకు రాకపోకలు సులభతరం అయ్యేలా రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు.ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను సమర్థవంతంగా వినియోగించి ప్రతి గిరిజన గ్రామపంచాయతీని అభివృద్ధి చేస్తామ న్నారు. తండాల్లో మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం వంటి రంగాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.సాగునీటి సమస్యతో గిరిజన రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని తండాలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల భూములకు నీరు అందితేనే గిరిజన కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని అన్నారు. కర్నే తండా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు " శ్రీ సంత్ సేవాలాల్ ప్రాజెక్ట్"గా నామకరణం చేయిస్తున్నట్లు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వెల్లడించారు. పోడు భూముల సమస్యకు పరిష్కారం చూపిస్తాం గిరిజనుల పోడు భూముల సమస్యపై ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తామన్నారు . పాత, కొత్త సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి రూ.2,000 కోట్లకు పైగా పనులు తీసుకరావడం జరిగిందన్నారు.ఈ గిరిజన సమ్మేళనం లో. మంగంపల్లి స్థానిక సర్పంచ్ రమేష్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు వాల్యానాయక్, దిశా కమిటీ సభ్యులు రవి నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, అనకాపల్లి గ్రామ సర్పంచ్ ఆంజనేయులు నాయక్, కోతులకుంట తండా సర్పంచ్ పాండు నాయక్, వనపర్తి మాజీ ఎంపీపీ శంకర్ నాయక్,ఎంపీటీసీ నాగరాజు నాయక్ తదితరులతో పాటు పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గిరిజన పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# 22ఏ భూముల సమస్యల పరిష్కారంలో

## పారదర్శకంగా వ్యవహరించాలి...జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

22ఏ జాబితాలోని ప్రతి సర్వే నంబర్‌ను రికార్డులతో పక్కాగా క్రాస్‌చెక్ చేయాలి

ప్రైవేట్ భూములు పొరపాటున నమోదైతే 48 గంటల్లో పరిష్కరించాలి

22ఏ నుంచి తొలగించే ప్రతి సర్వే నంబర్‌కు స్పష్టమైన కారణాలు, రిమార్క్స్ నమోదు చేయాలి

ప్రభుత్వ భూములను కాపాడుతూ, నిజమైన భూ సమస్యలను వేగంగా పరిష్కరించాలి

22ఏ భూముల సమస్యపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఆగస్టు -28: లోకల్ గైడ్:22ఏ నిషేధిత భూముల సమస్యల పరిష్కారంలో అధికారులు పకడ్బందీగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. 22ఏ జాబితాలో ఉన్న ప్రతి సర్వే నంబర్‌ను సంబంధిత రెవెన్యూ రికార్డులతో పూర్తి స్థాయిలో పరిశీలించి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా వివరాలను నిర్ధారించాలని ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం 22ఏ భూముల సమస్యలపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ సమయంలో కొన్ని భూములు 22ఏ నిషేధిత జాబితాలో ఉన్నట్లు గుర్తించబడుతున్నా యని తెలిపారు. 22ఏకు సంబంధించి రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వస్తున్న ఫిర్యాదులను రెవెన్యూ అధికారులకు పంపిస్తున్నారని, వాటిపై సంబంధిత రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి నివేదికలను క్రమం తప్పకుండా సమర్పించాలని సూచించారు.22ఏ భూముల పరిశీలన, నమోదు, తొలగింపు ప్రక్రియకు జిల్లావ్యాప్తంగా ఒకే విధమైన సాధారణ ఫార్మాట్‌ను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. నిషేధిత భూములను ప్రధానంగా ఐదు కేటగిరీలుగా గుర్తించాలని తెలిపారు.

### 22ఏ నిషేధిత భూముల ఐదు కేటగిరీలు:

మొదటి కేటగిరీలో రాష్ట్ర, కేంద్ర చట్టాల పరిధిలోని నిషేధిత భూములు ఉంటాయని తెలిపారు. అసైన్‌మెంట్ భూములు, సీలింగ్ యాక్ట్, టెనెన్సీ యాక్ట్, ఆర్ఓఎఫ్ఆర్ తదితర చట్టాల పరిధిలోని భూములు ఉంటాయని వీటిలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల రకాలు ఉంటాయని పేర్కొన్నారు.రెండవ కేటగిరీలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ భూములు, మూడవ కేటగిరీలో ఎండోమెంట్, వక్ఫ్ భూములు, నాలుగవ కేటగిరీలో సీలింగ్, అర్బన్ సీలింగ్‌కు సంబంధించిన భూములు, ఐదవ కేటగిరీలో ప్రభుత్వ ప్రయోజనాలను పరిరక్షించాల్సిన ఇతర భూములు ఉంటాయని తెలిపారు.గతంలో రికార్డులను పూర్తి స్థాయిలో పరిశీలించకుండానే కొన్ని భూముల రిజిస్ట్రేషన్లు జరిగేవని, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలు సమన్వయంతో పనిచేయకపోవడం వల్ల సమస్యలు తలెత్తేవని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ చట్టానికి సవరణలు తీసుకువచ్చి నిషేధిత కేటగిరీలకు చెందిన భూముల రిజిస్ట్రేషన్లను నియంత్రించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం సర్వే, రిజిస్ట్రేషన్, రెవెన్యూ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

### ప్రజల్లో భయాందోళనలకు తావివ్వొద్దు:

కొన్ని సందర్భాల్లో నిజమైన ప్రైవేట్ భూములు పొరపాటున 22ఏ నిషేధిత జాబితాలో చేరే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. అలాంటి నిజమైన కేసులను గుర్తించి నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కరించాలని సూచించారు.అదే సమయంలో ప్రభుత్వ భూములను కాజేయాలనే స్వార్థ ప్రయోజనాలు కలిగిన వ్యక్తులు ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం లేదా అపోహలు వ్యాప్తి చేయడం ద్వారా తమకు అనుకూలంగా భూములను 22ఏ నుంచి తొలగించుకునే ప్రయత్నాలు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనా అనుమతించవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.నిజమైన కేసుగా నిర్ధారణ అయిన భూములను అవసరమైన రికార్డులను పరిశీలించి 48 గంటల్లోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ లో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడవద్దని స్పష్టం చేశారు. 22ఏ జాబితాలోని ప్రతి భూమిని సర్వే నంబర్ వారీగా క్రాస్ వెరిఫై చేయాలని తెలిపారు. ముందుగా సంబంధిత సర్వే నంబర్ పాత 22ఏ జాబితాలో ఉందా లేదా అనే విషయాన్ని పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. పాత 22ఏ జాబితాలో లేని సర్వే నంబర్ ప్రస్తుతం 22ఏలోకి ఎలా చేరిందో, అందుకు గల కారణాలను స్పష్టంగా నమోదు చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

### 22ఏ నుంచి తొలగింపులకు ప్రత్యేక విధానం:

ఏదైనా ప్రైవేట్ భూమి పొరపాటున 22ఏ నిషేధిత జాబితాలో నమోదైనట్లు నిర్ధారణ అయితే, దానిని తొలగించేందుకు సర్వే నంబర్ వారీగా డిలీటెడ్ లిస్ట్ రూపొందించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. 22ఏ జాబితాలో భూములను చేర్చే సమయంలో అనుసరించే విధానాన్నే తొలగింపు ప్రక్రియలోనూ పాటించాలని సూచించారు. తొలగించే ప్రతి సర్వే నంబర్‌కు నిర్దిష్ట కారణాలు, స్పష్టమైన రిమార్క్స్ తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 22ఏ సమస్యలను పారదర్శకంగా, వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. అదే సమయంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు ,22ఏ భూములకు సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు సమన్వయంతో పనిచేసి, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లాలోని మండల తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## రైతులు రసాయనాలు తగ్గించి సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలి నల్లు సుధాకర్ రెడ్డి ఆత్మ చైర్మన్

లోకల్ గైడ్ ఆగస్టు 28 మహబూబాబాద్ నల్లు సుధాకర్ రెడ్డి ఆత్మ చైర్మన్ మాట్లాడుతూ రసాయనాలు అధిక మోతాదులో వాడకుండా సేంద్రియ పద్ధతిలో రైతులు సాగు నిర్వహించాలని ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు సీరోల్ మండలం కాంపల్లి రైతు వేదికలో ఆత్మ కమిటీ అద్వర్యంలో రైతు అవగాహన సదస్సు ప్రారంభించిన సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో చెరువులు,కుంటల్లో నీరు లేదు, భూగర్భజలాలు రోజురోజుకు అడుగంటి పోతూ, జలాశయాల నుండి ఒక చుక్క నీరు వచ్చే పరిస్థితి లేనందువలన వరి సాగును తగ్గించుకొని, తక్కువ నీటితో పండే పంటలైన పప్పు, నూనె,చిరు ధాన్యాల మరియు కూర గాయలు పంటలపై రైతులు దృష్టి సారించాలని కోరారు పది సశీవత్సరాలక్రితం ఎకరా వరికి 80 కిలోల యూరియా వాడితే క్రమంగా పెరిగి నేడు ఎకరాకు150 కిలోల యూరియా వాడుతున్నామని, పదేళ్ళలో సాగు పెట్టుబడి 12నుండి 15 శాత పెరిగిందని, ఆదాయం మాత్రం 4నుండి 5శాతం మాత్రమే పెరిగిందని,రైతులు ఇది గమనించి రసాయనాలు, ఎరువులు అధిక మోతాదులో వాడకుండా,సేంద్రియ ఎరువులతో ప్రకృతి సాగు చేయడం వలన పెట్టుబడులను తగ్గించుకొని నాణ్యమైన పంటలతో అధిక లాభాలు గడించవచ్చని అదేవిధంగా పంట మార్పిడి ద్వారా భూసారాన్ని పరిరక్షించుకునే, వైవిధ్యమైన పంటలతో రైతులకు సమాజానికి మేలు కలుగుతుందని అన్నారు శాస్త్రవేత్తలు,వ్యవసాయ నిపుణులు ఇచ్చే సూచనలను, మెలుకువలను రైతులు తప్పనిసరిగా పాటించి సాగును ఆదునీకరించుకోని, లాభలు పొందాలని కోరారు ఈ సదస్సు మండల వ్యవసాయ అధికారిని చాయారాజ్ అధ్యక్షతన జరగగా టెక్నికల్ ఏవో శ్రీదేవి,ఏ ఓ వాహిని,సర్పంచ్ రేపాకుల యల్లమ్మ,ఏ ఈ ఓ లు భరత్,సురేష్,కరుణాకర్ రెడ్డి మరియు రైతులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## మక్తల్‌లో అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పన్నుల వసూళ్ల జాప్యంపై ఆగ్రహం



నారాయణపేట ఆగస్టు 28:మక్తల్ నియోజక వర్గ కేంద్రంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక పరిశీలిం చారు. ముందుగా మక్తల్ మండలం గొల్ల పల్లి సమీ పంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. సుమారు 20 ఎకరాల విస్తీర్ణంలో రూ.250 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు నిర్మాణ పురో గతిపై అధికారులను వివ రాలు అడిగి తెలుసుకున్నా రు. అలాగే గొల్ల పల్లి శివా రులోనే ఆర్టిఫిసియల్ విభాగానికి 9 ఎకరాలు, సెట్విన్ కు 10 ఎకరాల 30 గుంటలు, ఏ టీ సీ కి 1.5 ఎకరాలు, సెట్విన్ ట్రైనింగ్ సెంటర్ కు 20 గుంటల స్థలాన్ని కేటాయించినట్లు అధికారులు వివరించారు. అలాగే మక్తల్ లో కొనసా గుతున్న ఫైర్ స్టేషన్ నిర్మాణ పనులను కూడా కలెక్టర్ పరిశీలించి, పనుల ను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయా లని అధికారులను ఆదేశిం చారు.పన్నుల వసూళ్లలో జాప్యంపై ఆగ్రహంఅనంతరం మక్తల్ మున్సి పాలిటీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ పట్టణంలో ఇంటి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజుల వసూళ్ల వివరాలను పరిశీలించారు. పన్నుల వసూళ్లలో జాప్యం జరు గుతుండటంపై మున్సిపల్ కమిషనర్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్తి పన్ను బకాయిల వసూళ్లను వేగ వంతం చేయాలని ఆదేశిం చారు.పట్టణంలో పలుచోట్ల చెత్త పేరుకుపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి, వెంటనే చెత్తను తొలగించి పారిశుద్ధ్యాన్ని మెరుగుప రచాలని సూచించారు. చెత్త సేకరణ వాహనాలు నిర్దేశిత ప్రాంతాల్లో సక్రమం గాతిరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని జీపీఎస్ ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు.మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది హాజరు కోసం బయోమెట్రిక్ విధానాన్ని ఏర్పాటు చేయా లని సూచించారు. మున్సి పాలిటీలో ఉన్న వార్డు అధి కారులు, మొత్తం వార్డుల సంఖ్య తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు.150 పడకల ప్రభుత్వ ఆస్పత్రి పనుల పరిశీలనఅనంతరం మక్తల్ సమీ పంలోని 916/2, 917/2 సర్వే నంబర్లలోని సుమారు 10 ఎకరాల ప్రభుత్వ స్థలం లో రూ.35 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 150 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించిన ఎ బి డి డి బ్లాక్ పనులు పూర్తి అయ్యాయని అధి కారులు తెలపగా, మిగతా పనులను మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేసి, ఆస్పత్రి ని ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారు లను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతతో పాటు నిర్దేశిత గడువును తప్పని సరిగా పాటించాలని స్పష్టం చేశారు.ఆయా కార్యక్రమా లలో తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస, మున్సిపల్ కమిషనర్ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఇలాకాలోనే మహిళలకు రక్షణ కరువు

నిందితులను కఠినంగా శిక్షించాలి

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



నారాయణపేట ఆగస్టు 28:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తున్న రైజింగ్ తెలంగాణ లో మహిళలకు రక్షణ కరు వైందని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొది గెలి శ్రీనివాస్ విమర్శించా రు.శుక్రవారం మరికల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లా డుతూ నారాయణ పేట జిల్లా మక్తల్ పట్టణంలో మహిళపై జరిగిన సాము హిక అత్యాచారశీ అత్యంత దారుణమన్నారు.మంత్రి ఇలాకాలో మహిళలకు రక్షణ ఏ విధంగా ఉన్నదో తాజా ఘటనే నిదర్శనమ న్నారు.మక్తల్ వ్యాప్తంగా ఇసుక దోపిడి మీద ఉన్న ధ్యాస ప్రజల రక్షణపై లేక పోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో రోజు రోజుకు మత్తు,గంజాయి బ్యాచ్ అత్యంత దారుణాలకు, అత్యాచారాలకు పాల్ప డుతుంటే హోమ్ మంత్రి శాఖను సైతం నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి మాత్రం ఊక దంపుడు మాటలతో ప్రజల్నిమభ్యపెడుతున్నారన్నారు.రాష్ట్రంలో ఉన్న యాచకులకు ప్రభుత్వ పరంగా రక్షణ కల్పించాల ని,నిందితులను కఠినశీగా శిక్షించాలనీ డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తు వారి అభ్యాసన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.శుక్రవారం జిల్లాలోని కాసిపేట మండలంలో పర్యటించి పలు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను పరిశీలించారు.మల్కేపల్లి ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులు,వంటశాల,విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను పరిశీలించి బోధన,తరగతుల నిర్వహణ,వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థుల అభ్యాసన స్థాయికి అనుగుణంగా బోధన అందించాలని,వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని,విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన,పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మండలంలోని సోనాపూర్ గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ విచారణలను పరిశీలించి ప్రక్రియకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని అధికారులకు సూచించారు.అనంతరం గ్రామంలో బెల్లంపల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో నాబార్డ్,సెంటర్ ఫర్ సస్టైనబుల్ అగ్రికల్చర్ సహకారంతో నిర్వహిస్తున్న పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడం,అగ్రో ఫారెస్ట్రీ ప్రాజెక్టులో భాగంగా కోలాం గిరిజన కుటుంబాలకు మామిడి,ఉసిరి,పనస,జామ,బొప్పాయి తదితర పండ్ల మొక్కలను ఉచితంగా అందజేశారు.ప్రతి కుటుంబం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని,మొక్కలను పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు కుటుంబాలకు పౌష్టికాహారం,భవిష్యత్తులో అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంటుందని తెలిపారు.గ్రామస్థులతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షించి పనులు వేగవంతం చేయాలని,గిరిజన ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి అనిత,తహసీల్దార్ సునీల్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్,మండల పంచాయతీ అధికారి సఫ్దర్ అలీ,మండల విద్యాధికారి,ఎఫ్‌పిసి ఛైర్మన్ ఎంబడి కిషన్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్,సర్పంచ్‌లు,ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నైవేద్య సమర్పణకు తరలివచ్చిన మెస్రం వంశీయులు...



ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, ఆగస్టు 28(లోకల్ గైడ్): ఆదివాసి గిరిజనుల ఆరాధ్య దేవుడు నాగోబా(చీఘస్రశీఋ)కు ఆదివాసులకు ఖరీఫ్ సీజన్లో చేతికి వచ్చిన కొత్త పంటల నైవేద్యమును నాగోబా దేవుడికి సమర్పించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో(ూూంఱశ్రీఋఝం ఱఅర్‌తీఅష్) పాటు పక్క రాష్ట్రమైన మహారాష్ట్రలో వ్యవసాయం చేస్తున్న మెస్రం వంశీయులు ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన పెసర, మినుము, మొక్కజొన్న, సజ్జలు, రాగులను పంట చేను నుండి తీసుకొని శుక్రవారం నాగోబా ఆలయానికి చేరుకున్నారు. నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావు ఆధ్వర్యంలో నాగోబా దేవుడి పూజారులు మెస్రం హన్మంతరావు, మెస్రం కోసే రావు, పర్ధన్ మెస్రం దాదేరావు, మెస్రం తిరుపతి లకు కొత్త పంటలను అందించారు.రైతుల నుండి కొత్త పంటలు తీసుకున్న మెస్రం వంశం పెద్దలు నాగోబా దేవుడికి నైవేద్యం వండి మోదుగు ఆకులలో దేవుడికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్రావు మాట్లాడుతూ.. ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయంగా వందల ఏళ్ల నుండి వస్తున్న ఈ సాంప్రదాయాన్ని రాబోయే తరానికి అందించేందుకు ప్రతి ఏటా ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటల్లో ముందుగా చేతికి వచ్చే పంటలను కుల దేవతకు సమర్పించి మొక్కలు తీర్చుకుంటామన్నారు. ఖరీఫ్ సీజన్లో సాగుచేసిన పంటలలో చేతికి వచ్చిన పంటలను నాగోపకు సమర్పించిన తర్వాతే తాము తింటామని, అప్పటివరకు వాటిని తినమని అన్నారు. నాగోబా దేవుడిని పూజించే మెస్రం వంశీయులు ఎంత దూరంగా ఉన్నా ఈ పూజలకు తప్పనిసరిగా హాజరై దేవుడికి మొక్కుకుంటారని ఆలయ పీఠాధిపతి తెలిపారు. పెద్దలతో పాటు నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం ఆనందరావు, సర్పంచ్ మెస్రం తుకారం, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మెస్రం నాగనాథ్ ల తో పాటు ఉమ్మడి జిల్లాలోని వివిధ మండలాలతో పాటు మహారాష్ట్రలోని చంద్రపూర్, యూత్ మాల్, తదితర జిల్లా ప్రాంతంలోని మెస్రం వంశీయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెట్టుకు రాఖీ కట్టి అనుబంధాన్ని చాటిన బీట్ అధికారిణి



ఆదిలాబాద్ జిల్లా జన్నారం, లోకల్ గైడ్ ఆగస్టు 28: రాఖీ పౌర్ణమి సందర్భంగా అడవిలోని ఓ పెద్ద టేకు చెట్టుకు ఫారెస్ట్ బీట్ అధికారిణి రాఖీ కట్టి చెట్లతో తమకున్న అనుబంధాన్ని చాటుకున్నారు. కవ్వాల టైగర్ రిజర్వ్ పరిధిలోని జన్నారం అటవీ డివిజన్ చింతగూడ బీట్‌లో ఉన్న పెద్ద టేకు చెట్టుకు బీట్ అధికారిణి మంగ శుక్రవారం మధ్యాహ్నం రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాఖీ పండుగ రోజున చెట్టుకు రాఖీ కట్టడం సంతోషంగా ఉందన్నారు. చెట్లను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రకృతితో మానవులకు ఉన్న అనుబంధాన్ని చాటేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జన్నారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బాబా ఖాదర్ వలీ, చింతగూడ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లిలో ఘనంగా 'కోలర్స్ హెల్త్‌కేర్' నూతన శాఖ ప్రారంభం

బరువు తగ్గింపు, చర్మం--జుట్టు సంరక్షణకు ప్రపంచస్థాయి పరిష్కారాలు

ప్రత్యేక అతిథిగా సినీ నటి నిధి అగర్వాల్




హైదరాబాద్, ఆగస్టు 28 (లోకల్ గైడ్ ప్రతినిధి)ఆరోగ్యం, వెల్‌నెస్ రంగంలో రెండు దశాబ్దాలకు పైగా విశ్వసనీయ సేవలు అందిస్తున్న కోలర్స్ హెల్త్‌కేర్ తమ నూతన శాఖను కొంపల్లిలో శుక్రవారం ఘనంగా ప్రారంభించింది. 'కోలర్స్ 2.0' పేరుతో ఏర్పాటు చేసిన ఈ నూతన కేంద్రం ద్వారా బరువు తగ్గింపు, చర్మం, జుట్టు సంరక్షణకు ఆధునిక సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు.నూతన శాఖ ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీ నటి నిధి అగర్వాల్ ప్రత్యేక అతిథిగా హాజరై కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన భాగమని పేర్కొన్నారు. ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు.సమగ్ర ఆరోగ్య సంరక్షణపై దృష్టి2004 నుంచి ఆరోగ్య సంరక్షణ రంగంలో సేవలందిస్తున్న కోలర్స్ హెల్త్‌కేర్, బరువు నిర్వహణతో పాటు చర్మం, జుట్టు సంరక్షణకు ప్రత్యేక పరిష్కారాలను అందిస్తోంది. వ్యక్తుల ఆరోగ్య పరిస్థితులు, జీవనశైలి, అవసరాలను పరిగణనలోకి తీసుకుని తగిన మార్గదర్శకత్వం అందించడంపై సంస్థ దృష్టి సారిస్తోంది.బరువు తగ్గింపు ప్రక్రియలో కేవలం తాత్కాలిక ఫలితాలకే పరిమితం కాకుండా, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, చురుకైన జీవక్రియ, ఆరోగ్యకరమైన బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) సాధనతో పాటు దీర్ఘకాలిక జీవనశైలిలో మార్పులు తీసుకురావడమే తమ లక్ష్యమని సంస్థ ప్రతినిధులు తెలిపారు.శాస్త్రీయ విధానంలో బరువు నిర్వహణబరువు నిర్వహణలో సరైన రోగ నిర్ధారణ కీలకమని కోలర్స్ హెల్త్‌కేర్ ప్రతినిధులు పేర్కొన్నారు. వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను అంచనా వేసిన అనంతరం సమర్థవంతమైన బరువు నిర్వహణ పరిష్కారాలను సూచించే విధానాన్ని అనుసరిస్తున్నట్లు తెలిపారు.ఆరోగ్యకరమైన బరువు అనేది ప్రతి ఒక్కరికీ ఒకే విధంగా ఉండదని, వ్యక్తిగత శరీర నిర్మాణం, జీవనశైలికి అనుగుణంగా ఆరోగ్యకరమైన లక్ష్యాలను నిర్ధారించుకోవడం అవసరమని వివరించారు.చర్మం, జుట్టు సంరక్షణకు ప్రత్యేక సేవలుబరువు తగ్గింపు సేవలతో పాటు చర్మం, జుట్టు సంరక్షణకు సంబంధించిన వివిధ సేవలను కూడా కొంపల్లి శాఖలో అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆధునిక జీవనశైలి కారణంగా పెరుగుతున్న చర్మం, జుట్టు సంబంధిత సమస్యలకు తగిన పరిష్కారాలను అందించేందుకు నిపుణుల మార్గదర్శకత్వంతో సేవలు అందిస్తున్నట్లు సంస్థ తెలిపింది.కొంపల్లి పరిసర ప్రాంతాల ప్రజలకు ఆధునిక వెల్‌నెస్, బరువు నిర్వహణ, చర్మం--జుట్టు సంరక్షణ సేవలను మరింత చేరువ చేయడమే నూతన శాఖ ఏర్పాటు ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోలర్స్ హెల్త్‌కేర్ ప్రతినిధులు, సిబ్బంది, స్థానిక ప్రముఖులు, అభిమానులు, వినియోగదారులు పాల్గొని నూతన శాఖకు శుభాకాంక్షలు తెలిపారు.

## బస్సులు తక్కువ ప్రయాణికులు ఎక్కువ.




ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్,ఆగస్టు28,(లోకల్ గైడ్): రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం(మీఘఋశ్రీఋఎంష్ట్రఎఱ ూఎష్ట్రవఎవ) అమలు చేయడంతో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించినందుకు శుక్రవారం రాఖీ పండుగ పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఆర్టీసీ బస్టాండ్(ఖఅశీశీతీ =ఱ దీబం ఈఋఅఎ) ప్రయాణికులతో కి క్కిరిసిపోయింది. తెలంగాణరోడ్డు రవాణా సంస్థ వారు బస్సుల సంఖ్య పెంచకపోవడంతో ప్రయాణికుల సంఖ్య ఎక్కువ పెరగడంతో బస్సులు సరిపోక బస్సులలో కిక్కిరిసి నిలబడి ఇబ్బందులు పడుతూ ప్రజలు ప్రయాణం చేస్తున్నారు. శుక్రవారం రాఖీ పండుగ సందర్భంగా అక్క చెల్లెలు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టడానికి వారి వారి గ్రామాలు వెళ్లడానికి ఉట్నూర్ బస్టాండు కు అధిక సంఖ్యలో రావడంతో బస్టాండ్ కిటకిటలాడింది. మహిళా ప్రయాణికులు ఎక్కువ ఉండడం బస్సులు తక్కువ వల్ల సమయానికి బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు బస్టాండ్లో గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది . ప్రతి బస్సు లో అధిక సంఖ్యలో ప్రయాణికులు ఎక్కడంతో బస్సులు కిట కిటలడాయి. ఆర్టీసీ అధికారులు రాఖీ పౌర్ణమి రోజు ప్రత్యేక బస్సులు నడుపుతామని ప్రకటించిన, ఉట్నూర్ బస్టాండ్ లో ప్రత్యేక బస్సులు నడిపక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతూ బస్సు ప్రయాణాలు కొనసాగించారు. ఉట్నూర్ కేంద్రం నుండి ఆసిఫాబాద్, మంచిర్యాల్, అదిలాబాద్, నిర్మల్ జిల్లా కేంద్రాలతో పాటు పక్కనున్న మహారాష్ట్రకు ఈ ప్రాంతం నుండి మహిళలు తమ సోదరులకు రాఖీ కట్టేందుకు బస్సుల కోసం వేచి చూడవలసిన పరిస్థితి ఏర్పడింది.రాఖీ పండుగ కాకుండా వేరే రోజుల్లో కూడా చాలా బస్సులు అధిక ప్రయాణికులతో బస్సులను నడిపిస్తున్నారు.ఎక్కువ సంఖ్యలో బస్సులో ప్రయాణించడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడడంతో పాటు బస్సులు చెడిపోతున్న ఆర్టీసీ అధికారులు మాత్రం బస్సుల సంఖ్య పెంచడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. పురుషులు టికెట్ పెట్టి కిలోమీటర్ల కొలది బస్సులో నిల్చోని ప్రయాణం చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు ఎక్కువ ప్రాంతం ప్రయాణం చేసే ప్రాంతాలకు బస్సుల సంఖ్య పెంచాలని ప్రజలు కోరుతున్నారు. ఇలా ఇబ్బందులు పడుతూ ఎన్నాళ్లు ప్రయాణం చేయాలని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఆర్టీసీ అధికారులు ఇకనైనా బస్సుల సంఖ్య పెంచి ఇబ్బందులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత మహిళ ప్రయాణికుల సంఖ్య రోజుకు పెరగడంతో పురుషులు డబ్బులు పెట్టి టికెట్లు తీసుకొని ఇబ్బందులు పడుతూ ప్రయాణం చేయాల్సి వస్తుందని వారు పేర్కొంటున్నారు.

## ప్రజలకు నిరంతరాయంగా త్రాగునీటిని అందించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజలకు త్రాగునీటి ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని చెన్నూరు పట్టణంలో అమృత్ 2.0పథకం క్రింద కొనసాగుతున్న నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ప్రజలకు ప్రతినిత్యం నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంక్ నిర్మాణం,పైప్ లైన్ల పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.మండల కేంద్రంలో కొనసాగుతున్న100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ,ఆసుపత్రిలోని పనులను పరిశీలించి వేగవంతం చేయాలని తెలిపారు.మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదుల పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.తరగతి గదులు,వంటశాలను పరిశీలించి వంట సిబ్బంది ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని,విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని,తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అదేవిదంగా మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ మల్లికార్జున్,మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ,రీ సర్వే నిర్వహణ తీరును పరిశీలించారు.ఎస్ఐఆర్ నోటీసుల జారీ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని,బూత్ స్థాయి అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.భూముల రీ సర్వేలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ,అటవీ భూములు,గ్రామాల హద్దుల నిర్ధారణ సమర్థవంతంగా చేపట్టాలని,రెవెన్యూ రికార్డులను సక్రమంగా సిద్ధం చేసి అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు.భూ భారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం కోటపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ రాఘవేంద్ర,మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి ఎస్ఐఆర్,భూముల రీ సర్వే ప్రక్రియ నిర్వహణపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని,భూముల రీ సర్వే నిర్వహణలో అధికారులు నిబంధనలకు లోబడి విధులు ది నిర్వహించాలని,సర్వే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## మున్సిపల్ కార్యాలయంలో రాఖీ పండుగ వేడుకలు.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు,మున్సిపల్ అధికారులు,కార్మికుల మధ్య సోదరభావాన్ని చాటేలా నిర్వహించిన రక్షా బంధన్ వేడుకల్లో బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి హాజరై కమీషనర్ తన్నీరు రమేష్, సిబ్బందికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ నివాసంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు.అదేవిధంగా 29వ వార్డు కౌన్సిలర్ పున్నం చంద్రు పుట్టినరోజు సందర్భంగా పాత బస్టాండ్ ఏరియాలో కేక్ కట్ చేయించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నీటిపీజీపరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎల్ ఎస్ ఎస్అమలు

**పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



ఖమ్మం: ఆగస్టు,28: లోకల్ గైడ్: లోకల్ గైడ్:ఆగస్టు 30(ఆదివారం)వ తేదిన ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నిర్వహించే నీటి పీజీ -2026 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు సెక్షన్ 163 దీఎనూ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మునివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# భక్తిశ్రద్ధలతో 40వ నూలు పూర్ణిమ గాయత్రీ యజ్ఞోపవీత ధారణ





లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 28:రంగారెడ్డి జిల్లాఆమనగల్లు పట్టణ కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవస్థానంలో శుక్రవారం 40వ నూలు పూర్ణిమ గాయత్రీ యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ భక్త మార్కండేయ దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.నూలు పూర్ణిమ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, గాయత్రీ మంత్ర జపం, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించి భక్తులకు యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని చేపట్టారు. గాయత్రీ మంత్రం ఆధ్యాత్మిక చైతన్యానికి, జ్ఞానానికి ప్రతీకగా భావిస్తారని, యజ్ఞోపవీత ధారణ సంప్రదాయం మన సంస్కృతి, ఆచారాలను తరతరాలకు అందించడంలో ముఖ్యమైనదని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో 500కు పైగా మార్కులు సాధించిన పద్మశాలి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి వారి ప్రతిభను అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యలో మరింతగా రాణించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.భక్తి, ఆధ్యాత్మికతతో పాటు విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.చైర్మన్‌కు ఘన సన్మానంకార్యక్రమానికి ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్ పత్య నాయక్‌ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూలు పూర్ణిమ వేడుకలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను, సమాజంలో ఐక్యతను పెంపొందించేలా నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.కార్యక్రమంలో గాజుల సత్యరాములు, అవ్వారి శివలింగం, అప్పం శ్రీను, ఎంగలి రఘు, దోర్నాల ఈశ్వరయ్య, చిలువేరు వాసు, తిరుపతయ్య, యాదగిరి, శ్రీను, రవీందర్, శ్రీధర్, మహేష్, దినేష్, రవి, నరేష్, పెద్దయ్య, శివలింగం తదితరులు పాల్గొన్నారు.ఇది పత్రికలో ప్రచురణకు అనుకూలంగా, గాయత్రీ--నూలు పూర్ణిమ ఆధ్యాత్మిక ప్రాధాన్యతతో పాటు విద్యార్థుల సన్మానాన్ని హైలైట్ చేసే విధంగా రూపొందించాను.

## ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల ఎంపికకు కృష్ణ నాయక్‌కు కీలక బాధ్యతలు

**మూడు జిల్లాల ఇన్‌చార్జిగా నియామకం.. అభినందనలు వెల్లువ**



లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 28:తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల ఎంపిక ప్రక్రియలో భాగంగా రంగారెడ్డి జిల్లాఆమనగల్లు ప్రాంతానికి చెందిన కృష్ణ నాయక్ కు కీలక బాధ్యతలు అప్పగించారు. సంగారెడ్డి, మెదక్, గద్వాల్ జిల్లాల ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల ఎంపిక ప్రక్రియకు ఆయనను ఇన్‌చార్జి గా నియమించారు.జిల్లా అధ్యక్షుల ఎంపిక ప్రక్రియను సమన్వయం చేస్తూ పార్టీ అధిష్ఠానం సూచనల మేరకు ఆయా జిల్లాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుని ఎంపిక ప్రక్రియను ముందుకు తీసుకెళ్లనున్నట్లు కృష్ణ నాయక్ తెలిపారు.తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్ రెడ్డిలకు కృష్ణ నాయక్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఆదివాసీ కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. జిల్లాల వారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు.కృష్ణ నాయక్ కు మూడు జిల్లాల ఇన్‌చార్జి గా బాధ్యతలు అప్పగించడంతో ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలిపారు. మరింత ఉన్నత స్థాయిలో పార్టీకి సేవలందించాలని ఆకాంక్షించారు.

## ఖమ్మంపాడు గ్రామంలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్ బట్ట అంజన బాబు

మధిర, ఆగస్టు,28: లోకల్ గైడ్:మధిర మండలం ఖమ్మంపాడు గ్రామంలో ఈరోజు నవ శకం అధ్యక్షులు మేకల రమేష్ గారి ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీ కార్యాలయం నందు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ బట్ట అంజన బాబు వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దొండపాటి ఉషారాణి గారు మరియు గ్రామ పెద్దలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడి ఎన్నికపై కీలక సమావేశం

లోకల్ గైడ్ ఆమనగల్లు, ఆగస్టు 28:రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియలో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలో శనివారం కీలక సమావేశం నిర్వహించనున్నారు. కర్ణాటక ఎమ్మెల్సీ, ఏఐసీసీ కార్యదర్శి పి.వి. మోహన్ ఎన్నికల పరిశీలకుడిగా నియోజకవర్గానికి విచ్చేయనున్నారు.ఈ సమావేశం ఆగస్టు 29న శనివారం ఉదయం 9:30 గంటలకు కడ్తాల మండల కేంద్రంలోని టోల్‌గేట్ సమీపంలోని ఎస్ఎల్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించనున్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కశిరెడ్డి నారాయణరెడ్డితో పాటు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్‌రావు తదితరులు పరిశీలకులుగా హాజరై సమావేశంలో పాల్గొననున్నారు.డీసీసీ నూతన అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించి పార్టీ శ్రేణుల అభిప్రాయాలను సేకరించడం, పార్టీ సంస్థాగత అంశాలపై చర్చించడం వంటి కార్యక్రమాలు సమావేశంలో కొనసాగనున్నట్లు నాయకులు తెలిపారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్ నాయకులు, మండల ఉపాధ్యక్షులు, మండల కమిటీ బీఎల్ఏలు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ మేరకు ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, ఆమనగల్లు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు అవ్వారి శివలింగం, ఆమనగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ శ్రేణులందరూ సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## పోచమ్మ గుడికి విరాళం అందజేత

## వెల్ జర్ల పోచమ్మ గుడికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ 51000 విరాళం



**( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో జరుగుతున్న పోచమ్మ దేవాలయ నిర్మాణ పనులకు ఈరోజు షాద్ నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ 50000 (యాబై ఒక్క వెయ్యి రూపాయలు )విరాళం అందించారు ఈ విరాళాన్ని స్థానిక సర్పంచ్ ఆర్ బాబు నాయక్, గ్రామ నాయకులు జాంగారి రవి, జాం గారి జంగయ్య కు అందజేశారు ఈసందర్భంగా ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ మాట్లాడుతూ వెల్ జర్ల గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ గుడి కి తన వంతుగా సహాయం చేసినట్లు తెలిపారు గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అండగా నిలుస్తూ ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు అలాగే ఈనెల 30 వ తేదీన జరిగే పోచమ్మ గుడి ప్రారంభోత్సవం కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తప్పకుండా వస్తా అని అన్నారు ఈ కార్యక్రమంలో వెల్ జర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్, గ్రామ నేతలు, జాంగారి జంగయ్య,జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు..**

## సమాజ రక్షకులకు 'గౌరవ రక్షా పత్రం'

## విద్యార్థులకు మంచి స్పర్శ--చెడు స్పర్శపై అవగాహన

**శ్రీ సరస్వతి విద్యా నికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు**



చర్ల, లోకల్ గైడ్ న్యూస్ :రక్షాబంధన్ పండుగను కేవలం అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు పరిమితం చేయకుండా.. సమాజంలో బాధ్యత, భద్రత, పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కల్పించేలా శ్రీ సరస్వతి విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థులు వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు. రక్షాబంధన్ వేడుకల్లో భాగంగా గురువారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు 'విత్తన రాఖీ తయారీ శిక్షణ కార్యక్రమం' నిర్వహించారు. ప్లాస్టిక్ రాఖీలకు బదులుగా విత్తనాలతో విద్యార్థులు స్వహస్తాలతో రాఖీలను తయారు చేసి పర్యావరణ పరిరక్షణపై తమ స్పృహను చాటుకున్నారు. రాఖీ కట్టిన అనంతరం కానుకగా అందించే కృతజ్ఞత పత్రాలు, గౌరవ పత్రాలు తయారు చేసే విధానాన్ని కూడా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. మగపిల్లల పెంపకంలోనూ మార్పు రావాలి సమాజంలో బాలికల భద్రతతో పాటు బాలుర పెంపకంలోనూ తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరాన్ని తెలియజేస్తూ విద్యార్థులతో సామాజిక చైతన్య ర్యాలీ నిర్వహించారు. "మగపిల్లల పెంపకంలో మార్పు తెద్దాం -- సమాజంలో భద్రతను పెంచుదాం","ఆడపిల్లలతో పాటు అబ్బాయిల నడవడికపై తల్లిదండ్రులు నిఘా ఉంచాలి" అనే నినాదాలతో విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీ అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి స్పర్శ--చెడు స్పర్శ, బాలల రక్షణ, వ్యక్తిగత భద్రత, ఆత్మరక్షణ అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసులకు రాఖీలు.. 'గౌరవ రక్షా పత్రం' అందజేత అనంతరం విద్యార్థులు స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రాత్రింబవళ్లు సమాజ రక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి రాఖీలు కట్టి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు 'గౌరవ రక్షా పత్రం' అందజేశారు. ఎటువంటి రాజకీయ సిఫార్సులు, ఒత్తిళ్లకు లోబడకుండా సమాజంలో బాలికలకు న్యాయం చేయాలని, పోలీసులపై తమకు పూర్తి నమ్మకం ఉందని విద్యార్థులు ఆ పత్రం ద్వారా పోలీసులను కోరారు. సోదరీమణులకు గౌరవం.. విద్యార్థుల ప్రతిజ్ఞ కార్యక్రమాల అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల మధ్య రాఖీ వేడుకలను ఘనంగా నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. విద్యార్థినులు ఎంతో చక్కగా స్వహస్తాలతో విత్తన రాఖీలను తయారు చేయడం పట్ల పాఠశాల డైరెక్టర్ లిఖిత హర్షం వ్యక్తం చేశారు. రాఖీ కట్టించుకున్న విద్యార్థులు తమ తోటి సోదరీమణులకు కృతజ్ఞత పత్రం, గౌరవ పత్రం కానుకగా అందించి, ప్రతి ఆడపిల్లను గౌరవిస్తామని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులను కేవలం మార్కుల సాధనకే పరిమితం చేయకుండా, సమాజ బాధ్యత కలిగిన ఉత్తమ పౌరులుగా, దేశభక్తులుగా తీర్చిదిద్దడమే శ్రీ సరస్వతి విద్యా నికేతన్ పాఠశాల సంకల్పం అని డైరెక్టర్ లిఖిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల విజయవంతానికి ఉపాధ్యాయులు రాజేశ్వరి, అరుణ, శ్రావణి, పూజ, ప్రమీల, శ్రీదేవి, శైలజ, రమేష్ తదితరులు ఎంతో కృషి చేశారని ఆమె అభినందించారు.

## చెక్కపల్లి లో రెండు రోజులు నుంచి మంచి నీళ్ల సమస్య

**తాగడానికి కూడా నీళ్లు లేక అలమటిస్తున్న ప్రజలు**

ముసునూరు మండల పరిధిలో గల చెక్కపల్లి గ్రామంలో విద్యుత్ కొత్త స్థంభాలు ఎత్తుతున్నారు. వీటి వల్ల మంచి నీటి సమస్య ఏర్పడింది.పూర్తి వివరాలు లోకి వెళ్తే విద్యుత్ స్థంబాలుకి గోతులు తీసే క్రమంలో పంచాయతీ పైపు లైను దెబ్బతిన్ది విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వల్ల రెండు రోజులు నుంచి పశువులు తాగడానికి, మనుషులు తాగడానికి వాడుకోవడానికి నీళ్లు లేక అలమటిస్తున్నారు. తాగడానికి మంచి నీళ్లు లేక వాడుకోవడానికి నీళ్లు లేక మినరల్ వాటర్ కొనుక్కొని వాడుకునే పరిస్థితి వచ్చిందిఅని, కనీసం వాటర్ ట్యాంక్ తో నీళ్లు తెచ్చుకుందామంటే కూడా వాటర్ ట్యాంక్ లు కూడా అందుబాటులో లేవని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి త్వరితగతిన సమస్యను పరిష్కరించవలసిందిగా, అలాగే మంచినీళ్లు యథావిధిగా వచ్చే విధంగా చూడవలసినది గా ప్రజలు వేడుకుంటున్నారు."

## ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సేవ స్ఫూర్తి తో ఎలమర్తి రామ కోటేశ్వరరావు 100 ఎల్ఈడి వీధి

ద్వారక తిరుమల మండలం ఎం నాగులపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు యలమర్తి రామకోటేశ్వరరావు (రాంపండు) ముందుకు వచ్చి గ్రామ పంచాయతీ కి 50వేల రూపాయలు విలువ కలిగిన. 100 ఎల్ ఈ డి వీధి దీపాలు రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ చేతుల మీదుగాలి గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ కు అందజేశారు ఈ సందర్భంగా లంకా సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చేస్తున్న సేవకు మనం కూడా మన గ్రామానికి ఎంతో కొంత సేవ చెయ్యాలని,ముందుకు వచ్చి గ్రామ పంచాయతీ కి వీధి ఎల్ఈడి దీపాలు అందజేసిన దాత రాంపండు కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు, నియోజకవర్గ అభివృద్ధి, ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు కి మనందరం సంపూర్ణ మద్దతు తెలియజేయాలని, ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ

# సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలి: నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

---నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయం.

--- రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ విమోచన చరిత్రను విస్మరించడం తగదు.

--- బీజేపీ నాయకులు నెల్లి శ్రీ వర్దన్ రెడ్డి డిమాండ్.



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్ట్ 28:సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కీలకమైన రోజని, నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన ఈ చారిత్రక దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ అధ్యక్షతన జరిగిన జిల్లా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి వ మీడియా తో మాట్లాడారు.1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కాలేదని, నిజాం పాలకుడు హైదరాబాద్‌ను స్వతంత్రంగా ఉంచాలని ప్రయత్నించారని తెలిపారు. నిజాం నిరంకుశ పాలనకు తోడుగా రజాకార్ల దమనకాండ కొనసాగడంతో తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. నిజాం పాలనలో ప్రజలపై సాగిన నిరంకుశత్వం, రజాకార్ల దాడులు, హింసకు వ్యతిరేకంగా తెలంగాణలోని అనేక ప్రాంతాల్లో ప్రజలు తిరుగుబాటు చేశారన్నారు. వీరబైరాన్‌పల్లి, పరకాల, భైరాన్‌పల్లి పరిసర ప్రాంతాలు, జనగామ, నల్గొండ, వరంగల్, మహబూబ్‌నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజలు రజాకార్ల దమనకాండను ఎదుర్కొంటూ ధైర్యంగా ఆనాడు నిలబడ్డారన్నారు. గ్రామాలను రక్షించుకోవడానికి ప్రజలు స్వయంగా సంఘటితమై పోరాటం చేశారని, అనేక మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. ఈ పోరాటంలో మహిళలు, రైతులు, యువకులు, సామాన్య ప్రజలు సైతం ధైర్యంగా పాల్గొన్నార న్నారు.

**--వీరబైరాన్‌పల్లి అమరవీరుల త్యాగం చిరస్మరణీయం..**

1947 ఆగస్టు 27న రజాకారుల దాడిలో వీరబైరాన్‌పల్లిలో 118 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి నిదర్శనమ న్నారు. రజాకారుల దమనకాండను ఎదుర్కొంటూ వీరబైరాన్‌పల్లి ప్రజలు చూపిన ధైర్యం, త్యాగం తెలంగాణ విమోచన పోరాట చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు. అయితే తెలంగాణ విమోచన పోరాటాన్ని కేవలం ఒక గ్రామం లేదా ఒక ఘటనకు పరిమితం చేయకుండా, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సాగించిన పోరాటాన్ని సమగ్రంగా భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.పరకాల అమరవీరుల త్యాగం కూడా చరిత్రలో భాగమేనన్నారు. తెలంగాణ విమోచన పోరాటంలో రైతులు, కూలీలు, విద్యార్థులు, యువత, మహిళలు, సామాన్య ప్రజలు కీలక పాత్ర పోషించారన్నారు. నిజాం పాలనలోని నిరంకుశ విధానాలు, వెట్టిచాకిరీ, భూస్వామ్య దోపిడీ, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించారని అన్నారు. ఈ పోరాటం కేవలం రాజకీయ అధికార మార్పు కోసం జరిగినది కాదని, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, గౌరవప్రదమైన జీవనం కోసం తెలంగాణ ప్రజలు సాగించిన మహా పోరాటమని పేర్కొన్నారు.సర్దార్ పటేల్ నాయకత్వంలో పోలీస్ యాక్షన్‌హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడంలో అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నాయకత్వం కీలకమన్నారు.ఎంఐఎం ఒత్తిడికి తలొగ్గి, ఓట్ల రాజకీయాల కోసం తెలంగాణ విమోచన పోరాట చరిత్రను పక్కన పెట్టడం తెలంగాణ ప్రజలను అవమానించడమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి డిమాండ్ ఈ సమావేశం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుడ్డన్న, శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు, కోశాధికారి కుమారస్వామి, సీనియర్ నాయకులు సీతారాములు, రాఘవేందర్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాసులు, యువ మోర్చా అధ్యక్షులు నల్లవత్తుల అరవింద్, ఎస్సీ మోర్చా గంధం ప్రవీణ్, పెబ్బేర్ పట్టణ అధ్యక్షులు క్రాంతి కుమార్, యువ మోర్చా ఉపాధ్యక్షులు చింతకాయల శివ, యువ మోర్చా నాయకులు నవీన్ చందు, వెంకటేష్ నాయక్, చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత సురక్షిత తాగునీటిపై గ్రామస్తులకు అవగాహన




చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :మండలంలోని సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆర్. కొత్తగూడెం గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ సందీప్ ఆదేశాల మేరకు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. శిబిరంలో 55 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, సాధారణ వ్యాధులకు సంబంధించిన మందులను ఉచితంగా అందించారు. జలుబు, దగ్గు, దురద వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన మందులను అందజేశారు. గ్రామంలో ప్రస్తుతం జ్వరాల కేసులు లేవని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎల్లప్పుడూ పరిశుభ్రమైన నీటిని వినియోగించాలని అవగాహన కల్పించారు. ముఖ్యంగా నీటిని కాచి, చల్లార్చిన తర్వాత మాత్రమే తాగాలని, భోజనం ముందు, తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని వైద్య సిబ్బంది సూచించారు. పరిసరాల్లో అపరిశుభ్రత లేకుండా చూసుకోవడం ద్వారా అనేక రకాల వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో బహుళ ప్రయోజన ఆరోగ్య సహాయకురాలు పి. పార్వతి, ఆరోగ్య పర్యవేక్షకురాలు కె. తిరుపతమ్మ, సహాయక నర్సు మరియు ప్రసూతి సేవల సిబ్బంది ఎన్. ముత్తమ్మ, ఆశా కార్యకర్త ఈశ్వరమ్మతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొనసాగుతున లయన్స్ క్లబ్ 'అన్న దానం'




నారాయణపేట, ఆగస్టు వ 28 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా శు క్రవారం 59వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలోకొనసాగింది.నారాయణపేట పట్టణానికి చెందిన తనతండ్రి లోమి టి అర్జున్ రావు స్మారకార్థం కుమారుడు నరేష్ అన్నదా నాన్ని స్పాన్సర్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు.స్వామి వివేకానంద పార్క్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లైన్స్ క్లబ్ అధ్యక్షు డు రవికుమార్ గౌడ్ మాట్లా డుతూ సమా జంలో అవసరమైన వారికి అండగా నిలవడం, సామాజిక బాధ్యతగా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలిపారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, డాక్టర్ సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో అనుబంధాలు పెంపొందాలి

### ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



నారాయణపేట ఆగస్టు 28:రక్షా బంధన్ స్ఫూర్తితో సమాజంలో అనుబంధాలు పెంపొందాలని నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు.శుక్రవారంరాఖీ పండగ సందర్భంగా హైదరాబాద్ లోని నివా సంలో తమ్ముడు, పిసిసి సభ్యుడు చిట్టెం అభిజయ్ రెడ్డి కి రాఖీ కట్టి ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి రక్షా బంధన్ నిర్వహించుకు న్నారు.ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా మార్కండేయ స్వామి పల్లకి సేవ



నారాయణపేట ఆగస్టు 28:నారాయణపేట పట్టణంలో ని సుభాష్ రోడ్డు లో వెలిసి న భక్త మార్కండేశ్వర స్వామి దేవాలయంలో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి పురస్కరించు కొని స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషే కం, బిల్వార్చన, పుష్పార్చా న విశేష పూజలు చేపట్టా రు. మహా మంగళహారతి నిర్వహించి నైవేద్యం సమర్పించారు. అనంతరం యజ్ఞం, యజ్ఞోపవితా దారణ నిర్వహించారు. సాయంత్రం సుభాష్ రోడ్ లోని భక్త మార్కండేయ స్వామి వారి పల్లకి సేవ భక్తులు, భక్తి భజన సంకీ ర్తనలు ఆలపిస్తూ పట్టణ పురవీధుల మీదుగా సెంట ర్ చౌక్, సరప్ బజార్ గుండా మీదగా ఊరేగింపు గా చేపడుతూ పరిమళా పురంలోని శ్రీ అనంతశ యన ఆలయం వరకు పల్లకి సేవా అత్యంత వైభ వంగా నిర్వహించారు.అనంతశయన స్వామి వారికి ప్రత్యేక పూజలు చేపట్టి అనంతరం అదే మార్గంలో భక్త మార్కండే య స్వామి దేవాలయం చేరుకున్నారు.అంతకుముందు ఆలయంలో పద్మశాలి కుల సభ్యులకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ క్యాతన్ రఘునాథ్, కార్యదర్శి తిలక్, ఉపాధ్యక్షులు సబరి శ్రీనివాస్, తాటి కృష్ణ, కోశాధికారి కర్లీ నరసిం హులు, కర్లీ రాజశేఖర్, సభ్యులు, భజన మండలి సభ్యులు, మహిళలు యువకులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం.
## రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్.




రాజేంద్రనగర్, ఆగస్టు 28 లోకల్ గైడ్ : అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మైలార్దేవ్ పల్లి డివిజన్ లోని లక్ష్మిగూడలో అర్హులైన పేదలకు లక్కీ డ్రా పద్దతి ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా పలువురు పేదలకు లక్కీ డ్రా లో చీటీలు ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇళ్లను అందజేస్తుందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అన్ని వర్గాల



కేటగిరి చెందిన 480 మందికి ఇండ్లను కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... పేద ప్రజల సంక్షేమ కృషికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లను అన్ని వర్గాల ప్రజలకు అందజేస్తుందని ఆయన తెలిపారు. సమస్య ఏమైనా ఉంటే దగ్గరుండి సమస్యకు పరిష్కారం చూపుతానని ఆయన బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనుంజయ్, సరికొండ వెంకటేష్, ప్రేమ్ గౌడ్ ఎల్లప్ప లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టీవీ 9 కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ :భద్రాచలం--చర్ల రహదారిలో టీవీ9 రిపోర్టర్ శ్రీ అనిల్ రెడ్డి సతీమణి సరళ మృతి చెందగా, ఆమె పార్థివదేహానికి భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సరళ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, 12వ వార్డు సభ్యుడు కారం దుర్గారావు, 13వ వార్డు సభ్యుడు తాటి ఉదయ్, పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, మహ్మద్ జిందా, కేతినేని లలిత, యువజన నాయకులు గాడి విజయ్, మాచినేని భాను, వేముల అనిల్, కుందవరపు శ్యామ్ తదితరులు హాజరై కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సరళ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము.

## గణేష్ నవరాత్రుల,
## నిమజ్జోత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

### నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి.లక్ష్మారెడ్డి



గండిపేట, ఆగస్టు28 (లోకల్ గైడ్): సెప్టెంబర్ 14 న ప్రారంభమయ్యే వినాయక చవితి, గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జి.లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్రవారం. నార్సింగి సర్కిల్ కార్పొరేషన్ కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలపై సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. సెప్టెంబర్ 14 నుంచి 11 రోజులపాటు నిర్వహించనున్న నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని అన్నారు.నెక్నాంపూర్ బేబీ పాండ్, సంజీవరెడ్డి పాండ్--మంచిరేవుల, కొత్త చెరువు--కోకాపేట్, జన్వాడ చెరువులిలి వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై చర్చించారు. నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా, సురక్షితంగా క్రమబద్ధంగా నిర్వహించేందుకు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధుల సూచనలు, అభిప్రాయాలను స్వీకరించారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ జి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ....ఉత్సవాల కావలసిన అన్ని ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించారు. రోడ్లు,వీధి దీపాలు, పారిశుద్ధ్యం లాంటి పనులు సక్రమంగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి ప్రతి వీధిలో వీధి దీపాలు వెలిగేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, ట్రాఫిక్ పోలీస్, లా అండ్ ఆర్డర్ పోలీస్, హైడ్ర ,నార్సింగి సర్కిల్‌కు చెందిన వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యకు ఏడాది పూర్తి:
## గణనీయంగా పెరిగిన విద్యార్థుల ప్రతిభ

### ఉపాధ్యాయులకు శిక్షణ, విద్యార్థులకు గణితం, సైన్స్‌లో ఉచిత డిజిటల్ అభ్యసన వనరులు - పాఠశాల విద్యాశాఖ, ఖాన్ అకాడమీ...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు28(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ లో గణితం, సైన్స్ విద్యను డిజిటల్ వనరులతో మరింత బలోపేతం చేసే దిశగా పాఠశాల విద్యాశాఖ, ఖాన్ అకాడమీ ఇండియా చేపట్టిన రాష్ట్రవ్యాప్త కార్యక్రమం తొలి ఏడాదిలోనే కీలక మైలురాయిని చేరుకుందని తెలిపారు. 2025--26 విద్యా సంవత్సరంలో 6 నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న 9 లక్షల మందికి పైగా విద్యార్థులకు ఉచిత డిజిటల్ అభ్యసన వనరులు అందుబాటులోకి వచ్చాయి అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమం జూన్ 2025 లో ప్రారంభమైందని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని దాదాపు 6 వేల పాఠశాలల్లో సుమారు 20 వేల మంది ఉపాధ్యాయులకు శిక్షణ అందించామని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ( కేజీబీవీ), మోడల్ స్కూళ్లు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, సొసైటీ పాఠశాలలు, ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు ఈ కార్యక్రమంలో భాగమయ్యాయి అన్నారు. రాష్ట్రంలోని మొత్తం పాఠశాలల్లో దాదాపు 75 శాతం వరకు కార్యక్రమం విస్తరించిందని తెలియజేశారు.విద్యార్థులు గణితం, సైన్స్‌లో క్రమం తప్పకుండా సాధన చేసేలా పాఠశాల విద్యాశాఖ వారపు ఆన్‌లైన్ అభ్యసన మార్గదర్శకాలను అమలు చేసింది అన్నారు. ఖాన్ అకాడమీ ఇండియా అందించిన కార్యక్రమ సమాచారం, డేటా ఆధారిత అంతర్దృష్టులు, కార్యాచరణ సూచనలు కార్యక్రమ పురోగతిని పర్యవేక్షించడంతోపాటు తదుపరి నిర్ణయాలకు ఉపయోగపడ్డాయి అని తెలిపారు.తొలి ఏడాదిలోనే 9 లక్షల మందికి పైగా విద్యార్థులకు చేరువ కావడం తెలంగాణలో నాణ్యమైన అభ్యసన అవకాశాలను విస్తరించడంలో ముఖ్యమైన ముందడుగు అని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ యోగితా రాణా, ఐఏఎస్ తెలిపారు. డిజిటల్ గణితం, సైన్స్ అభ్యసనను విద్యార్థుల రోజువారీ విద్యలో స్థిరమైన భాగంగా మార్చడమే తదుపరి లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ సి ఈ ఆర్ టి, ఖాన్ అకాడమీ ఇండియాతో కలిసి 200 మంది మాస్టర్ ట్రైనర్లను సిద్ధం చేసిందని తెలిపారు. వారు మండల వనరుల వ్యక్తులకు శిక్షణ ఇవ్వగా, వారు మండల స్థాయిలో గణితం, సైన్స్ ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు. ఈ క్యాస్కేడ్ శిక్షణ విధానం ద్వారా కార్యక్రమాన్ని పాఠశాల స్థాయికి విస్తరించారు.కె జి బి వి ల్లో నూ కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని అన్నారు. లక్ష మందికి పైగా విద్యార్థులు ఇందులో నమోదు కాగా, ఇది ఆయా పాఠశాలల విద్యార్థుల సంఖ్యలో దాదాపు 84 శాతంగా ఉంది అన్నారు. ముఖ్యంగా సైన్స్ అభ్యసనంపై విద్యార్థులు ఆసక్తి చూపడం గమనార్హం.ఖాన్ అకాడమీ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ స్వాతి వాసుదేవన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ నాయకత్వం, ఎస్ సి ఈ ఆర్ టి సహకారం, జిల్లా అధికారులు, పాఠశాలల నాయకులు, ఉపాధ్యాయుల కృషి వల్ల ఈ విజయాన్ని సాధించామని తెలిపారు.ప్రస్తుత విద్యా సంవత్సరంలో కార్యక్రమాన్ని మరింత విస్తరించడంతోపాటు విద్యార్థుల అభ్యసన నాణ్యత, క్రమబద్ధమైన వినియోగంపై దృష్టి సారించనున్నారు. జిల్లా నోడల్ అధికారులు వారపు పర్యవేక్షణ ద్వారా పాఠశాలలకు అవసరమైన సహకారం అందించనున్నారు.

## ఎమ్మెల్యే నాయినికి రాఖీ కట్టిన మహిళా నాయకురాళ్లు..



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు28(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, బాలసముద్రం రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మహిళా నాయకురాళ్లు, మహిళలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు



నాయిని రాజేందర్ రెడ్డి కి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రాఖీ కట్టిన ప్రతి ఆడపడుచుకు శుభాకాంక్షలు తెలియజేసి, పండుగ కానుకలను అందజేశారు. మహిళా నాయకురాళ్లతో ఆత్మీయంగా మాట్లాడి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా జిల్లా అధ్యక్షులు బంక సరళ, నాయకురాళ్లు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టిన..స్వర్ణ

### తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,ఆగస్టు28(లోకల్ గైడ్ న్యూస్):రాఖీ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ శు క్రవారం రోజున ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి రాఖీ కట్టి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ..అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ, మహిళలకు రక్షణ, గౌరవం కల్పించే గొప్ప సంప్రదాయం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి ద్వారా స్వయం సహాయక సంఘాలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం, అమ్మ ఆరోగ్యం ద్వారా ప్రతి మహిళకు ఉచిత ఆరోగ్య పరీక్షలు వంటి పథకాలతో మా ప్రభుత్వం మహిళా సాధికారతకు కట్టుబడి ఉందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆడబిడ్డలకు అన్నగా, వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షిస్తూ రాఖీ కట్టడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.

## మహిళపై అత్యాచారం కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

### రిమాండ్‌కు తరలింపు డీఎస్పీ మహేష్




నారాయణపేట ఆగస్టు 28:మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధి లో 53 ఏళ్ల మహిళపై జరిగిన అత్యాచారం కేసులో పోలీసులు వేగంగా దర్యాప్తు చేపట్టి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ మహేష్ తెలిపారు.ఈ ఘటనపై మక్తల్ పోలీస్ స్టేషన్లో డిఎస్పి మహేష్ పత్రిక సమావేశం ఏర్పాటు చేసి నిందితుని వివరాలు వెల్లడించారు. మహిళపై జరిగిన అత్యాచారం కేసులో మక్తల్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 342/2026, సెక్షన్ 70(1)బి ఎం ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యా ప్తు చేపట్టారు. ఘటన సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి బాధితురాలిని రక్షించి మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించారు. మహిళా ఎస్ఐ బాధితు రాలి వాంగ్మూలాన్ని నమో దు చేశారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు పోలీసులు దర్యాప్తు ను వేగవంతం చేసి నింది తులను గుర్తించి అదుపు లోకి తీసుకున్నారు. నింది తులైన వారు మక్తల్ కు చెందిన బోయ అరవింద్ (19), బోయ విజయ్ (19)లను అరెస్ట్ చేసి, కేసుకు సంబంధించిన తదుపరి చట్టపరమైన ప్రక్రియలో భాగంగా రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ మహేష్ తెలిపారు.కేసును త్వరగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేయ డంలో కృషి చేసిన మక్తల్ సీఐ రామ్లాల్, ఎస్సై రాజు తో పాటు పోలీస్ సిబ్బంది ని డీఎస్పీ మహేష్ అభినం దించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మహేష్ మాట్లాడు తూ మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకా రం కఠిన చర్యలు తీసుకుం టామని స్పష్టం చేశారు. మహిళల భద్రతకు నారా యణపేట జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. బాధితురాలికి అవసరమైన పోలీసు సహాయం అందిస్తా మని పేర్కొన్నారు.కేసులో తదుపరి దర్యాప్తు చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని డీఎస్పీ తెలిపారు.

## మియాపూర్‌లో ఘనంగా 'బర్గర్ హెవెన్' గ్రాండ్ ఓపెనింగ్

బిరక్షా బంధన్ సందర్భంగా ప్రత్యేక ప్రారంభోత్సవ ఆఫర్లు.. రూ.49 నుంచే బర్గర్లు

ప్రీమియం నాణ్యత, తాజా పదార్థాలతో తయారీ.. వెజ్, నాన్‌వెజ్ రుచుల సమాహారం




హైదరాబాద్ ఆగస్టు 28 (లోకల్ గైడ్ ప్రతినిధి)ప్రీమియం బర్గర్లు, క్రిస్పీ ఫ్రైస్, రిఫ్రెషింగ్ డ్రింక్స్‌తో ఫుడ్ లవర్స్‌ను ఆకట్టుకుంటున్న బర్గర్ హెవెన్ తన నూతన ఔట్‌లెట్‌ను హైదరాబాద్‌లోని మియాపూర్ ఎక్స్ రోడ్‌లో శుక్రవారం ఘనంగా ప్రారంభించింది. రక్షా బంధన్ సందర్భంగా నిర్వహించిన ఈ గ్రాండ్ ఓపెనింగ్‌కు ఆహార ప్రియులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న గ్రిల్డ్ బర్గర్ చైన్‌గా గుర్తింపు పొందుతున్న బర్గర్ హెవెన్.. ప్రీమియం నాణ్యత, తాజా పదార్థాలు, ఆర్డర్ చేసిన వెంటనే తయారు చేసే విధానంతో వినియోగదారులకు ప్రత్యేకమైన రుచిని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. 'బిగ్ టేస్ట్.. బిగ్గర్ బైట్స్' అనే కాన్సెప్ట్‌తో విభిన్న రకాల బర్గర్లు, ఫ్రైస్, షేక్స్, మోజిటోలు, కాంబోలు అందుబాటులో ఉంచింది.వెజ్, నాన్‌వెజ్ బర్గర్ల ప్రత్యేకతవెజిటేరియన్ ప్రియుల కోసం వెజ్ టిక్కీ, క్రిస్పీ వెజ్, గ్రిల్డ్ తందూరి పనీర్, క్రిస్పీ తందూరి పనీర్, పనీర్ ర్యాప్, క్రిస్పీ మష్రూమ్, వెజ్ చీజ్ కార్న్ తదితర రుచికరమైన వంటకాలను అందిస్తున్నారు. నాన్‌వెజ్ విభాగంలో మెక్సికన్ చికెన్, గ్రిల్డ్ తందూరి చికెన్, క్రిస్పీ చికెన్, ఆఫ్ఘనీ చికెన్, అమెరికన్ చీజ్ చికెన్, క్రిస్పీ డబుల్ చికెన్ వంటి ప్రత్యేక బర్గర్లు వినియోగదారులను ఆకట్టుకునేలా ఉన్నాయి.షేక్స్, మోజిటోలు, ఫ్రైస్‌తో ప్రత్యేక మెనూబర్గర్లతో పాటు చాక్లెట్ షేక్, మ్యాంగో మానియా, స్ట్రాబెర్రీ ప్యాషన్, కిట్‌క్యాట్ షేక్, ఓరియో ఓవర్‌లోడ్ వంటి షేక్స్ అందుబాటులో ఉన్నాయి. మింట్ మానియా, వర్జిన్ మోజిటో, మ్యాంగో ఫిజ్, గ్రీన్ యాపిల్, పర్పుల్ హేజ్, బ్లూ మింట్, బ్లూ హెవెన్ వంటి పానీయాలు కూడా మెనూలో ఉన్నాయి.ఫ్రెంచ్ ఫ్రైస్, మసాలా ఫ్రైస్, చీజీ ఫ్రైస్, చీజ్ బాల్స్ వంటి స్నాక్స్‌తో పాటు వెజ్ మీల్, నాన్‌వెజ్ మీల్, వెజ్ సుప్రీమ్, చికెన్ సుప్రీమ్ వంటి కాంబోలు అందుబాటులో ఉంచారు.రక్షా బంధన్ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లుగ్రాండ్ ఓపెనింగ్ సందర్భంగా వినియోగదారుల కోసం ప్రత్యేక ప్రారంభోత్సవ ఆఫర్లను ప్రకటించారు. వెజ్ లేదా నాన్‌వెజ్ ఎంపికలో 2 పీసుల ఆఫర్ రూ.149, 2 పీసుల మరో ప్రత్యేక ఆఫర్ రూ.119గా అందిస్తున్నారు. ఈ ఆఫర్లు ఆగస్టు 30 వరకు లేదా స్టాక్ ఉన్నంత వరకు మాత్రమే వర్తిస్తాయని నిర్వాహకులు తెలిపారు.అదేవిధంగా రూ.49 నుంచే బర్గర్లు అందుబాటులో ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రూ.99 నుంచే మీల్స్, వివిధ కాంబో ఆఫర్లను కూడా అందిస్తున్నారు. 'ఎపిక్ సేవింగ్ బకెట్'లో భాగంగా 15 పీసులను రూ.399కే అందించే ప్రత్యేక ఆఫర్‌ను కూడా ప్రకటించారు.యువతకు ప్రత్యేక ఆకర్షణఆధునిక వాతావరణం, విభిన్న రుచులు, అందుబాటు ధరలు, నాణ్యమైన పదార్థాలతో బర్గర్ హెవెన్ మియాపూర్ పరిసర ప్రాంతాల యువత, కుటుంబాలు, ఫుడ్ లవర్స్‌కు ఆకర్షణీయమైన ఫుడ్ డెస్టినేషన్‌గా నిలిచే అవకాశం ఉంది. కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా కొత్త రుచులను పరిచయం చేస్తూ దేశవ్యాప్తంగా తమ విస్తరణను కొనసాగిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.మియాపూర్ ఎక్స్ రోడ్‌లో ప్రారంభమైన బర్గర్ హెవెన్‌లో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ తాజా పదార్థాలతో ఆర్డర్‌కు అనుగుణంగా వంటకాలను సిద్ధం చేస్తున్నామని నిర్వాహకులు నారాయణన్ తెలిపారు. హైదరాబాద్‌లో ఫుడ్ లవర్స్‌కు తమ ప్రత్యేకమైన బర్గర్ రుచులను అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద కి శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ అధ్యక్షుడు అయూబ్..




వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఆగస్టు28(లోకల్ గైడ్ న్యూస్):అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పౌర్ణమి సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ సత్యశారద ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయూబ్ మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్ అందజేసి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు...అనంతరం జిల్లా కలెక్టర్ సత్య శారద జిల్లా అధ్యక్షుడు అయూబ్ కి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అయూబ్ మాట్లాడుతూ, అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆత్మీయత, అనురాగానికి రాఖీ పౌర్ణమి ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి సోదరుడు తన సోదరీమణులకు అండగా నిలవాలని అన్నారు. సమాజంలో మహిళలకు గౌరవం, భద్రత, సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఆకాంక్షించారు.సోదరీమణులతో రక్షాబంధనం కట్టించుకున్న సోదరులందరూ తమ తమ రంగాల్లో విజయాలు సాధించి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా మహమ్మద్ అయూబ్‌ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపాద సతీష్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు మణికొండలో....వాక్ విత్ హైడ్రా

గండిపేట్, ఆగస్టు 28 లోకల్ గైడ్: నార్సింగి సర్కిల్ 127 డివిజన్ పరిధిలోని మణికొండ లోని వివిధ కాలనీల రెసిడెన్స్, ఆధ్వర్యంలో ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని హైడ్రా చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా రేపు వాక్ విత్ హైడ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రేపు ఉదయం ఏడు గంటల కు మణికొండ మర్రిచెట్టు వద్ద నుండి ప్రారంభమై కూడా కార్యనిర్ వరకు ర్యాలీగా కొనసాగఉందని నిర్వాహకులు తెలిపారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలలో ప్రజలు భాగస్వామ్యంలో ఎంతో ముఖ్యమని, మణికొండ లోని పర్యావరణ పరిరక్షణ, చెరువులో నాళాలు సంరక్షణ ఆక్రమణల నియంత్రణ, ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించే చర్యలకు ప్రజల నుంచి మద్దతు ఉండాలని వారు పేర్కొన్నారు. మన మణికొండ–మన బాధ్యత అనే సందేశం తో నిర్వహిస్తున్న ఈ వాక్ ద్వారా ప్రజల్లో అవగాహన పెంచడంతోపాటు ప్రజాప్రయోజనాల కోసం చేపట్టి మంచి కార్యక్రమాలకు తమ సంఘీభావాన్ని తెలియజేయడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమానికి మణికొండలోని వివిధ కాలనీలకు చెందిన రెసిడెన్స్, మార్నింగ్ వాకర్లు, యువత మహిళలు పెద్దలు పెద్ద ప్రతి ఒక్కరూ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## బైకును ఢీ కొట్టిన కారు వ్యక్తి మృతి



గండిపేట్, ఆగస్టు 28 లోకల్ గైడ్: నిర్లక్ష్యం వేగంతో కారు బైకును ఢీ కొట్టిన ఘోర ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా... మృతుడు సయ్యద్ సమద్ 38 తన రోజు వారి పనిలో భాగంగా నార్సింగి ఫస్ట్ క్లబ్ గ్రోసరీ స్టోర్ కు వెళ్ళాడు, శుక్రవారం ఉదయం డెలివరీ చేయడానికి తన కొండ షైన్ మోటార్ సైకిల్ పై నార్సింగ్ నుండి గండిపేట్ వైపు వెళుతుండగా మార్గ మధ్యలో నార్సింగి బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ప్రమాదం జరిగిన సమయంలో అతని ద్విచక్ర వాహనం రోడ్డు డివైడర్ పై ఏర్పాటు చేసిన చెత్తకుండీని ఢీకొట్టగా అదే సమయంలో గండిపేట్ నుండి నార్సింగ్ వైపు వెళుతున్న టాటా ఇవి వాహనం అతని ఢీకొట్టడంతో సయ్యద్ సమద్ కు తలకు శరీరంలో ఇతర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి, సమాచారం అందుకున్న అతని సోదరుడు సయ్యద్ సాదత్, అతడిని వెంటనే చికిత్స నిమిత్తం ప్రవేట్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సోదరుడు సయ్యద్ సాదత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి సంబంధించిన వాహనాలు సీసీటీవీ ఫుటేజ్ ఇతర సాక్షాలను సేకరించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మారెమ్మ దేవాలయంలో దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి.

కులం పేరుతో దూషించి, దాడి చేసిన నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలి.ఎస్పీ జోక్యం చేసుకుని బాధితులకు రక్షణ కల్పించాలి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.కట్టంగూరు మండలం మునుకుంట్ల గ్రామంలోని మారెమ్మ దేవాలయంలో ఈ నెల 27 న బోనాలు సమర్పించేందుకు వెళ్లిన దళితులను కులం పేరుతో దూషించి, బోనాలు పెట్టకూడదంటూ అడ్డుకుని, చేతులతో కొట్టి నెట్టివేసిన ఘటనను కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు బాధ్యులైన మల్లేష్ (ఉపసర్పంచ్)తో పాటు దాడిలో పాల్గొన్న ఇతర నిందితులందరిపై ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీ) చట్టం కింద కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున, శిలుముల రామస్వామి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తవుతున్నా దేశంలో దళితులపై కుల వివక్ష, అంటరానితనం, సామాజిక బహిష్కరణ, దేవాలయ ప్రవేశం విషయంలో వివక్ష కొనసాగుతుండటం అత్యంత బాధాకరమన్నారు.రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించినప్పటికీ, గ్రామాల్లో కొందరు ఆధిపత్య కులాలకు చెందిన వ్యక్తులు దళితుల హక్కులను కాలరాస్తూ కులం పేరుతో అవమానించడం, బెదిరించడం, భౌతిక దాడులకు పాల్పడటం దుర్మార్గమన్నారు.మునుకుంట్ల గ్రామంలో దళితులు కూడా ఇతర ప్రజల మాదిరిగానే తమ ఆచార సంప్రదాయాలను పాటిస్తూ మారెమ్మ దేవాలయంలో బోనాలు సమర్పించుకునే హక్కు కలిగి ఉన్నారని తెలిపారు. అయితే దళితులు బోనాలు పెట్టకూడదంటూ అడ్డుకోవడం, కులం పేరుతో అసభ్యకరమైన మాటలతో దూషించడం, కొట్టడం, నెట్టివేయడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులను ఉల్లంఘించడమే అని పేర్కొన్నారు.కులం పేరుతో దూషించడం, అవమానించడం, శారీరకంగా దాడి చేయడం వల్ల బాధితులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని, ఇలాంటి ఘటనలు గ్రామంలో దళితులలో భయాందోళనలు కలిగిస్తున్నాయని అన్నారు. ఇటువంటి ఘటనలను చిన్న సంఘటనలుగా పరిగణించకుండా పోలీసులు తీవ్రంగా స్పందించాలని కోరారు.నిందితులపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలోని సంబంధిత సెక్షన్లతో పాటు వర్తించే ఇతర చట్టాల కింద కేసులు నమోదు చేసి, ఆలస్యం చేయకుండా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.బాధిత దళిత కుటుంబాలకు పూర్తి రక్షణ కల్పించాలని, గ్రామంలో మళ్లీ ఇటువంటి ఘటనలు జరగకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఈ ఘటనపై ప్రత్యేకంగా జోక్యం చేసుకుని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, దాడికి పాల్పడిన నిందితులందరిపై సమగ్రంగా కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని వారు కోరారు. కేసు దర్యాప్తును నిష్పక్షపాతంగా నిర్వహించి బాధితులకు చట్టపరమైన రక్షణ, న్యాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.దళితులపై కుల వివక్షకు పాల్పడినా, దేవాలయాలు మరియు ప్రజా ప్రదేశాల్లో ప్రవేశాన్ని అడ్డుకున్నా, కులం పేరుతో దూషించినా, దాడులకు పాల్పడినా చట్టం ముందు ఎవరూ అతీతులు కాదనే విషయాన్ని పోలీసులు స్పష్టం చేయాలని అన్నారు.నిందితులను వెంటనే అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయకపోతే కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో బాధితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని,

దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని పాలడుగు నాగార్జున, శిలుముల రామస్వామి హెచ్చరించారు.దళితులపై దాడులు,

కుల వివక్షకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ఐక్యంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు.

# ఇందిరమ్మ టవర్స్‌తో పేదల సొంతింటి కల సాకారం -- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి




రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇళ్ళులేని పేద, మధ్య ప్రజలందరికి సొంతింటి కలను సకారం చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లక్ష్మీగూడలోని లక్ష్మీ భవనం--పొదుపు సంఘం హాల్‌లో శుక్రవారం నిర్వహించిన క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ లక్కీ డ్రా కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లక్కీ డ్రా ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పేద కుటుంబాలకు శాశ్వతమైన, నాణ్యమైన ఇళ్లను ఉచితంగా అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో 4.50 లక్షల ఇళ్లు, రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. హైదరాబాద్ నగర పరిధిలో పట్టణ పేదల కోసం ప్రత్యేకంగా లక్ష ఇళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించామని, తొలి దశ




పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 480 ఇళ్ల చొప్పున నిర్మాణానికి టెండర్లు ఖరారయ్యాయని చెప్పారు. త్వరలో మరో నాలుగు నియోజకవర్గాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తామని వెల్లడించారు.ఇందిరమ్మ టవర్స్‌లో ఒక్కో ఫ్లాట్ సుమారు 525 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటుందని మంత్రి తెలిపారు. భూమి విలువతో కలిపి ఒక్కో ఇంటి విలువ సుమారు రూ.60 లక్షల నుంచి రూ.70 లక్షల వరకు ఉంటుందని, ఇందులో భూమి విలువ సుమారు రూ.50--60 లక్షలు, నిర్మాణ వ్యయం సుమారు రూ.10--15 లక్షలు ఉంటుందని వివరించారు. ఇంత విలువైన ఇంటిని పేద కుటుంబాలకు ఎటువంటి ఖర్చు లేకుండా ప్రభుత్వం అందిస్తోందన్నారు. లబ్ధిదారుల కుటుంబంలోని మహిళ పేరు మీద ఇంటిని రిజిస్ట్రేషన్ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజులు, ఇతర ఛార్జీలను కూడా ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.గతంలో పేదలకు ఇళ్లు కేటాయించే సమయంలో వారి నివాస ప్రాంతాలకు 30--40 కిలో మీటర్ల దూరంలో ఇళ్లు నిర్మించి ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. దీనివల్ల ఉపాధి, పిల్లల చదువులు, స్థానిక సామాజిక సంబంధాలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని తెలిపారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులు ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గంలోనే లేదా సమీప ప్రాంతంలోనే ఇళ్లను నిర్మించి అందించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరుగుతుందని మంత్రి తెలిపారు. రిజర్వేషన్ నిబంధనలను పాటిస్తూ బహిరంగ లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేపడుతున్నామని చెప్పారు. లక్కీ డ్రాలో పేరు వచ్చినంత మాత్రాన తుది కేటాయింపు జరిగినట్లు కాదని స్పష్టం చేశారు. అధికారులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి భౌతికంగా పరిశీలించి, పత్రాలు మరియు అర్హతలను ధ్రువీకరించిన అనంతరం తుది ఎంపిక, కేటాయింపు జరుగుతుందని తెలిపారు.మొదటి విడత లక్కీ డ్రాలో ఇల్లు రాని అర్హులైన దరఖాస్తుదారులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని మంత్రి అన్నారు. భవిష్యత్‌లో మరింత ప్రభుత్వ భూమిని సమీకరించి ఇళ్ల నిర్మాణాన్ని విస్తరించినప్పుడు మిగిలిన అర్హులైన దరఖాస్తుదారులను తదుపరి విడతల్లో పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ఒకసారి లక్కీ డ్రాలో పేరు రాకపోయిందని దరఖాస్తు ముగిసిపోయినట్లు కాదని, అర్హులైన వారికి తదుపరి దశల్లో కూడా అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు.ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి ఒక సంవత్సరంలోపు ఇళ్లను సిద్ధం చేసి లబ్ధిదారులకు తాళాలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఇది కేవలం ఇల్లు ఇచ్చే కార్యక్రమం మాత్రమే కాదని, పేద కుటుంబానికి శాశ్వత చిరునామా, భద్రమైన భవిష్యత్తు, పిల్లలకు మెరుగైన జీవితం, మహిళలకు ఆస్తిపై హక్కును కల్పించే కార్యక్రమమని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో "పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అనే నిబద్ధతతో ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని మంత్రి తెలిపారు.స్థానిక శాసనసభ్యులు ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టడం సంతోషకరమైన విషయమన్నారు.హౌసింగ్ బోర్డు ఎండీ పి.వి. గౌతమ్ మాట్లాడుతూ, రాజేంద్రనగర్ నియోజకవర్గానికి కేటాయించిన 480 ఇందిరమ్మ ఇళ్లకు లక్కీ డ్రా ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు. ఈ ఇళ్ల కోసం మొత్తం 1,881 మంది దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు రిజర్వేషన్ అమలు చేస్తూ లక్కీ డ్రా ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. లక్కీ డ్రాలో పేరు రాని అర్హులైన దరఖాస్తుదారులు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, వెయిటింగ్ లిస్ట్ నిర్వహించి, భవిష్యత్ దశల్లో మరిన్ని ఇళ్లు మంజూరైనప్పుడు వారికి కూడా అవకాశం కల్పిస్తామని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించేందుకు హౌసింగ్ శాఖ అన్ని ఏర్పాట్లు చేసిందని ఎండీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) డాక్టర్ కె.కిరణ్మయి, రాజేందర్ నగర్ ఆర్డీఓ శ్రీధర్, పిడి హౌసింగ్ చంప్లా నాయక్, సంబంధిత అధికారులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## 34వ డివిజన్ పరిధిలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు.

సోదరభావానికి ప్రతీక రక్షాబంధన్.

మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.నల్లగొండ పట్టణంలోని 34వ డివిజన్ పరిధిలో రాఖీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.వెంకటేశ్వర కాలనీలోని శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ఆప్యాయత, ప్రేమ, అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సోదరసోదరీమణుల మధ్య ప్రేమానురాగాలను మరింత బలపరిచే గొప్ప పండుగ రాఖీ పండుగ అని పేర్కొన్నారు.రక్షాబంధన్ సందర్భంగా ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని, ఒకరికొకరు అండగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిరసనమెట్ల నాగార్జున, పవన్, సాయి అవినాష్ వెంకట్ ,రాజు, స్వాతి ,పల్లవి ,మహేశ్వరి, మల్లిక ,రేణుక, సింధు, వివేక్ ,వరుణ్ , తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీలో ఘనంగా "ది ట్రిమ్ హబ్" యూనిసెక్స్ సలోన్ రీజినల్ మేనేజర్ శోభిత టమట్ట చేతుల మీదుగా ఘన ప్రారంభం

ప్రీమియం బ్రాండ్స్‌తో లగ్జరీ గ్రూమింగ్ సేవలు.. ప్రారంభోత్సవ ఆఫర్‌గా అన్ని సేవలపై 20 శాతం డిస్కౌంట్






హైదరాబాద్ ఆగస్టు 28( లోకల్ గైడ్ ప్రతినిధి)ఆధునిక ఫ్యాషన్‌కు అనుగుణంగా అత్యుత్తమ గ్రూమింగ్, బ్యూటీ, హెయిర్ స్టైలింగ్ సేవలను అందించడమే లక్ష్యంగా "ది ట్రిమ్ హబ్" యూనిసెక్స్ సలోన్ మరో కొత్త శాఖను హైదరాబాద్‌లోని శ్రీనగర్ కాలనీలో ఘనంగా ప్రారంభించింది. సంస్థ రీజినల్ మేనేజర్ శోభిత టమట్ట చేతుల మీదుగా నూతన బ్రాంచ్ ప్రారంభమైంది.ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 15 శాఖలతో విజయవంతంగా సేవలందిస్తున్న ది ట్రిమ్ హబ్‌కు ఇది మరో కీలక విస్తరణగా నిర్వాహకులు తెలిపారు. పురుషులు, మహిళలకు ఒకే వేదికపై లగ్జరీ, ప్రీమియం మరియు ఇంటర్నేషనల్ స్టాండర్డ్ గ్రూమింగ్ సేవలను అందించేందుకు శ్రీనగర్ కాలనీ శాఖను అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ప్రీమియం సేవలు.. అందుబాటు ధరల్లోఅంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రముఖ ప్రీమియం బ్రాండ్స్‌తో హెయిర్, స్కిన్ మరియు బ్యూటీ సేవలను అందిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. మహిళలు, పురుషులకు ప్రత్యేకంగా వివిధ రకాల ఫేషియల్స్, హెయిర్ కేర్, హెయిర్ స్టైలింగ్, గ్రూమింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.ముఖ్యంగా ఫోర్-ఇయర్ ఫేషియల్‌తో పాటు వివిధ రకాల ఫేషియల్ సేవలు, ప్రీమియం బ్రాండెడ్ ట్రీట్‌మెంట్స్, ట్రెండింగ్ హెయిర్ స్టైల్స్, నార్త్ ఇండియన్ హెయిర్ స్టైల్స్ తదితర సేవలను వినియోగదారులకు అందిస్తున్నట్లు తెలిపారు.ప్రారంభోత్సవ సందర్భంగా 20% ప్రత్యేక డిస్కౌంట్‌కొత్త శాఖ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని అన్ని సేవలపై 20 శాతం ప్రత్యేక ప్రారంభోత్సవ డిస్కౌంట్ అందిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. నాణ్యమైన, అంతర్జాతీయ స్థాయి సేవలను వినియోగదారులకు అందుబాటు ధరల్లో అందించడమే తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.10 ఏళ్ల అనుభవంతో.. నిపుణులైన సిబ్బందితో సేవలుబ్యూటీ మరియు సలోన్ రంగంలో తమకు 10 సంవత్సరాల అనుభవం ఉందని ది ట్రిమ్ హబ్ ప్రతినిధులు తెలిపారు. తమ సిబ్బంది కూడా మంచి అనుభవం, నైపుణ్యంతో పనిచేస్తున్నారని, ప్రతి కస్టమర్‌కు వారి అవసరాలకు అనుగుణంగా వ్యక్తిగత శ్రద్ధతో సేవలు అందించడమే తమ ప్రత్యేకత అని పేర్కొన్నారు.మెట్రో నగరాలకు విస్తరణప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో శాఖలను నిర్వహిస్తున్న ది ట్రిమ్ హబ్.. రానున్న రోజుల్లో ఇతర రాష్ట్రాలు, ప్రధాన మెట్రో నగరాలకు కూడా తమ సేవలనువిస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో సూరత్, గుజరాత్‌తో పాటు దేశంలోని పలు ప్రముఖ మెట్రో నగరాల్లో కొత్త శాఖలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.పురుషులు, మహిళలు అందరూ ది ట్రిమ్ హబ్‌ను సందర్శించి, ప్రీమియం బ్రాండ్స్‌తో అంతర్జాతీయ స్థాయి లగ్జరీ సలోన్ అనుభవాన్ని ప్రత్యేక ప్రారంభోత్సవ ఆఫర్‌తో పొందాలని నిర్వాహకులు కోరారు.

## చనాక-కోరాట ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా



అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 28అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో చనాక-కోరాట ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి నిర్వాసితులు, బాధితుల సమస్యల పరిష్కారంపై ఆయా మండలాల తహశీల్దార్లు, అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాజెక్టు పరిధిలో మిగిలి ఉన్న సుమారు రూ. 55 కోట్ల నిధులను, సెప్టెంబర్ 30 లోగా పూర్తి చేయాల్సిన 487 ఎకరాల భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. సేకరించిన భూములకు సంబంధించిన నష్టపరిహార మొత్తాన్ని అర్హులైన రైతులందరికీ ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే డిస్ట్రిబ్యూట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పరిధిలోని రైతులందరికీ సకాలంలో న్యాయం జరిగేలా అధికార యంత్రాంగం బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్డీఓ జగదీశ్వర్ రావు, ఏవో వర్ణ, భోరాజ్, భీంపూర్, జైనథ్, తాంసి తహశీల్దార్లు బాబు సింగ్, రమేష్, నారాయణ, గణేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టాస్, ఉల్లాస్ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి -- జిల్లా కలెక్టర్ రాజర్షిషా



అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 28టాస్, ఉల్లాస్ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి సమన్వయ సమావేశంలో టాస్, ఉల్లాస్ కార్యక్రమాల అమలుపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టాస్, ఉల్లాస్ కార్యక్రమాలకు నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 20న జరగనున్న పరీక్షకు 17,292 మందిని లక్ష్యంగా ఎంపిక చేయగా, ఇప్పటివరకు 12,532 మందిని సిద్ధం చేశామని, మిగిలిన 45 శాతం మందికి రిమిడియల్ తరగతులు నిర్వహించి వంద శాతం ప్రగతి సాధించాలని తెలిపారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు, ఏపీఎంలు సమన్వయం చేసుకొని వయోజనులకు పుస్తకాలు పంపిణీ చేసి పరీక్ష రాయిస్తూ విజయవంతం చేయాలన్నారు. అదేవిధంగా ఓపెన్ స్కూల్ పదవ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాల గడువు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా 31-08-2026 వరకు ఉందని వెల్లడించారు. పదవ తరగతికి 14 సంవత్సరాలు, ఇంటర్మీడియట్ కు 15 సంవత్సరాలు నిండిన వారు అర్హులని, ఓసి పురుషులకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలకు నిర్దేశించిన ఫీజులు చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. డిఆర్డీఏ, మెప్మా, డీడబ్ల్యూఓ, డీపీఓ, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రవేశాలు, లక్ష్యాలను విజయవంతం చేయాలని ఆదేశించారు.అనంతరం టాస్(ఓపెన్ స్కూల్) పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి మాధవి, వయోజన విద్యా శాఖ డిడి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ జగదీశ్వర్, డిఆర్డీఓ రవీందర్, డిపిఓ రమేష్, పిఓ శ్రీనివాస్, డీఎంఅండ్హెచ్‌వో సాధన, టాస్ కోఆర్డినేటర్ ఎన్.అశోక్ తదితర లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకు రాఖీలు కట్టిన మహిళా నేతలు.



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి,ఆగస్టు28(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ సుబేదారిలోని వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి సంబరాలు ఘనంగా జరిగాయి. వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు కిపలువురు మహిళా నాయకులు రాఖీలు కట్టారు.నియోజకర్గవం నుండి వివిధ



ప్రాంతాలు నుంచి తరలివచ్చిన మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే కి రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో పార్టీ కార్యాలయంలో సందడి నెలకొంది.రాఖీ పౌర్ణమి సందర్భంగా తరలివచ్చిన పార్టీ మహిళా నేతలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు కి రాఖీలు కట్టి స్వీట్లు కూడా తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.తనకు ఆప్యాయంగా రాఖీలు కట్టిన మహిళలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.వారికి బహుమతిగా చీరలను అందజేశారు. వారితో కాసేపు ఆత్మీయంగా మాట్లాడి, కుటుంబ సభ్యుల క్షేమ సమాచారాన్ని కూడా అడిగి తెలుసుకున్నారు.నియోజకవర్గంలోని ప్రతి అక్కాచెల్లెమ్మ ఆనందంగా, సురక్షితంగా ఉండాలని, వారి కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## కలెక్టర్ రాజర్షిషాకు రాఖీలు కట్టిన కుటుంబ సభ్యులు, మహిళా అధికారులు, విద్యార్థినులు, సిబ్బంది

అదిలాబాద్ లోకల్ గైడ్ ఆగస్టు 28రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా క్యాంపు కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్నారు. దీంతో క్యాంపు కార్యాలయం, కలెక్టరేట్, రిమ్స్ తదితర ప్రాంతాల్లో రాఖీ పండుగ సందడి నెలకొంది.రక్షాబంధన్ వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన మహిళా అధికారులు, విద్యార్థినులు, రిమ్స్ వైద్య సిబ్బంది కలెక్టర్ రాజర్షిషాకు రాఖీలు కట్టి తమ ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.మహిళల భద్రత, సంక్షేమానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించేలా అవసరమైన సహకారం, రక్షణ కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ రవీందర్, జడ్పీ సీఈఓ రవి, ఏడీ ప్రభాకర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, మహిళా అధికారులు మాధవి, మిల్కా, సునీత కుమారి, సోనియా, డా. సాధన, డా. సుమలత, శ్రీలత, అధికారులు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్ కె. హైమావతి



సిద్దిపేట, ఆగస్టు 28(లోకల్ గైడ్): జిల్లాలో నిర్మాణంలో ఉన్న రెండు పడకల గదుల ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన లబ్ధిదారులకు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణ ప్రక్రియపై గృహనిర్మాణ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా నిర్మాణంలో ఉన్న ఇళ్ల పురోగతిని సమీక్షించిన ఆమె.. కాంట్రాక్టర్లతో చర్చించి పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులను సైతం సకాలంలో చెల్లించాలని సూచించారు.నిర్మాణాలు పూర్తైన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి నిబంధనల ప్రకారం అసలైన లబ్ధిదారులను ఎంపిక చేసి, ఇళ్లను ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులకు అందించే ఇళ్లకు విద్యుత్, తాగునీరు, సీసీ రోడ్లు, సెప్టిక్ ట్యాంకులు తదితర మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు గృహనిర్మాణ శాఖ, సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ భగవంత్ రావు, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్, ఈడబ్ల్యూఐడీసీ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్అండ్‌బీ డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంపాడు గ్రామంలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్ బట్ట అంజన బాబు



మధిర, ఆగస్టు,28: లోకల్ గైడ్:మధిర మండలం ఖమ్మంపాడు గ్రామంలో ఈరోజు నవ శకం అధ్యక్షులు మేకల రమేష్ గారి ఆధ్వర్యంలో, గ్రామపంచాయతీ కార్యాలయం నందు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ బట్ట అంజన బాబు వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దొండపాటి ఉషారాణి గారు మరియు గ్రామ పెద్దలు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నీటిపీజీపరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎల్ ఎస్ ఎస్అమలు

పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్

పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం: ఆగస్టు,28: లోకల్ గైడ్: లోకల్ గైడ్:ఆగస్టు 30(ఆదివారం)వ తేదిన ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నిర్వహించే నీటి పీజీ -2026 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు సెక్షన్ 163 దీచీూా యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా ఉండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## గృహ ప్రవేశ ఉత్సవంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు



నారాయణపేట ఆగస్టు 28:బిజెపి సీనియర్ నాయకుడు మాగనూరు మండలం నేరడగం విద్యాసాగర్ కుమారుని నూతన గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం జరిగింది.ఈ ఉత్సవంలో బిజెపి బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ ,రాష్ట్ర నాయకులు బి.కొండయ్యాయ వివిధ మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొనీ శుభాకాంక్షలు తెలిపారు.

## బిల్లులు చెల్లించకుంటే.. బడులకు తాళాలు!

మన ఊరు--మన బడి పనుల బకాయిలు వెంటనే విడుదల చేయాలి.. సెప్టెంబర్ 17లోపు చెల్లించకపోతే ఆందోళన తప్పదు



కారేపల్లి : లోకల్ గైడ్ న్యూస్ , ఆగస్టు 28 : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం చేపట్టిన మన ఊరు--మన బడి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. పనులు పూర్తిచేసి మూడేళ్లు గడిచినా బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం మన ఊరు--మన బడి పథకంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు ఖమ్మం కలెక్టర్ దివాకర టీఎస్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వంపై నమ్మకంతో అప్పులు చేసి పాఠశాలల్లో పనులు పూర్తి చేశామని, అయితే ఇప్పటికీ బిల్లులు విడుదల కాకపోవడంతో అప్పుల భారం పెరిగిపోయిందని తెలిపారు. బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకపోవడంతో కాంట్రాక్టర్లు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. అప్పుల భారం కారణంగా కొందరు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17 తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం లోపు పెండింగ్ బిల్లులన్నీ చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలోపు బిల్లులు విడుదల చేయకపోతే మన ఊరు--మన బడి పనులు పూర్తయినప్పటికీ బిల్లులు రాని పాఠశాలలకు గత్యంతరం లేక తాళాలు వేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాంట్రాక్టర్ల సమస్యలను పరిగణనలోకి తీసుకుని పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేసి తమకు ఉపశమనం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి. వసంతరావు, వి. రామిరెడ్డి, గడిపర్తి వీరభద్రరావు, ఏసుబాబు, ఎన్. శ్రీనివాసరావు, రఘు తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడ్రా లో- లక్కీగా ఇందిరమ్మ ఇల్లు



రాజేంద్రనగర్, ఆగస్టు 28 లోకల్ గైడ్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్పల్లి పరిధిలోని లక్ష్మీ కూడా లో ఆసక్తికర సన్నివేశం శుక్రవారం చోటుచేసుకుంది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో లక్కీ డ్రా టోకన్ను ఓ బాలుడితో తీపించగా... ఆ చిన్నోడి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వరించడం అక్కడ అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. పేదల సొంతింటి కల తీర్చాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సంకల్పానికి, ఆ దేవుడు ఆశీస్సులు తోడైనట్లు చిన్నోడు తీసిన లక్కీ డ్రా లో వారి కుటుంబానికి (జరపుల లక్ష్మి) టోకెన్ రావడం తమ అందరినీ ఆనందానికి ఆశ్చర్యానికి గురి చేసిందని మంత్రి పొంగిలేటి పేర్కొన్నారు. ఇలాంటి సందర్భాలు చాలా అరదు, చిన్నపిల్లలు దేవుళ్ళతో సమానం చిన్నారులు స్వచ్ఛమైన మనసు కలిగిన వారు అన్నారు. ఆ దేవుడి ఆశీర్వాదం, ప్రభుత్వ సహకారంతో వారి కళ నెరవేరుతుందని ఆ కుటుంబం సొంతింటిలో జీవితాంతం చల్లగా బ్రతకాలని ఆ బిడ్డను మంత్రి, ఎమ్మెల్యే ఆశీర్వదించారు.

## నల్లబెల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా
## పింగిలి రమణ రెడ్డి బాధ్యతల స్వీకరణ



నర్సంపేట/నల్లబెల్లి లోకల్ గైడ్ ప్రతినిధి ఆగస్టు 28:వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) గా పింగిలి రమణ రెడ్డి నియమితులయ్యారు.గతంలో బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన పింగిలి రమణ రెడ్డి, తాజాగా పదోన్నతి పొంది నల్లబెల్లి మండలానికి ఎంపీడీఓ గా బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా బుధవారం నల్లబెల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, నల్లబెల్లి మండల అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీచౌక్ వర ప్రదాత
## శ్రీషిర్డీసాయి మందిరంలో సామూహిక కుంకుమ పూజ



ఖమ్మం,ఆగస్టు,28: లోకల్ గైడ్:ఖమ్మం గాంధీచౌక్ వర ప్రదాత శ్రీషిర్డీసాయి మందిరంలో శ్రావణ శుక్రవారం రోజు సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . అధిక సంఖ్యలో మహిళ లు పాల్గొని విజయవంతం చేశారు . ఎంతో పవిత్రమైన శ్రావణ శుక్రవారం నాడు ఈ సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం దీనికి అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందని ఆలయ చైర్మన్ డాక్టర్ వేములపల్లి వెంకటేశ్వర రావు తెలిపారు . ఆ అమ్మవారి కటాక్షం ఉండి ధనవృద్ధి , ఆర్థిక స్థిరత్వం , వ్యాపారాభివృద్ధి , కార్యసిద్ధి ఒ ఐశ్వర్యప్రాప్తి అందరిపై ఉండాలని ఆకాంక్షించారు . సుమారు 200 మంది మహిళలు పాల్గొన్నారు . ఈ కార్యక్రమం అర్చకుల్ నిరంజన్ , వి వి ప్రసాద్ , కే జగన్ మోహన్ రావు , గన్నవరపు నాగేశ్వరరావు , శీలం హనుమంతరావు , కాకరపర్తి సూర్యనారాయణ , బోనగిరి ఉమేష్ , సీమకుర్తి వెంకటేశ్వర్లు , మందిర అర్చకులు ఇంద్రగంటి శరత్ శర్మ , జనార్దన చార్యులు , రామడుగు నరసింహాచార్యులు , వరప్రదాత విష్ణు సభ్యులు , సౌలభజన మండలి సభ్యులు , వివిధ దేవాలయ ప్రధాన అర్చకులు పాల్గొన్నారు .

## రాజకీయాలకు అతీతంగా రాఖీ బంధం

ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు రాఖీ కట్టిన మహిళా నాయకులు..

అక్కా చెల్లెళ్లకు అండగా ఉంటానని హామీ



వైరా : లోకల్ గైడ్ న్యూస్, ఆగస్టు 28 : రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు సతీమణి భవానితో పాటు మహిళా సర్పంచులు భుక్య అనిత బాలు, భుక్య సునీత రామ్మా నాయక్, వైరా మండల బీజేపీ మహిళా నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్కు రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. రాఖీ పౌర్ణమి కేవలం పండుగ మాత్రమే కాదని, అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, నమ్మకం, రక్షణకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన బంధమని అన్నారు. రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా అందరూ కుటుంబ సభ్యుల్లా, సోదరభావంతో మెలగడం భారతీయ సంస్కృతిలోని గొప్పతనమని పేర్కొన్నారు. రాఖీ బంధం రాజకీయాలకు అతీతమైన ఆత్మీయతను చాటుతుందని, మహిళా నాయకులు తనపై చూపిన ప్రేమాభిమానాలు తనకు ఎంతో ఆనందాన్ని కలిగించాయని ఎమ్మెల్యే తెలిపారు. వైరా నియోజకవర్గంలోని ప్రతి అక్కాచెల్లెమ్మకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాఖీ కట్టిన మహిళా నాయకులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైరా నియోజకవర్గ ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తమ్ముడికి రాఖీ కట్టిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



మహేశ్వరం, ( లోకల్ గైడ్ ): అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్ పండుగ మనకుటుంబ విలువలను, ప్రేమానురాగలను మరింత బలోపేతం చేస్తాయని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తన తమ్ముడు నరసింహారెడ్డి నివాసంలో రాఖీ కట్టి, అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను నిలిచే ఆత్మీయ పంచుకున్నారు. ఈ పవిత్రమైన రక్షాబంధన్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఇంట్లో అక్కాచెల్లెళ్ల జీవితాల్లో అన్నదమ్ముల ప్రేమ, ప్రతి అన్నదమ్ముల జీవితాల్లో అక్కాచెల్లెళ్ల ఆప్యాయత ఆనందంతో ఎల్లప్పుడూ నిండాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ప్రజలందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## హరీశ్ రావు సంతోషిమాత ఆలయంలో
## పూజలు అనంతరం రాఖీ కట్టిన మహిళా నాయకులు



సిద్దిపేట ఆగస్ట్ 28( లోకల్ గైడ్):శ్రావణ మాసం, రాఖీ పౌర్ణమి సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో నిర్వహించిన ఉద్యాపన పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ శ్రావణ మాసం అమ్మవారికి, ఆడపడుచులకు ఎంతో పవిత్రమైన, శ్రేష్ఠమైన మాసమని అన్నారు. శ్రీ సంతోషిమాత అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా దర్శనం చేసుకోవడం ఎంతో పుణ్యమని పేర్కొన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆడపడుచులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.అనంతరం ఆలయ అర్చకులు, ఈఓ హరీశ్ రావుకు అమ్మవారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.రాఖీ పౌర్ణమి సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు, పార్టీ మహిళా నాయకులు హరీశ్ రావుకు రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆడపడుచులు, నాయకులతో హరీశ్ రావు ఆప్యాయంగా ముచ్చటించారు.

## తమ్మునికి రాఖీ కట్టిన
## అక్కలు అనుబంధానికి ప్రతీకగా రాఖీ వేడుకలు

- మార్కండేయ నగర్‌లో ఆత్మీయంగా రక్షాబంధన్ వేడుకలు



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ )కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్‌లో రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని అక్కలు తమ చిన్ని తమ్మునికి రాఖీలు కట్టి ఆత్మీయతను చాటుకున్నారు. చిన్ని నుదుట తిలకం దిద్ది, రాఖీ కట్టి వారి సుఖసంతోషాలను ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అక్కలు తమ్మునిపై ప్రేమ అనురాగాలతో రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు సోదర సోదరీమణుల మధ్య ప్రేమ ఆప్యాయత అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా కుటుంబ సభ్యుల ఆనందోత్సవాలతో వేడుకల్లో పాల్గొన్నారు.

## సోదర, సోదరీ మణులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ )అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని బిజెపి గోషామహల్, గోల్కొండ అసెంబ్లీ కన్వీనర్ వై. శ్రీధర్ అన్నారు. రాఖీ పండుగను పురస్కరించుకొని అక్కలు తమ చిన్ని తమ్మునికి రాఖీలు కట్టి ఆత్మీయతను చాటుకోవడం హిందూ ధర్మంలో ఒక భాగమన్నారు. తనకు తన తమ్ముడికి రాఖీ కట్టిన సోదరీ మణులకు శుభాకాంక్షలు తెలిపారు. అక్కలు తమ్మునిపై ప్రేమ అనురాగాలతో రాఖీలు కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు సోదర సోదరీమణుల మధ్య ప్రేమ ఆప్యాయత అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా కుటుంబ సభ్యుల ఆనందోత్సవాలతో వేడుకల్లో పాల్గొన్నారు.

## అంబు రామేశ్వర జాతరకు సర్వం సిద్ధం.

- టెంకాయలు, పార్కింగ్ వేలం పూర్తి.

- భక్తుల కోసం ధరల ఖరారు.- ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి నర్సింహులు.



లోకల్ గైడ్/ తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని తట్టేపల్లి పరివాహక ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన అంబు రామేశ్వర మహా జాతరను పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం టెంకాయలు, వాహనాల పార్కింగ్‌కు సంబంధించి వేలంపాట నిర్వహించారు. జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఉదుమల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి నర్సింలు మాట్లాడుతూ....ఈ వేలంపాటలో మొత్తం ఐదుగురు సభ్యులు పాల్గొన్నట్లు తెలిపారు. టెంకాయల వేలంలో తట్టేపల్లి గ్రామానికి చెందిన కే .నాగేష్ రూ.66,500కు వేలం దక్కించుకున్నారు. అదేవిధంగా వాహనాల పార్కింగ్ వేలంలో జుబేద్ పటేల్ రూ.25,500కు దక్కించుకున్నారు.భక్తులపై అదనపు భారం పడకుండా ఆలయ కమిటీ రుసుములను ముందుగానే ఖరారు చేశామని కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. జాతరకు వచ్చే భక్తులకు టెంకాయను రూ.50కే విక్రయించాలని నిర్ణయించారు. అలాగే పార్కింగ్‌కు సంబంధించి ద్విచక్ర వాహనాలకు రూ.20, నాలుగు చక్రాల వాహనాలకు రూ.40 మాత్రమే వసూలు చేయాలని ఆలయ కమిటీ సభ్యులు స్పష్టం చేశారు.వేలంలో దక్కించుకున్న వారు కమిటీ నిర్ణయించిన రుసుములకే భక్తులకు సేవలు అందించాలని సూచించారు. నిర్ణయించిన ధరలకు మించి వసూలు చేయడం, భక్తులను ఇబ్బందులకు గురిచేయడం లేదా ఎలాంటి అక్రమాలకు పాల్పడినా సంబంధిత వ్యక్తులపై కమిటీ పరంగా తీవ్ర చర్యలు తీసుకుంటామని సభ్యులు హెచ్చరించారు.కాగామహా జాతరకు వచ్చే భక్తులకు ప్రశాంతమైన వాతావరణంలో దర్శనం కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై దుష్ప్రచారాలు మానుకోవాలి.

- వివిధ పత్రికలలో వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తవం.
- వాటన్నింటిని తీవ్రంగా ఖండిస్తున్నామని
- తట్టేపల్లి గ్రామస్తులు, గ్రామ పెద్దల ఆగ్రహం.
- వాస్తవాలు తెలుసుకోకుండా ఇష్టానుసారంగా వార్తలు రాయొద్దని హితవు.



లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ మండలం తట్టేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన కాంప్లెక్స్ హెచ్‌ఎం వాలంటరీ రిటైర్మెంట్ కార్యక్రమంపై కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలను తట్టేపల్లి గ్రామస్తులు, గ్రామ పెద్దలు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పలువురు తీవ్రంగా ఖండించారు. ఉపాధ్యాయులపై నిరాధార ఆరోపణలు, దుష్ప్రచారం చేయడం సరికాదని, అలాంటివి మానుకోవాలని స్పష్టం చేశారు.కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాఠశాలల పనివేళలు ముగిసిన అనంతరం మాత్రమే రిటైర్మెంట్ కార్యక్రమానికి హాజరయ్యారని గ్రామస్తులు తెలిపారు. అంతేకాకుండా సంబంధిత మండల విద్యాధికారి అనుమతి తీసుకున్న అనంతరమే కార్యక్రమానికి హాజరయ్యారని పేర్కొన్నారు.అయితే, ఈ ఘటనను వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండా కొన్ని పత్రికల్లో తదితర ఆరోపణలతో వార్తలు ప్రచురించడం బాధాకరమని గ్రామ పెద్దలు అన్నారు. ఉపాధ్యాయులు తమ విధులను నిర్వహించిన అనంతరం అధికారుల అనుమతితో కార్యక్రమానికి హాజరైన విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా వార్తలు రాయడం సమంజసం కాదన్నారు."విద్యార్థులకు బోధన అందించే ఉపాధ్యాయులపై నిరాధార ఆరోపణలు చేసి వారి ప్రతిష్ఠకు భంగం కలిగించవద్దు. ఏదైనా వార్త ప్రచురించే ముందు పూర్తి వాస్తవాలను తెలుసుకోవాలి. ఇష్టానుసారంగా వార్తలు రాయడం మానుకోవాలి" అని తట్టేపల్లి గ్రామస్తులు, గ్రామ పెద్దలు హితవు పలికారు.ఉపాధ్యాయులపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, భవిష్యత్తులో ఇలాంటి నిరాధార ప్రచారాలకు దూరంగా ఉండాలని సూచించారు. వాస్తవాలను నిర్ధారించుకోకుండా వార్తలు ప్రచురిస్తే సహించేది లేదని, తస్మాత్ జాగ్రత్త అని వారు హెచ్చరించారు. అవసరమైతే జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## గర్భస్థ శిశు మరణం సంఘటనపై విచారణ నిర్వహించి (
## జి జి హెచ్ సూపర్డెంట్ నివేదిక నివేదిక సమర్పించాలి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ . శుక్రవారం నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సంభవించిన గర్భస్థ శిశు మరణం పై సోషల్ మీడియాలో వచ్చిన కథనాలకు జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ స్పందించారు. గర్భస్థ శిశు మరణం సంఘటనపై విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని జిజిహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఈ సంఘటనపై ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ పూర్తి వివరాలతో జిల్లా కలెక్టర్ కు నివేదికను సమర్పించారు. తన నివేదికలో వివరాలను జిజిహెచ్ సూపరింటెండెంట్ తెలియజేస్తూ ఎ. కీర్తి అనే 37 వారాల గర్భిణి కడుపునొప్పితో ఈనెల 27 న మధ్యాహ్నం 12:55 గంటల ప్రాంతంలో నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి లో చేరిందని, ఆసుపత్రిలో చేరిన సమయంలో వైద్య పరీక్షలు నిర్వహించగా గర్భస్థ శిశువు గుండెచప్పుడు సాధారణంగా ఉందని, 27 వ తేది మధ్యాహ్నం, రాత్రి అలాగే 28 ఉదయం వరకు నిరంతరం నిర్వహించిన వైద్య పరీక్షల్లో కూడ గర్భస్థ శిశువు గుండెచప్పుడు సాధారణంగానే నమోదైందని, అలాగే రోగిణి ( గర్భిణి) కూడా ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని తెలిపారు. అయితే 28 న ఉదయం 6:15 గంటలకు గర్భంలో కదలికలు తగ్గడంతో ఆమెను లేబర్ రూమ్‌కు తరలించడం జరిగిందని ,ఆ సమయంలో వైద్య పరీక్షలు నిర్వహించగా, ఆల్ట్రాసౌండ్ స్కానింగ్ ద్వారా గర్భస్థ శిశువు గుండెచప్పుడు వినబడలేదని,ఈ విషయాన్ని వెంటనే రోగి భర్తకు, బంధువులకు వివరించడంతోపాటు, వీడియో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.గతంలో సిజేరియన్ జరిగిన కేసు కావడం మరియు శిశువు గర్భంలోనే మరణించడం వల్ల గర్భిణికి ఇబ్బంది కలగకుండా కుటుంబ సభ్యుల అంగీకారంతో ఆమెకు అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించినట్లు తెలిపారు.28 నఉదయం 07:15 గంటలకు శస్త్రచికిత్స ద్వారా మృత మగ శిశువును బయటకు తీయడం జరిగిందని,శస్త్రచికిత్స సమయంలో ఆ తర్వాత కూడా రోగి (తల్లి) ఆరోగ్యం స్థిరంగా ఉందని పేర్కొన్నారు. అయితే గర్భస్థ శిశు మరణాన్నిఊహించని,కారణం తెలియని గర్భస్థ శిశు మరణంగా నిర్ధారించినట్లు సూపరింటెండెంట్ తన నివేదికలో తెలిపారు.

## తమ్ముడికి రాఖీ కట్టిన తలారి అక్షిత, రమణి తేజస్విని



వికారాబాద్ ( లోకల్ గైడ్ ): అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షా బంధన్ పండుగ కుటుంబ విలువలను, ప్రేమానురాగలను మరింత బలోపేతం చేస్తాయని రక్షాబంధన్ పర్వదినం సందర్భంగా తలారి అక్షిత రమణి తేజస్విని తన తమ్ముడు తలారి లోకేష్ తన నివాసంలో వికారాబాద్ రాఖీ కట్టి, అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమ, ఆప్యాయత, అనురాగాలను నిలిచే ఆత్మీయ పంచుకున్నారు. ఈ పవిత్రమైన రక్షాబంధన్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఇంట్లో అక్కాచెల్లెళ్ల జీవితాల్లో అన్నదమ్ముల ప్రేమ, ప్రతి అన్నదమ్ముల జీవితాల్లో అక్కాచెల్లెళ్ల ఆప్యాయత ఎల్లప్పుడూ నిండాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ప్రజలందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల ,అనుబంధానికి
## ప్రతిక గా జరుపుకునే గొప్ప పండుగ రాఖీ పౌర్ణమి.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . అన్నా, చెల్లెలు, అక్క తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా సంవత్సరానికి ఒకసారి జరుపుకునే గొప్ప పండుగ రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్) అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. సోదరికి తన సోదరుడు కలకాలం రక్షగా, తోడుగా ఉంటాననే నమ్మకాన్ని, భరోసాను రాఖీ పండుగ ద్వారా కల్పిస్తాడని,అదే నమ్మకంతో అక్కాచెల్లెళ్లు తన సోదరులకు రక్షాబంధన్ కడతారని తెలిపారు .రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రం పానగల్ లో ఉన్న చారుమతి అనాధాశ్రమ బాలికలు జిల్లా కలెక్టర్ ను కలెక్టర్ కార్యాలయంలో కలిసి రాఖీలు కట్టారు. సోదరీ, సోదరుల ప్రేమానుబంధాలతోపాటు, వారికి రక్షగా నిలుస్తామనే భరోసాను కల్పించే రాఖీ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ శు భాకాంక్షలు తెలియజేశారు .తనకు రాఖీలు కట్టిన బాలికలకు జిల్లా కలెక్టర్ స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\